9-3Pg1exHMNWJQEBVGT.qxd:9-3Pg1exHMNWJQEBVGT.qxd 1/1/02 6:58 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 38 పేజీలు: 16 వెల: 6.50

**రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేసిన రాష్ట్రపతి**

**రూ.100 తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర**

5లో

## ఈసారి కూడా 7దశల్లో పోలింగ్! 13 లేదా 14న షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ, మార్చి 8:** సార్వత్రిక ఎన్నికలకు మార్చి 13న షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మిగిలిపోయిన పనులు, శంకుస్థాపనలు, భవనాల ప్రారంభోత్సవాలను వెంటనే పూర్తిచేయాలని క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశిస్తున్నారు. వాస్తవానికి కిందటి సారి షెడ్యూల్ 2019 మార్చి 10న వెలువడగా అదే నెల 18న నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం ఏడు దశల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఏప్రిల్ 11న జరిగిన తొలి దశలోనే తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ జరిగింది. తెలంగాణలోని లోక్‌సభ, ఎపిలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ చేపట్టారు. అయితే ఈ సారి మార్చి 13న షెడ్యూల్ వస్తుందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం దీనికి బలం చేకూరేలా అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది.

ఇటు, ప్రధాని మోడీ కొద్ది రోజుల నుంచి దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పలు రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సభలు 13న ముగియనున్నాయి. అదేరోజు సాయంత్రం లేదంటే మర్నాడు షెడ్యూల్ షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.

ఈ నేపథ్యంలో పార్టీలన్నీ ఇప్పటికే సమాయత్తమవుతున్నాయి. షెడ్యూల్ జారీతో దేశమంతటా ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. మార్చి 14 నుంచి కోడ్ అమల్లోకి రానుంది.

ఈసారి కూడా ఎన్నికలను ఏడు దశల్లోనే జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ రెండో వారంలో జరిగే అవకాశం ఉంది. ఎన్నికల ర్యాలీలో రాజకీయ పార్టీలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలవుతుంది. ఈ మార్గదర్శకాల ప్రకారం ఇతర రాజకీయ పార్టీలపై ఏవైనా విమర్శలు చేసినప్పుడు, వారి విధానాలు, కార్యక్రమం, గత రికార్డులను పరిగణనలోకి తీసుకుంటారు. ఎన్నికల అంచనాల కోసం ఇసి అధికారులు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ అంచనాలను మార్చి 13 నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. దీని తర్వాత జాతీయ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి ఎన్నికల సంఘం సన్నద్ధమవుతుంది.

పార్లమెంట్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిమ్ శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

# రాష్ట్రంలో మహిళలకే పెద్దపీట

## హోం సహా నాలుగుమంత్రి పదవులు, ఏడుగురు జడ్‌పి చైర్మన్లు మహిళలే

## మహిళాసాధికారతలో దేశంలోనే ఎపి నం-1: సిఎం జగన్



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యధికశాతంలో మహిళలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించినఘనత ఏపీకికే దకి ్కందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పురుద్ఘాటించారు స్త్రీ సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు స్పష్టం చేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్రంలోని మహిళలకు ,సీఎంవో కార్యాలయం ద్వారా విడుదలైన ప్రకటనద్వారా శుభాకారంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మానవాళిలో సగభాగం మాత్రమే కాక, అభివృద్ధిలోను అంతకు మించిప పాత్రను మహిళలు పోషిస్తున్నారన్నారు. మహిళా అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమన్నారు. రాజకీయ,సామాజిక, మహిళాభ్యుదమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్రంలో 51శాతం పదవులివ్వడం ద్వారా వారి దక్షత,సమర్ధతకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చిందన్నారు. మహిళల్లో ఆత్మస్థయిర్యాన్ని. విశ్వాసాని ్న తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కన్పిస్తోందన్నారు. సాధికారతకు మహిళలు ప్రతినిధులుగా నిలుస్తున్నారన్నారు. మహిళలకు 51శాతం పదవులు కల్పించాలనే దిశలో మన ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఇది జాతీయ స్థాయిలోనే చారిత్రత్మక అంశమన్నారు. దేశ చరిత్రలోనే ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులతో సభ జరిగి ఉండదని తెలిపారు. రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్ చైర్మన్లుఉంటే 7గురు మహిళలేనన్నారు. మున్సిపల్ చైర్మన్లుగా 64శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. నామినేటేడ్ పోస్టులు, కాంట్రాక్టు పోస్టుల్లో 50శాతానికిపైగా మహిళలకు ఇచ్చామన్నారు. అన్ని పేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. దేశంలోనే అగ్రవర్ణ పేదల కోసం ఈబీసీ నేస్తం ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. కాపునేస్తం ద్వారా మహిళలకు రూ.982కోట్లు ఇచ్చామన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీసు నియామకం విప్లవాత్మక చర్య అన్నారు. గత మంత్రివర్గంలో డిప్యూటీ సీఎం, హోంమంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు. ఇప్పటి మంత్రివర్గంలో హోంమంత్రితో సహా కీలకమైన నాలుగు మంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి మహిళకు ఇచ్చామన్నారు. 31లక్షల ఇళ్ళ పట్టాలు, 12లక్షలకుపైగా ఇళ్ళు మహిళలకు ఇచ్చినప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. విద్యా దీవెన, విద్యా వసతి దీవెన కల్పించినప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు. విద్యా దీవెనద్వారా రూ.7500కోట్లుకు పైగా నేరుగా అందించా మన్నారు. ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదన్నారు, సంపూర్ణపోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రూ. రెండు వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. సుమారు రెండు కోట్ల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నా రన్నారు. అన్ని జిల్లాలో దిశ ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేసామ న్నారు. దాదాపు నాలుగేళ్ళ అధికారాన్ని మహిళ కోసం వినియోగించామన్నారు. అమ్మఒడి పథకం ద్వారా సుమారు రూ.20వేల కోట్లువరకు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద సుమారు రూ.3000 కోట్లువరకు అందించామన్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనార్టీ మహిళలకు ఇప్పటి వరకు రూ.10వేల కోట్లు అందించామన్నారు. సచివాలచంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీ లేదన్నారు. తొలుత సచివాలయం నుంచే ఈ కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు. ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా కమిటీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళా ఉద్యోగులకు 15 నుంచి 20 వరకు క్యాజులీవులు పెంచామన్నారు. మహిళలకు ఆర్థికంగా అండగా ఉండేందుకుఅడుగులు వేస్తున్నామన్నారు. అక్కచెల్లమ్మలకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టామన్నారు. చదువు >>2

# టిడిపి-బిజెపి పొత్తు పొడిచింది!

## రెండుసార్లు అమిత్‌షా, నడ్డాతో చంద్రబాబు భేటీ



శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన చంద్రబాబు

## పవన్, బాబు నేడు కూడా ఢిల్లీలోనే

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్డీఏతో టిడిపి పొత్తు దాదాపుగా ఖరారైంది. దీంతో 2014 నాటి సీన్ రాష్ట్రంలో మరోసారి తెరపైకి వచ్చింది. ఈమేరకు ఇరుపార్టీల అగ్రనేతలు పావులు కదుపుతున్నారు. కాగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఇప్పటికే రెండు రోజులుగా ఢిల్లీలోని 'కేంద్ర' పెద్దలతో సమావేశమయ్యారు.. భాజపా అగ్రనేతలు అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతోకలిసి బాబు, పవన్ సంయుక్తంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలు గురువారం అర్ధరాత్రి తెలియవచ్చాయి.. ప్రధానంగా రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి భాజపా, టిడిపి పొత్తు దాదాపుగా ఖరారైంది. అయితే మిగిలింది సీట్ల సర్దుబాటేనని తెలిసింది. ఇదిలా ఉండగా తెదేపా-జనసేన కూటమి తన తొలివిడదల అభ్యర్థుల జాబితాను ఇప్పటికే విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే రెండోసారి జరిగే చర్చల్లో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కివస్తుందని భావిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం 5లోక్‌సభ స్థానాలతోపాటు, 9నుంచి 10అసెంబ్లీ స్థానాలను భాజపా అడిగినట్టు తెలిసింది. ఇందులో శ్రీకాళహస్తి, జమ్మలమడుగు, కైకలూరు, ధర్మవరం, విశాఖ (నార్త్), ఏలూరు, రాజమండ్రి, అరకు, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ స్థానాలను భాజపా కోరుతోంది. అదేవిధంగా తిరుపతి, రాజమండ్రి, రాజంపేట, అరకు, నరసాపురం లోక్‌సభ స్థానాల్లో పోటీచేయటానికి భాజపా ఆసక్తిగా ఉందని తెలిసింది. ఈ సీట్ల కేటాయింపుపై ఒకింత స్తబ్ధత నెలకొంది. ఈనెల 10వ తేదీన భాజపా సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో చర్చించిన తర్వాత భాజపా తన అభ్యర్థులను ప్రకటించనుం >>2

# 'జన ఔషధి'తో నాణ్యమైన మందులు

## 145 కేంద్రాల్లో 1700పైగా జనరిక్ మందులు అందుబాటులోకి: ఆరోగ్య మంత్రి విడదల రజని



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషధి కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన మందులే అందుతాయని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు. ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు. ఈ మందులువైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు. వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు. ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే, వాటిని మెడికల్‌షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు ్ల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయంనుంచి లభించిన సమాచారం మేరకు రాష్ట్రంలో 145 ఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషది దివస్‌ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పల్లెలోను, అర్బన్ ప్రాంతాలో క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఇది మంచి ఫలితాలు సాధిస్తోందన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ ్చామన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్య చరణను చేపట్టిరట్లు మంత్రి విడదల రజని తెలి పారు. ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు. కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను >>2

# ఎన్నికల వేళ రూ.50వేలు మించరాదు..

## నియమావళి వివరించిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉన్న సమయంలో పోటీలో అండే అభ్యర్థులు వారి ప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు రూ.50 వేలకు మించి నగదు రూ.10వేల కంటే ఎక్కువ విలువైన వస్తువులను రవాణా చేయటం నిషిద్ధమని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. పార్టీల >>2



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విజయవాడ వద్ద కృష్ణానదిలో స్నానమాచరిస్తున్న భక్తులు

# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

## తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. శివరాత్రి శోభతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ ఆలయాల్లో భోళాశంకరుడి దర్శనానికి మూడు నుంచి ఆరుగంటల సమయం పట్టింది. శ్రీకాళహస్తి, శ్రీశైలం, కోటిపల్లి, ద్రాక్షారామం, కోటప్పకొండ, వేములవాడ, కాశీబుగ్గలోని >>2



9-3pg2exHMNWJQE.qxd:9-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ క్రియేటర్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడి

## అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

### బిసి సబ్ ప్లాన్‌కు రూ.1.5లక్షల కోట్లు వెచ్చిస్తాం: లోకేష్

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 యేళ్ళలోపు 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బిసి సబ్‌ప్లాన్ గాను 1.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తినియోజకవర్గంలోని కొత్తచెరువులో, కదిరి నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేసిన 'శంఖారావం' సభలలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మంచి చేస్తే ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులు ఆదరిస్తారని, తప్పు చేసే వారికి తోలు తీస్తారన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా 'లవ్ ఆల్...సర్వ్ ఆల్' నినాదంతో భగవాన్ సత్యసాయి బాబా సేవకు ప్రతిరూపంగా నిలిచారని, అలాంటి మహనీయుడు నడయాడిన ఈ ప్రాంతం ఎంతో గొప్పదన్నారు. నేడు వైసిపి నిర్వహణలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రతిపక్ష నేతలను కార్యకర్తలు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు, వైకాపా నేతల పేర్లను తన రెడ్ బుక్‌లో నమోదు చేసుకుంటున్నానని, తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా వారికి తగిన మూల్యం చెల్లిస్తారని, అవసరం మేరకు జ్యుడీషియల్ విచారణతో జైలుకు పంపుతామన్నారు. మోసానికి పేటెంట్ హక్కు పొందిన వ్యక్తి జగన్ అని, జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయి గుర్తుకు వస్తాడని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి పోటు, తల్లి,చెల్లెని బయటకు గెంటేసిన వ్యక్తే గుర్తుకు వస్తాడని నారాలోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మీ బాబాయి కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్ళిందో చెప్పాలని సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఎలా న్యాయం చేస్తాడన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధమంటూ లిక్కర్ ధరలను సైతం అమాంతం పెంచి లూటీ చేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈయన ఒక కట్టింగ్, ఫిట్టింగ్ మాస్టర్ అనిప్రజలకు బల్లపై బటన్ చూపించి 10 రూపాయలు వేసి, బల్లక్రింద రెడ్ బటన్ నొక్కి 100 లాగేస్తున్నాడన్నారు. బాదుడేబాదుడు అంటూ కరెంటు చార్జీలు 9సార్లు పెంచారని, నాలుగుసార్లు ఆర్‌టిసి చార్జీలు, వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు బాదుడేబాదుడన్నారు. 30 లక్షల గృహాలను కట్టిస్తానని ప్రగల్భాలు పలికి చివరకు 3 వేల ఇళ్ళను సైతం కట్టించలేని దుస్థితిలో ఉన్నాడన్నారు. అలనాడు ఇందిరా గాంధీ స్వర్గీయ ఎన్‌టిఆర్‌ను భర్తరఫ్ చేస్తే కొత్తచెరువు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా ఇద్దరు కార్యకర్తలు తమ ప్రాణాలను అర్పించారని, మరెంతో మంది కార్యకర్తలు గాయాలపాలయ్యారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని, ఇక్కడి నుండి తన తాతగారు తొలిసారిగా శాసన సభ్యులుగా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ డైపర్లు వేసుకొని తిరిగే రోజుల్లోనే చం ద్రబాబు అభివృద్ధిఅంటే ఏమిటోరాష్ట్రంలో చేసి చూపించారన్నారు. పవనన్న,చంద్రబాబు కలిసి సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారని, వీటిని ప్రజల్లోకి వేగంగా కార్యకర్తలు తీసుకెళ్ళాలని ఆయన ఉద్బోధించారు. నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి, విద్యార్థులెందరున్న తల్లిదండ్రులకు యేడాదికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున అందిస్తామన్నారు.18యేళ్ళ నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి మహిళకు నెలకు రూ.1500ల చొప్పున యేడాదికి రూ.18 వేలు, 5 యేళ్ళలో రూ.90 వేలు అందిస్తామన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం హక్కు కూడా తమప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గడచిన 5 యేళ్ళలో బిసిలకు ఏం చేశారని, 26 వేల మందిపై దొంగకేసులు బనాయించారని, 300మంది బిసిలను చంపేశారని, 30 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేశారని, రూ.75 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. జయహో బిసి కార్యక్రమం చేపట్టి బిసి డిక్లరేషన్ ప్రకటించామని, 5 యేళ్ళు నిండిన బిసిలకు 4 వేల పింఛన్ అందిస్తామన్నారు.

# రాష్ట్రంలో మహిళలకే పెద్దపీట

>> రాని వాళ్ళు ఉండకూడదనే అమ్మఒడి పథకం, తెచ్చామన్నారు.ఆడపిల్లలు ఇంగ్లీష్ మాధ్యమంలో చదవాలని పథకాలు చేపట్టామన్నారు. 44.5లక్షల ఖాతాల్లో 85లక్షల మందికిపైగా పిల్లలకు అమ్మఒడి అందించామన్నారు.అమ్మఒడి పథకం కింద అయిదేళ్ళ కాలంలో రూ.32,500కోట్లు అందిస్తామన్నారు. ఆసరా. చేయూతతో స్త్రీల జీవితాల్లో స్వాలంబన తీసుకొస్తున్నామన్నారు.వైఎస్సార్ ఆసరా. వైఎస్సార్ చేయూత ద్వారానే రూ.80వేల కోట్లు అందించామన్నారు.కాపు నేస్తం పథకం ద్వారా కలిగిస్తున్న ప్రయోజనం దిశలోనే వేల పథకాలు అమలు చేస్తామన్నారు.అదే దిశలో అగ్రవర్ణాల పేదల కోసం ఈబీసీ నేస్తం కింద ఏటా రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45వేలు అందిస్తున్నామన్నారు.మహిళా ఉద్యోగుల క్యాజువల్ లీవ్స్ 20 రోజులకు పెంచామన్నారు.13 జిల్లాల్లో దిశ పోలీసు స్టేషన్లనేర్పాటు చేసామన్నారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విషయంలో తగిన రీతిలో స్పందిస్తున్నామన్నారు.వీటి విషయంలో స్పందించి సత్వర విచారణ చేస్తున్నామన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న చంద్రబాబు మహిళ పట్ల ఏ విధంగా వ్యాఖ్యానించేవారో గుర్తు తెచ్చుకుంటుంటే బాధగా ఉందన్నారు.చంద్రబాబు మహిళలను ఉద్దేశించి చంద్రబాబు దారుణంగా మాట్లాడారన్నారు.అవి తనకు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు. "కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా" అని హేళన చేసేవారన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో వున్న ఇంత దిగజారి మాట్లాడటం తాను ఇప్పటికి మరిచి పోలేనన్నారు.అప్పట్లో స్పీకర్ స్థానంలో ఉన్నవారు కారు 'షెడ్'లో ఉండాలి.ఆడవాళ్ళు ఇంట్లో ఉండాలన్నారు.వ్యక్తులు కనీస ఆలోచన లేకుండా అంటారే మాటలు విన్నప్పుడు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు.మనం ఎలా మహిళల్ని గౌరవం చూపుతుంటామో, సమాజం అదే మాదిరిగానే గౌరవం ఇవ్వడంపడన్నారు.ఇటువంటి దారుణమైన పరిస్థి తులన్ని మారాలన్నారు.మన తల్లులు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు.అందువలనే ఇప్పుడు మనం ఈ స్థాయిలో ఉన్నా మన్నారు. దేశంలోనే తొలిసారిగా జెండర్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామన్నారు. 2019లో అధికారం చేపట్టిన దగ్గర నుంచి తమ ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక, రాజకీయ, విద్య,ఉద్యోగ సాధికా రతలపై దేశంలోనే మరే ప్రభుత్వం పెట్టనంతగా దృష్టి పెట్టిందన్నారు.మహిళా సాధికారతలో దేశంలోనే ఏపీ నెంబరు వన్‌గా నిలిచిందన్నారు..మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. గత మూడున్నర ఏళ్లకు పైగా సాగుతున్న తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టినపథకాలన్నింటికి మంచి స్పందన లభిస్తోందన్నారు. 2011 జనాభా లెక్కలు ప్రకారం మహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతం మంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఆ ఉద్దేశంతోనే తమప్రభుత్వం ఇంటికి ప్రతిష్ట మైన మరో పర్యాయం స్పష్టం చేసారు. సంపూ ర్ణవిద్య, స్కిల్, గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

## ఎంపీగా పోటీ చేసే యోచనలో పవన్ కల్యాణ్



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్లమెంట్‌కు పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎంపీగా గెలిచి కేంద్రమంత్రివర్గంలో చేరాలని ఆయన భావిస్తున్నారు.పవన్ కల్యాణ్ రాష్ట్రంలో టీడీపీతో పొత్తులో ఉన్నారు.తాజా ఈ పొత్తులో బిజెపి భాగస్వామ్యం కావడం ఖాయమైంది. పొత్తులో భాగంగా ఎక్కువగా ఎంపీ స్థానాలను బిజెపి అధికారం అడుగుతుంది. 7 ఎంపీ స్థానా లను,16 అసెంబ్లీ స్థానాలను కోరుతుంది. అయి తే నాలుగు ఎంపీ స్థానాలను,10 వరకు అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని టీడీపీ- జనసేన కూటమి నిర్ణయించి వ్యక్తం చేసేందుకున్నారు. ఈ అంశంపై ఇంకా ఒక స్పష్టత రాని క్రమంలో పవన్‌ను ఎంపీగా పోటీ చేయాలని బిజెపి జాతీయ నాయకులు ఆదేశించినట్లు సమాచారం. అలా అయితే ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటే సమాంతరంగా కేంద్రమంత్రిగా పవన్ ఉంటారనే వారు వ్యాఖ్యానించినట్లు సమా చారం. దీనికి పవన్ సుముఖత వ్యక్తం చేసా రంటున్నారు.అయితే తాను అసెంబ్లీకి, లోక్‌సభకు పోటీ చేస్తానని అప్పుడు పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటానని వ్యాఖ్య నించా రంటున్నారు. ఇక పవన్ కల్యాణ్ సీఎం రేసులో ఉం డరనే సమాచా రం మరో విధంగా కార్యకర్తల్లో తప్పుడు సాంకేతి కంగా మారుతుందేమోనని ఆలోచనల్లో ఆయన సన్నిహితులు వ్యాఖ్యానిస్తు న్నారంటున్నారు. బిజెపితో జనసేన,టీడీపీ పొత్తు అంశం టీడీపీ, జనసేనలోని కొన్ని వర్గాల క్యాడర్ నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితి.ఈ పొత్తు ప్రభావం ఈ మధ్యనే జనసేన,టీడీపీగా నిలు స్తున్న కీలక వర్గాలను దూరం చేసే అవకాశం ఉందంటు న్నారు. ఒక వేళ పవన్ కల్యాణ్ ఎంపీ గా పోటీ చేసే పక్షంలో నెల్లూరు,అనకాపల్లి పార్లమెంటు స్థానాలకు పోటీ చేసే అవకాశం ఉంది.



శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో జవాన్లకు 'ప్రెసిడెంట్‌కలర్స్' ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# టిడిపి-బిజెపి పొత్తు పొడిచింది!

>> దని సమాచారం.

**ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఎన్డీఏ కూటమి:** నేషనల్ డెమోక్రాటిక్ అలయెన్స్ కూటమిలో టిడిపి చేరబోతోంది.. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేయనున్నాయి. దీంతో ఇప్పటికే ఉమ్మడి కూటమిగా ఉన్న టిడిపి-జనసేనతో భాజపా ఎన్నికల బరిలోదిగనుంది. కాగా గురువారం రాత్రి అమిత్‌షా, నడ్డాలతో జరిగిన చర్చల్లో రాష్ట్రంలో టిడిపి-జనసేన కూటమి సీట్లు పోను మిగిలిన సీట్లలో కొన్నింటిని భాజపా కోరినట్టు తెలిసింది. దీంతో చర్చల పరంపర మరోసారి శుక్రవారం సాయంత్రం కొనసాగనున్నాయి.

**సీట్ల సర్దుబాటులో తర్జనభర్జన: అవసరమైతే శనివారం కూడా భేటీ**

భాజపా పిలుపుతో టిడిపి అధినేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లటం ఇది రెండోసారి అనే విషయం తెలిసిందే. భాజపా ముఖ్యనేత అమిత్‌షా నివాసంలో నడ్డాతో కలిసి బాబు పవన్ సంయుక్తంగా భేటీ అయ్యారు. తాజా సమాచారం సమాచారం తెదేపా-భాజపా మధ్య పొత్తు ఖరారైంది. అయితే అధికారికంగా మాత్రం ప్రకటించాల్సి ఉంది. సీట్ల సర్దుబాటు పూర్తయిన అనంతరం పొత్తును అధికారికంగా ఇరుపార్టీలు ప్రకటించనున్నాయి. అయితే సీట్ల సర్దుబాటు విషయంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. భాజపాకు ఎన్ని సీట్లు కేటాయించాలనే విషయంపై ఇప్పటికే చంద్రబాబు,.పవన్ ఒక అవగాహనకు వచ్చే ఈ భేటీల్లో పాల్గొంటున్నారని తెలిసింది. ఈమేరకు జరిపిన సర్వే నివేదిక ప్రకారం భాజపా ఎక్కడెక్కడ పోటీచేస్తే ఎంతలాభం చేకూరుతుంది?, భాజపా కోరినన్ని సీట్లు గనుక కేటాయిస్తే ఎక్కడెక్కడ నష్ట జరుగుతుంది? గతంలో ఎన్ని సీట్లు కేటాయించాం? ఇపుడున్న ఓట్ల శాతం ఎంత? వంటి అంశాలు, సర్వే నివేదికను పరిగణలోకి తీసుకుని అధిష్టానానికి అందజేసినట్టు తెలిసింది. ప్రధానంగా భాజాపాకు 4 నుంచి 5పార్లమెంట్ స్థానాలు, 6నుంచి 8 పార్లమెంట్ స్థానాలను భాజపాకు ఆఫర్ చేయాలని నిర్ణయించినట్టు టిడిపి వర్గాల సమాచారంగా ఉంది. అయితే ఈ ప్రతిపాదనను నడ్డా, అమిత్‌షా అంగీకరిస్తారా లేదా? లేక ఏమైనా ప్రతిపాదనలు చేస్తారా? అనే అంశంపై కూడా శుక్రవారం సాయంత్రం మరోమారు జరిగే భేటీలో ఒకింత స్పష్టత రానుందని తెలిసింది. ఈ దఫా భేటీలో కూడ ఏకాభిప్రాయం రాని పక్షంలో శనివారం కూడ మరోసారి భేటీ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.. దీంతో శనివారంకూడ చంద్రబాబు, పవన్ ఢిల్లీలో మకాం ఉంటారని తెలిసింది. పూర్తి స్థాయి సఫలీ కృతం చేసుకుని శనివారంసాయంత్రం చంద్రాబాబు,పవన్‌కళ్యాణ్ ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు చేరుకుంటారని ఆతర్వాత భాజపాతోపొత్తు, సీట్లు కేటాయింపు అంశాలను వెల్లడించనున్నారని సమాచారం.

# 'జన ఔషధి'తో నాణ్యమైన మందులు

>> ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలకు ఇదిఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పీరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటు న్నామన్నారు.అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

## ఎన్నికల వేళ రూ.50వేలు మించరాదు..

>> స్టార్ క్యాంపెయినర్లు రూ.లక్షకు మించి నగదు కలిగి ఉండకూడదని స్పష్టం చేసారు.పరిమితికి మించి నగదు రవాణా చేస్తున్న వాహనాలను కుడా ఆ నగదుతో పాటుగా సీజ్ చేస్తామని చెప్పారు.పరిమితికి మించి నగదు రవాణా చేస్తున్న వాహనాలను కుడా ఆ నగదుతో సీజ్ చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్ని సంఘం తాజాగా మార్గదర్శకాలను,సూచనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు నిన్న సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కీలక వివరాలను నేడు మీడియాకు అందుబాటులో తీసుకుని వచ్చారు. కులం,మతం,భాష ప్రాతిపదికన ఓటర్లను ప్రేరేపించడం,ఓట్లు అడగటం నిషిద్ధమన్నారు.లోక్‌సభ అభ్యర్థులు రూ.95లక్షల వరకు,శాసనసభ అభ్యర్థులు రూ.40లక్షల వరకు ఖర్చు చేసేందుకు అనుమతి ఉంది. బహిరంగ సభల నిర్వహణ, పోస్టర్లు,బ్యానర్లు,వాహనాల కోసమే ఈ మొత్తాన్ని మాత్రమే వెచ్చించాల్సి ఉంది.ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు, కానుకలు,మద్యం ఇతర వసువులు పంపిణీ చేయటాన్ని చట్ట విరుద్ధమైన వ్యయంగా పరిగణిస్తామన్నారు.ఎన్నికల వ్యయం కోసం అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా,రోజు వారీ ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలన్నారు. పార్టీలు,అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయంపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని స్పష్టం చేసారు.

## పునర్వివాహంచేసుకున్న వితంతువులకు రూ.2 లక్షల నగదు

### జార్ఖండ్‌లో కొత్తపథకం ప్రారంభించిన సీఎం చంపైసోరెన్

**రాంచి, మార్చి 8:** దేశంలోనే మొట్టమొదటిసారిగా జార్ఖండ్‌ప్రభుత్వం వితంతు పునర్వివాహాలకు నగదు ప్రోత్సాహకాలనుప్రకటించింది. ముఖ్యమంత్రి చంపై సోరెన్ ఈపథకాన్ని లాంఛనంగాప్రారంభించారు. ఈ స్కీంలో ఎవరైనా వితంతువు పునర్వివాహంచేసుకుంటే ఆమెకు నగదు ప్రోత్సాహకంగా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు అందచేస్తుంది. లబ్దిదారులు పునర్వివాహంచేసుకునే వయసులో ఉండాలి. ఈపథకం ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు వర్తించదు. పునర్వివాహంచేసుకున్న ఏడాదిలోపు దరఖాస్తుచేసుకోవచ్చు. అయితే తొలిభర్త మరణధృవీకరణ పత్రంతోపాటు రెండో వివాహ ధృవీకరణపత్రాలుకూడా అందించాల్సి ఉంటుంది. ఎవరైనాసరే భర్తచనిపోయిన తర్వాతపిన్నవయసు వితంతువులు కొత్తజీవితాన్ని ప్రారంభించాలని కోరుకుంటారని, అటువంటి వారికోసం జార్ఖండ్‌ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని సీఎం ప్రకటించారు.

# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

>> కాశీవిశ్వేశ్వర ఆలయం, కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగ మంతుల ఆలయం, వెయ్యి స్తంభాలగుడి తదితర ఆలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనం కోసం బారులు తీరి నిలబడ్డారు, శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. గోదావరి, కృష్ణ నదీతీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలివెళ్లారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి అలయంలో గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత నుంచే భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీశైలంలో పాగాలంకరణ, కల్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్‌లో వెయ్యి స్తంభాల గుడిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 17 ఏళ్ల తరువాత పునఃనిర్మించిన వెయ్యి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విద్యుత్ దీపాలతో అలంకరించడంతో వెయ్యి స్తంభాల గుడి ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఇక్కడి సిద్దేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వరసామి అలయాలకు భక్తులు పోటెత్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం రాజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర సామి ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేసి కాళేశ్వరుడిని దర్శించుకున్నారు. గోదారిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మారేడు దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో, వాడపల్లి అగస్తేశ్వర సామి ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు సమీపంలో కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ గుట్టపై 108 శివలింగాలు ఉండటంతో భక్తులు ఆయా లింగాల వద్ద అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో అనుబంధంగా కొనసాగుతున్న శ్రీశ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. జగిత్యాల జిల్లా మల్లాపూర్‌లో గోదావరి తీరానికి వెయ్యి అడుగుల ఎత్తులో ఉన్న శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. శైవక్షేత్రాల్లో భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో మంచినీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటంతో రికార్డు స్థాయిలో మహిళలు పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో దూర ప్రాంతాల నుంచి శైవక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను నడిపారు, శివరాత్రికి భక్తుల జాగారణ ఉండటంతో రాత్రి సమయంలో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## వారం - వర్జ్యం

**తేది: 09-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
చతుర్దశి సా 6:18 , ధనిష్ఠ ఉ 7:54
శతభిషా తె 4:56 వ,మ 02:13 -3:37,
దు:ఉ 06:29 - 08:05,
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. బహుమతులు అందుకుంటారు.

**వృషభ**:ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న, అవసరానికి డబ్బు అందుతుంది.

**మిథునం**:పనులు నిదానంగా సాగుతాయి. దూరప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం**: పాత బాకీలు వసూలవుతాయి. నూతన ఉద్యోగాలలో ప్రోత్సహం లభిస్తుంది.

**సింహం**: ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.నూతన విద్యావకాశాలు పొందుతారు.

**కన్య**: పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల** : ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**వృశ్చికం**:వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు**: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.సోదరులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం** :ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం**:ప్రముఖులతో పరిచయాలుపెరుగుతాయి.రాజకీయ పైరవీలు లభిస్తాయి .

**మీనం** :పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:08/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 195237
2nd Prize Rs.7000/- 25319
3rd Prize Rs.3500/-
13697 62274 64992 65553 67534
76700 77403 79750 87411 88659
4th Prize Rs.200/-
0802 1003 1478 2330 3870 4957 8012
8917 9151 9870
5th Prize Rs.100/-
0002 0269 0849 3111 4071 4816 7349
7788 8219 9813
6th Prize Rs.50/-
0105 1871 3418 4675 6480 7840 9097
0262 1930 3476 4922 6586 7968 9099
0431 2087 3497 4982 6594 8261 9226
0681 2164 3587 4994 6726 8423 9391
0884 2175 3612 5254 6744 8502 9496
0901 2359 3742 5293 6857 8535 9567
0907 2369 3813 5348 6942 8571 9658
1050 2419 4045 5378 6999 8619 9868
1219 2768 4068 5412 7257 8712 9903
1247 2775 4189 5588 7323 8760 9915
1554 2848 4251 5663 7360 8932
1661 3089 4500 5821 7398 8933
1690 3128 4521 5838 7558 8958
1820 3261 4536 6210 7602 8959
1870 3379 4644 6370 7785 9088

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 766320
2nd Prize Rs.7000/- 99466
3rd Prize Rs.3500/-
00078 04329 26723 28664 35484
38532 59655 61537 83973 89729
4th Prize Rs.200/-
0269 1140 1181 2899 3899 4540 5837
8848 9137 9975
5th Prize Rs.100/-
0160 4185 5632 6446 6497 6993 7186
7466 7935 9365
6th Prize Rs.50/-
0009 1927 3003 4995 6241 8020 9402
0024 1930 3040 5111 6321 8111 9583
0085 2193 3140 5159 6456 8118 9617
0093 2198 3231 5275 6514 8277 9660
0175 2213 3274 5451 6524 8368 9670
0216 2395 3290 5535 7049 8453 9672
1041 2474 3339 5574 7068 8476 9766
1160 2477 3460 5655 7107 8545 9903
1363 2507 3561 5698 7219 8567 9936
1405 2750 3844 5708 7273 8584 9953
1531 2773 4108 5783 7279 9036
1532 2785 4167 5867 7415 9225
1727 2810 4397 5942 7660 9333
1816 2834 4786 5943 7866 9361
1908 2878 4878 6138 7974 9395

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:08/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 246100
2nd Prize Rs.7000/- 68446
3rd Prize Rs.3500/-
23895 25378 26851 28033 36838
37844 47272 78508 80940 89522
4th Prize Rs.200/-
1280 2035 2437 2961 3047 3974 4880
6909 7488 8790
5th Prize Rs.100/-
3001 3488 3776 5820 6599 6952 7334
7886 8343 9618
6th Prize Rs.50/-
0045 1432 2936 4438 6079 7382 8298
0046 1435 2999 4682 6187 7418 8408
0112 1447 3031 4737 6208 7461 8588
0185 1531 3037 5231 6664 7468 8599
0210 1700 3134 5276 6789 7596 8826
0220 1754 3227 5352 6875 7610 8850
0319 1989 3343 5605 6882 7656 8892
0408 2092 3423 5626 6958 7715 9164
0605 2195 3518 5748 7053 7728 9480
0659 2196 3703 5788 7079 7859 9849
0821 2326 3732 5827 7091 7864
1035 2736 4124 5907 7097 7921
1117 2801 4216 5940 7104 8035
1340 2818 4233 5962 7248 8130
1418 2851 4259 6073 7342 8265

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 331950
2nd Prize Rs.7000/- 00921
3rd Prize Rs.3500/-
23631 26013 36832 47434 49958
50050 65069 88307 88365 88547
4th Prize Rs.200/-
1158 1182 1383 1709 3112 3675 4577
5633 6694 9803
5th Prize Rs.100/-
0253 2315 2708 2843 3058 3710 4166
4520 5963 9218
6th Prize Rs.50/-
0046 1313 2832 4378 5900 7288 8687
0069 1424 2922 4443 5906 7513 8793
0293 1444 2933 4500 5961 7579 8850
0300 1450 2969 4692 6008 7593 8912
0351 1713 3114 4737 6024 7687 9246
0433 1716 3275 4805 6074 7791 9385
0526 1893 3309 4985 6364 7842 9514
0742 2060 3375 5025 6419 7888 9520
0788 2084 3494 5152 6454 7950 9599
0865 2172 3521 5270 6588 8046 9693
0949 2281 3794 5318 6616 8116
1098 2300 3856 5460 7079 8279
1208 2364 4110 5672 7091 8395
1247 2747 4165 5729 7267 8474
1276 2770 4224 5882 7269 8479

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:08/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 152328
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11103 20681 52619 54287 57775
62079 64610 86043 94881 96764
4th Prize Rs.200/-
1558 1966 2703 4204 4467 4980 5255
8748 9327 9994
5th Prize Rs.100/-
1130 1531 1606 2350 3744 6829 7120
7220 7477 9566
6th Prize Rs.50/-
0215 1795 3364 4982 6626 8425 9402
0223 1861 3368 5044 6655 8503 9440
0344 1866 3380 5483 6841 8528 9541
0452 1943 3435 5621 6929 8766 9619
0488 2027 3541 5749 7032 8813 9665
0539 2192 3613 5945 7336 8988 9691
0596 2234 3638 6012 7498 9080 9710
1123 2287 3777 6111 7628 9112 9825
1211 2406 3984 6275 7633 9115 9843
1240 3104 4002 6324 7643 9140 9947
1409 3168 4383 6326 7716 9142
1447 3178 4598 6469 7780 9153
1484 3189 4607 6563 7813 9188
1567 3190 4614 6568 8000 9341
1651 3355 4924 6571 8036 9372

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 583451
2nd Prize Rs.7000/- 38711
3rd Prize Rs.3500/-
15690 51238 76445 76546 86551
90635 91889 93291 95686 97510
4th Prize Rs.200/-
0068 3857 4874 5491 5907 6127 6131
6711 6816 7051
5th Prize Rs.100/-
1847 2617 4386 4433 4553 7429 7957
8213 8409 9039
6th Prize Rs.50/-
0038 1499 3591 5161 6521 7953 9141
0057 1723 3727 5176 6543 8010 9225
0302 1853 3795 5255 6586 8109 9256
0362 1945 3883 5283 6678 8114 9333
0455 2115 3886 5294 7115 8128 9406
0516 2285 3984 5311 7308 8380 9548
0630 2620 4099 5313 7424 8398 9688
0799 2627 4335 5387 7497 8537 9723
0901 2737 4379 5556 7643 8624 9751
0928 2842 4453 5662 7677 8783 9801
1044 2964 4485 5771 7692 8818
1081 2981 4603 6043 7731 8908
1143 3151 4660 6108 7812 8917
1172 3286 4864 6178 7848 9103
1377 3546 4966 6454 7929 9132

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:08/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 623284
2nd Prize Rs.7000/- 30854
3rd Prize Rs.3500/-
19640 25974 44800 49007 53105
58051 71978 72335 75292 82418
4th Prize Rs.200/-
0734 1073 2229 3081 3267 3829 5154
7920 8896 9207
5th Prize Rs.100/-
0034 0227 0998 2994 3166 4515 4761
6884 7085 7578
6th Prize Rs.50/-
0056 1865 3746 5240 6622 8017 9271
0162 2157 3870 5308 6624 8111 9284
0221 2192 3947 5580 6627 8226 9357
0388 2509 3963 5613 6911 8309 9421
0449 2584 4501 5831 7164 8392 9500
0483 2619 4520 5933 7415 8546 9769
0849 2762 4651 5937 7520 8557 9868
0956 2773 4755 6204 7523 8575 9940
1077 3233 4797 6344 7572 8600 9945
1254 3302 4847 6351 7589 8742 9951
1286 3353 5060 6377 7606 8951
1334 3409 5105 6390 7626 9033
1531 3460 5191 6408 7638 9203
1641 3620 5198 6500 7706 9218
1862 3699 5227 6537 7858 9249

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 494408
2nd Prize Rs.7000/- 61459
3rd Prize Rs.3500/-
04379 34980 46396 49568 50375
52275 55997 65900 69614 96916
4th Prize Rs.200/-
1710 2250 2305 3015 3049 3465 3624
5167 5511 6995
5th Prize Rs.100/-
2733 3266 5455 5650 6101 7767 7937
9313 9508 9538
6th Prize Rs.50/-
0021 1242 2829 4719 6304 7777 9044
0194 1329 2944 4737 6311 7980 9053
0281 1340 3185 4770 6561 8038 9168
0322 1396 3304 4789 6595 8066 9200
0347 1559 3411 4949 6687 8106 9277
0568 1666 3444 5009 6765 8209 9299
0811 1679 3461 5015 6927 8278 9346
0926 1784 3555 5043 6974 8366 9517
0941 1822 3562 5106 7114 8424 9790
0946 1926 3626 5254 7214 8445 9830
1043 2204 3953 5362 7218 8552
1087 2505 4179 5378 7275 8646
1172 2511 4425 5949 7504 8768
1192 2565 4487 6104 7562 8850
1203 2707 4516 6242 7565 8910

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:08/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 926734
2nd Prize Rs.7000/- 68765
3rd Prize Rs.3500/-
05385 17534 23549 46690 49979
51068 54322 58609 90528 93506
4th Prize Rs.200/-
2199 3074 3232 4250 4631 5517 7487
7700 8255 8258
5th Prize Rs.100/-
1305 1755 1824 1983 1986 3310 3864
4003 7829 9486
6th Prize Rs.50/-
0064 1783 3552 4957 6179 7315 8649
0107 1788 3624 5029 6197 7372 8825
0145 1854 3759 5167 6219 7430 8988
0348 1914 4019 5285 6364 7516 9032
0549 2019 4097 5286 6367 7658 9188
0669 2021 4233 5295 6569 7697 9392
0694 2080 4281 5327 6770 7960 9428
0833 2214 4464 5376 6821 7985 9603
0994 2325 4552 5439 6836 8183 9702
1264 2337 4634 5545 6882 8383 9939
1371 2408 4642 5565 6948 8487
1390 2509 4702 5737 7037 8488
1406 2564 4882 5870 7093 8514
1654 3155 4892 6101 7287 8524
1701 3475 4913 6166 7292 8550

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 452859
2nd Prize Rs.7000/- 78252
3rd Prize Rs.3500/-
10188 24321 26660 39400 49234
52324 72732 88465 88700 97622
4th Prize Rs.200/-
1326 2115 2208 3365 5216 6238 6425
7156 8790 9927
5th Prize Rs.100/-
0055 0240 3199 3322 4103 4601 5283
5508 6857 8913
6th Prize Rs.50/-
0371 1992 3289 4715 5517 6961 9044
0493 2050 3483 4740 5519 7246 9280
0503 2072 3525 4805 5640 7295 9357
0621 2105 3530 4836 5643 7540 9438
0870 2321 3549 4896 5758 7580 9497
0982 2349 3791 4906 5765 7873 9596
1020 2395 3826 4915 5856 8141 9602
1081 2526 3889 4947 5918 8210 9713
1088 2541 4010 5048 5953 8313 9773
1113 2770 4039 5241 6278 8473 9976
1177 2875 4177 5303 6476 8646
1189 2887 4212 5369 6556 8656
1217 2960 4289 5455 6634 8703
1331 3131 4331 5474 6678 8760
1669 3276 4414 5506 6871 8868

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:08/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 449147
2nd Prize Rs.7000/- 51243
3rd Prize Rs.3500/-
16722 27565 38572 49398 49765
51639 62663 73129 84304 95230
4th Prize Rs.200/-
0626 3106 3293 3685 5844 7093 7382
7956 8714 9834
5th Prize Rs.100/-
0997 1739 2169 2706 2938 3269 4856
5534 6777 8576
6th Prize Rs.50/-
0355 1712 3038 4536 5711 7404 9086
0469 1834 3064 4591 5988 7442 9102
0490 1846 3462 4741 6012 7730 9175
0542 1899 3724 4813 6212 7841 9233
0605 1973 4059 4936 6320 7983 9344
0617 2007 4082 5096 6539 8061 9357
0743 2040 4119 5130 6544 8236 9510
0763 2414 4151 5174 6583 8299 9698
0852 2455 4182 5200 6765 8353 9768
1042 2523 4213 5225 6785 8623 9790
1054 2555 4318 5241 6812 8750
1083 2736 4390 5248 6829 8765
1334 2786 4466 5381 6831 8772
1430 2840 4470 5558 7019 8987
1543 2926 4509 5675 7400 9050

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 126633
2nd Prize Rs.7000/- 59894
3rd Prize Rs.3500/-
15535 26486 37398 48238 59434
61824 72325 72782 83972 94802
4th Prize Rs.200/-
0670 2158 4312 4487 5474 7127 9411
9591 9607 9818
5th Prize Rs.100/-
1226 4391 4407 5362 5545 5998 6918
7214 8163 8383
6th Prize Rs.50/-
0212 1857 3804 5237 6232 7449 8705
0261 1879 3891 5287 6345 7475 9080
0599 2193 3979 5324 6429 7675 9133
0620 2490 3983 5451 6462 7730 9183
0624 2518 4009 5470 6573 7762 9413
0761 2560 4105 5524 6587 7824 9445
0885 2642 4145 5658 6637 7861 9460
0984 2682 4320 5719 6842 7930 9521
1103 2729 4325 5730 7148 7981 9666
1315 2966 4564 5798 7151 8105 9696
1402 3079 4656 5901 7173 8194
1411 3164 4711 5959 7247 8212
1565 3448 4797 5975 7285 8338
1679 3590 4851 6034 7297 8381
1709 3656 4879 6191 7432 8442

9-3Pg3exHMNWJQE.qxd:9-3Pg3exHMNWJQE.qxd 1/1/02 5:44 AM Page 1



# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివనామస్మరణ



క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరునికి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. వేకువ జాము 2గంటల నుంచే ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఇఓ వి.యస్ నాగేశ్వరరావు వారి సిబ్బంది తిష్టవేసి భక్తులకు సుదర్శనం కోసం ప్రయత్నించారు. గతానుభవాలతో ఈ ఏడాది ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్లను సంస్కరించారు. అంతేకాక గేట్లు తగ్గించారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రూపకల్పన చేసారు. ఇక నాల్గవ గేటుకు తాళాలు తగిలించి ప్రత్యేకంగా విఐపిలకు మాత్రమే ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు.. ఇక శ్రీకాళహస్తి డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐలు నరసింహారావు, రారాజు, అజయ్ కుమార్‌లు ఇక్కడ గతంలో పని చేసిన పోలీసు అధికారులను కంచుగడప వద్ద నియమించటంతో వివాదాలకు అతీతంగా భక్తులు దర్శనానికి వెళ్ళారు.

**ప్రజా ప్రతినిధుల పర్య వేక్షణలో . . .**

శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం కల్గించుటకు ప్రజాప్రతి నిధులు దగ్గరుండి దర్శనాలకు అవకాశం కల్పిం చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని శివరాత్రి పర్వదినాన ఎలాంటి ఇబ్బంది ల్లేకుండా పర్యవేక్షించారు. స్వామి గర్భగుడి వద్ద ప్రధానార్చకుల సంబంధం గురుకుల్‌తో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కూర్చొని వచ్చిన భక్తులు ఎంతో చక్కగా దర్శనం శివరాత్రి వేళ స్వయంభువును దర్శించుకున్నారు. అయితే నెల రోజులుగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి,చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంతో పకడ్బందిగా ప్రణాళికలు రూపొందించారు. వాటిని అమలు పరచాలని కొత్త ఇఓ నాగేశ్వరరావుకు ఆదేశించారు. ఆచణలో కొన్ని సమస్యలు ఎదుర్కొక తప్పలేదు. వేరు వేరు టిక్కెట్లు కోసం వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసినా భక్తులకు అవకాశం అవగాహన లేకుండా దక్షిణ గోపురం నుంచే ప్రవేశించుటకు ప్రయత్నించటం కంట్రోల్ చేయలేక పోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రణాళికలు రూపొందిస్తున్నారు కానీ ఆచరణలో ఎందుకో పూర్తి స్థాయిలో సక్సస్ కాలేకపోతున్నారు. శాసనసభ్యుడు స్వామి గర్భగుడి వద్ద కూర్చొని భక్తులకు రుద్రాక్షలు,పూలు, పండ్లు పంపిణి చేసారు.

**అందరిని సంతృప్తి పరచాలన్నదే లక్ష్యం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన దర్శనాలకు సంబంధించి ఇఓ నాగేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వచ్చిన విఐపిలతో పాటు సామాన్య భక్తులకు సుదర్శనం, అతిధులకు సంతృప్తికరదర్శనం కోసం తాము క్యూలైన్లను ఇఇ నూకారత్నం,స్థానిక అధికారులు,సిబ్బందితో కలసి ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ నేపధ్యంలో నూటికి నూరు పాళ్ళు విజయవంతం అని చెప్పలేను కాని వచ్చిన అతిథులు, సామాన్యభక్తులకు సంతప్తికర దర్శనం లభించిందని భావిస్తున్నానన్నారు.



## మహిళల్ని మహారాణుల్లా గుర్తించే ప్రభుత్వం రాబోతోంది

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవాళికి ప్రాణం పోసే మహిళా+ లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని, ఆమె లేని లోకాన్ని ఊహించుకోవటమే కష్టం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా ఆయనమాట్లాడారు.. గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో మహిళలు పడిన వేదన , ఆందోళన వర్ణించటం సాధ్యం కాదని అన్నారు. దాడులు, దౌర్జన్యాలతో మహిళా లోకం బిక్కచచ్చిపోయిందన్నారు. కల్తీమద్యంతో లక్షలాది మంది మహిళల మాంగల్యాలు తెంచారన్నారు. సొంత చెల్లెళ్లను, కన్నతల్లిని ఇంటోంచి గెంటేసిన దుర్మార్గుడు సిఎం జగన్‌రెడ్డి ఇన్నాళ్లు కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టారన్నారు. బటన్ నొక్కుడు అంటూ కట్టు కథలు చెబుతూ, దగా చేశారన్నారు. మహిళలు మహారాణుల్లా బతకాలని చంద్రబాబు నాయుడు అహర్నిశలు అండగా నిలిచారని తెలిపారు.. అంతర్జాతీయ వేదికలపై కూర్చుండబెట్టారని అన్నారు.

కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక హత్యలు, అత్యాచారాలు తప్ప అండగా నిలవాలనే ఆలోచనే చేయలేదని అన్నారు. ఇన్నాళ్లూ అనుభవించిన వేదన చాలు అని, మహిళా శక్తిని మహాశక్తిగా గుర్తించే తెలుగుదేశం పార్టీ జెండా పట్టి, అరాచక శక్తుల్ని తరిమికొట్టండి అంటూ పిలుపునిచ్చారు. మరో 40 రోజుల్లో మహిళా పక్షపాత ప్రభుత్వం రాబోతోందని అన్నారు. మహిళల్ని మభ్యపెట్టే రోజులు పోయి, మహారాణుల్లా గుర్తించే ప్రభుత్వం ఏర్పడనుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## విజయవాడ సబ్‌జైలులో రిమాండ్ ఖైదీ మృతి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ సబ్‌జైలులో ఒక రిమాండ్ ఖైదీ అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. గొల్లపాలెం నివాసి బాలగంగాధర్ తిలక్ బాగా తాగిన స్థితిలో మోటారు వాహనాన్ని నడుపుతున్నాడు,పోలీసులు తనిఖీలో ఈ విషయాన్ని అది గమనించారు డ్రంక్ డ్రైవ్ కేసులో నిందితునిగా పట్టుబడ్డిన అతనిపై కేసు నమోదు చేసారు. గురువారం అతన్ని కోర్టుకు హాజరు పరిచారు.కోర్టు అతనికి సబ్‌జైలు రిమాండ్‌ను విధించింది.అతను రిమాండ్‌లో ఉన్న బ్యారెక్‌లో స్పృహ తప్పి ఉండగా జైలు సిబ్బంది ఆస్పత్రికి తరలించేందుకు అ మార్గమధ్యంలోనే మరణించారు. జైలు అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో తమ శక్తి చాటుతున్నారు

**- డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి**

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:**మహిళలు అన్ని రంగాల్లోను శక్తి చాటుతున్నారని డిజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.డీఆర్‌డీవో,ఇస్రో వంటి కీలక సంస్థల్లో ప్రాజెక్టు డైరెక్టర్‌లుగా రాణిస్తున్నారన్నారు.అత్యంత శక్తివంతమైన రీతిలో నేర నియంత్రణ చేయగలిగే రీతిలో మహిళా పోలీసులున్నారన్నారు.స్త్రీల రక్షణ, భద్రతకు పోలీసు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీజీపీ కార్యాలయంలోని ఉన్నతాధికారిణిలతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు రాజకీయాల్లో తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు.

మహిళ రక్షణలో భాగంగా దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 1.30కోట్ల మం దికిపైగా అందులో నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ప్రధాన కార్యాలయంలో జెఏవోగా విధులు నిర్వర్తిస్తూ ఆరుసార్లు హిమలయ పర్వతాలను అధి రోహిం చిన పద్మావతిని అభినందించారు .రూ.25000 నగదు బహుమతిగా ప్రకటించారు. శాంతి భద్రతల అడిషినల్ డీజీ శంఖ బ్రాత బాగ్చి,

సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ డీఐజీ రాజకుమారి, టెక్నికల్ సర్వీసెస్ డీఐజీ లక్ష్మితో పాటు ఉన్నతాధికారిణులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ పాలనలో తిరుమల సర్వనాశనం

### పింక్ డైమండ్‌పై జగన్ ప్రభుత్వం విచారణ ఎందుకు జరపదు?

**టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్**

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి కోసం తప్పుడు పనులతో అధర్మ మార్గంలో టిటిడి ఇఓ ధర్మారెడ్డి, వైవిసుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు కలిసి పవిత్ర తిరుమలను సర్వనాశనం చేశారని టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ దుయ్యబట్టారు.. గత అయిదేళ్లుగా తానుచేసిన,చేస్తున్న పనులపై ధర్మారెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అవినాష్‌రెడ్డిని హత్య కేసు నుంచి రక్షించాలని ఏకంగా హోంశాఖ కార్యదర్శిని సునీతారెడ్డితో ధర్మారెడ్డి మాట్లాడించింది నిజం కాదా? అని ప్రశ్నించారు.. టిడిడి ఈవోగా తనను నియమించాలనుకున్నపుడు తనపై ఉన్నకేసుల వివరాలను ధర్మారెడ్డి దాచింది నిజం కాదా? అంటూనిలదీశారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజమో? కాదో? ధర్మారెడ్డి ప్రజల ముందుకొచ్చి చెప్పాలని అన్నారు. ధర్మం ధర్మంలోనే చేరుతుందని, పాపం ఎప్పటికీ పాపాన్నే ఆశ్రయిస్తుందనే వాస్తవం టిటిడి ఈవో ధర్మారెడ్డి గ్రహించాలన్నారు. అలాగే రమణ దీక్షితుల్ని అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేసి లబ్ది పొందినందునే, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పింక్ డైమండ్ విచారణ జరిపించలేదన్నారు. రమణదీక్షితులు గతంలోజగన్ ప్రలోభాలకు లొంగే పింక్ డైమండ్‌పై దుష్ప్రచారంచేసి, అది చంద్రబాబు ఇంట్లో ఉందని చెప్పారన్నారు. ఆయనచేసిన పనికి నాడు సిఎంగా ఉన్నా కూడ చంద్రబాబు ఆగ్రహించలేదని, పెద్దమనసుతో



వదిలివేశారన్నారు.. పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేయించిన జగన్‌రెడ్డి తాను సిఎం అయ్యాక దానిపై ఎందుకు విచారణ జరిపించలేదని ప్రశ్నించారు.. ఎక్కడున్నదీ ఎందుకు తెల్చలేదన్నారు.

కారణం తాను రమణదీక్షితుల ద్వారా దుష్ప్రచారం చేయించానని జగన్‌కు తెలుసు కాబట్టే అని అన్నారు. ఎన్నికలకు ముందు హిందువుల ఓట్లు దండుకోవటానికి జగన్‌రెడ్డి, రమణదీక్షితులు లాంటి వారిని అడ్డుపెట్టుకుని లబ్దిపొం దారన్నారు.. అదే రమణ దీక్షితులు నేడు తిరుమల స్వామి కైంకర్యసేవల్లో జరిగే లోపాలపై నోరు తెరిచినందుకు జగన్‌రెడ్డి ఆగ్రహానికి గురై, ప్రభుత్వంపెట్టిన కేసులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధాన అర్చకుల పదవి నుంచి తొలగించబడిన రమణదీక్షితులు , జగన్‌రెడ్డి నిర్వాకంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని బుచ్చిరామ్ ప్రసాద్ వ్యాఖ్యానించారు.. ఇప్పటికైనా మంచివారెవరో, చెడ్డవారెవరో ఎవరు ధర్మం పక్షాన ఉంటారో ఎవరు హిందూ ధర్మాన్ని రక్షిస్తారో రమణదీక్షితులు గ్రహించాలన్నారు.

## అన్నిరంగాల్లో మహిళలకు సగభాగం కేటాయించాలి

**- రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన**

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు ఆకాశంలో సగభాగం, అవకాశాల్లో సగం అంటూ మహిళలను పొగడ్తలకే పరిమితం చేస్తున్నారు తప్ప అన్నిరంగాల్లో వారి జనాభా దామాషా ప్రకారం సగభాగం వాటా ఇవ్వాలనిమాత్రం ఎవరూ భావించటం లేదని ఎపి బిసి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు కేసనశంకరరావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడారు.. అనాధిగా మహిళలు పురుషాధికత్యత , వివక్షతలతో అన్నివిధాలా సామాజిక అణచివేతకు, పీడనకు, దోపిడీకి గురవుతూనే ఉన్నారన్నారు.. తొలిగా భారతదేశంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు 1848లోనే తొలి బాలికల పాఠశాలను నెలకొల్పి స్త్రీ విద్యకు నాంది పలికారని గుర్తుచేశారు. మహిళలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభ్యున్నతికి తోడ్పడుతున్నారని చెప్పారు.

## పుంగనూరుకు హీరో సిఎం జగన్, విలన్ చంద్రబాబు

**- మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి**

**పుంగనూరు,మార్చి 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యంత కీలకమైన పుంగనూరు నియోజకవర్గ చరిత్రలో సిఎం జగన్మోహన్‌రెడ్డి హీరోగా సువర్ణాక్షరాల అభివృద్దిని అందిస్తే, అభివృద్దిని అడ్డుకున్న విలన్‌పాత్రలో చంద్రబాబు ప్రజలకు గుర్తుండిపోతారని రాష్ట్ర అటవీ,విద్యుత్, శస్త్రసాంకేతిక, భూగర్భవనరులశాఖల మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో రూ.2.35 కోట్లతో నిరి ్మంచిన జడ్పీ అతిధిగృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు అభివృద్దిలో తన పాత్ర ప్రజలకు,ముఖ్యమంత్రికి మధ్యన వంతెనలాంటిదని, అయితే, ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపనుల విజయాలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే చెల్లుతుందన్నారు. తాను పుంగనూరుకు వచ్చినప్పటినుంచి ఈ ప్రాంతాన్ని వృద్దిలోనికి తీసుకురావాలని తీవ్రంగా శ్రమించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 2009 తాను పుంగనూరు ఎమ్మెల్యేగా, మంత్రిగా దివంగత వైఎస్సార్ వద్ద పుంగనూరు అభివృద్దికి అన్ని పూర్తిస్థాయి చర్యలు ప్రారంభించానన్నారు. అయితే, ప్రమాదంలో సిఎం వైఎస్సార్ మరణించిన తరువాత వచ్చిన కిరణ్, ఆతరువాత వచ్చిన చంద్రబాబులు తనపై ఉన్న రాజకీయకక్షతో సిఎం హోదా దుర్వినియోగపరుస్తూ, పుంగనూరు అభివృద్దిని పూర్తిగా అడ్డుకున్నారన్నారు. సమ్మర్‌స్టోరేజి ట్యాంకు, ఆర్టీసిడిపో, పట్టణాభివృద్ధి, నేషనల్ హైవే విస్తరణ, బైపాస్‌రోడ్డుల కోసం 2014 నుంచి తాను చేసిన యత్నాలకు చంద్రబాబు అడుగడుగునా అడ్డుకుని,తన యత్నాలను దారుణంగా అణగదొక్కారన్నారు. అయితే, 2019లో ముఖ్యమంత్రిగా జగన్ రావడంతో పుంగనూరుకు కావాల్సిన వరాలిచా ్చరని, అన్నిపనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, ఇపుడు పుంగనూరులో పరిశ్రమలకు కూడా ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. ఇంతటి సాయం చేసన సిఎం జగన్‌కే పుంగనూరు ప్రజలు మద్దతుఇవ్వాలని, మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఎంపి మిదున్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌తో ఉన ్న సాన్నిహిత్యంతో పాటూ



కేంద్రంనుంచి వెంటవెంటనే అనుమతులు సాధించి బైపాస్‌రోడ్డు ఏర్పాటు సాధ్యం చేశామన్నారు. పుంగనూరు సేవకు తాము అంకితభావంతో ఉన్నామని, ఊరి అభివృద్దిని అడ్డుకున్న చంద్రబాబునాయుడు ఏముఖం పెట్టుకుని పుంగనూరుకు వస్తారో చూడాలన్నారు. ఎంపి ఎన్ రెడ్డెప్ప,జడ్పీ సిఇఓ గ్లోరియా, మైనార్టీకార్పొరేషన్ ఈడిప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు కొండవీటి, వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, నాయకులు జింకా చలపతి, కృష్ణమూర్తి, కాంట్రాక్టర్‌మురుగప్ప,ఆర్టీసి మజ్దూర్ యూనియన్ ఛైర్మన్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

## దోపిడీలో చంద్రబాబును మించిన వారు లేరు

**- వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల**



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** గుట్టు చప్పుడు కాకుండా అతి చాకచక్యంగా దోపిడీ చేయడంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును మించిన వారు లేరని మళ్ళీ రుజువైందని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.అందుకు 20ఏళ్ళ కితం చంద్రబాబు చేసిన మహా దోపిడిని చూసి తెలంగాణా హైకోర్టు సైతం విస్తుపోవడమే ఓ సాదృశ్యమన్నారు. ఆయన దోపిడిపై తెలంగాణా హైకోర్టు తీర్పును ఎందుకు ఆయన పార్టీ అనుకూల సామాజిక మాధ్యమాలు బయట రాకుండా ప్రయత్నిస్తున్నా యన్నారు. ఐఎంజీతో సంబంధం లేకుండా 850 ఎకరాల స్థలాలు చంద్రబాబు అపదర్మ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నాలుగు రోజుల్లో తన అనుకూల వర్గాలకు ఇచ్చేస్తారన్నారు.అమరావతిలో కుడా 17 వందల ఎకరాలను బోగస్ కంపెనీలకు కట్టబెట్టారన్నారు. ఐఎంజీ స్కామ్ లాగే సేమ్ అమరావతిలో కుడా చేసారు.చంద్రబాబు,తన మనుషులంతా ఆ ప్రైమ్ ఏరియాలోని భూములు ఉండేలాద ప్లాన్ చేసారన్నారు.దాని అభివృద్ధి మాత్రం ప్రభుత్వ నిధులతో చేపట్టాలని చూసారన్నారు.రైతుల నుండి భూములను తీసుకుని మొత్తంగా మింగేయాలని చూసారన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అలాగే తప్పుడు పనులు చేసి జైలు పాలయ్యారన్నారు.2015లో స్కిల్ స్కామ్ మొదలు పెట్టారన్నారు. ఆయన బిజెపితో పొత్తు ప్రత్యక్షంగా పెట్టుకోవడం తమకు ఆశ్చర్యం కలిగించలేదన్నారు.పరోక్షంగా ఆయన కాంగ్రెస్‌తో సంబంధాలు పెట్టుకున్నారన్నారు.

## జగన్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?

### విజయమ్మ, షర్మిల, సునీతకు ఏ హాని జరిగినా జగన్‌దే బాధ్యత

**- టిడిపి సీనియర్ నేత 'యనమల'**



**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ రెడ్డిపాపం పండిందని, అధికారం కోసం ఆయనచేసిన పాపాలే నేడు శాపాలుగా మారి జగన్ మెడచుట్టూ బిగుసుకుంటున్నాయని టిడిపి సీనియర్ నేత పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రక్తం పంచుకు పుట్టిన చెల్లెళ్లే జగన్‌రెడ్డి నేరాలు, ఘోరాల గురించి చెబుతున్నారని అన్నారు. ఆయన సిఎంగా అనర్హుడని వాళ్లే అంటున్నారని యనమల పేర్కొన్నారు.. జగన్‌రెడ్డి 420 అని మొన్న వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు ఆయన నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నాయని తెలిపారు.. వంచన, నమ్మక ద్రోహంతో మహిళా ద్రోహిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరుతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. జగన్‌రెడ్డి లాంటి క్రూర మనస్థత్వం గల నాయకుడు, ఎక్కువ కాలం రాజకీయాల్లో కొనసాగలేరన్నారు. ఆయన వ్యవహారశైలిపై తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి చెబుతోందని అన్నారు. తండ్రి అధికారంలో ఉన్నపుడు ఆయన విపరీత ధోరణితో తలవంపులు తెచ్చిన మాట నిజం అని అన్నారు. పులివెందులలో సొంత చెల్లులు సునీతారెడ్డి సభ పెట్టుకోవటానికి కూడ అనుమతి ఇవ్వకపోవటం మహిళలన అవమానించటం కాదా? అని ప్రశ్నించారు. సొంత కుటుంబ సభ్యుల నమ్మకమే పొందనలేని జగన్‌రెడ్డి ప్రజల్ని ఏ విధంగా ఉద్దరిస్తారని అన్నారు.. సునీతారెడ్డి, వైఎస్ షర్మిలా అడిగిన ప్రశ్నలకు జవాబుచెప్పే దమ్ముఉందా? అని ప్రశ్నించారు. ఎందకు ఆయన నోరుమెదపటం లేదని ప్రశ్నించారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండల్లో 'ఓం శివోహం' నామస్మరణ

**- మహాశివరాత్రిపర్వదినాన క్షేత్రపాలకుడికి విశేష అభిషేకాలు**

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో క్షేత్రపాలకుడుగా రుద్రుడు పూజలందుకుంటున్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన తిరుమలలో గోగర్భమ్ సమీపంలోని క్షేత్రపాలకుడు రుద్రునికి విశేష అభిషేకాలు, పూజలు, నైవేద్యం సమర్పణ చేస్తారు. శుక్రవారం ఉదయం టిటిడి తిరుమల ఆలయ అర్చకులు, తిరుమల స్థానికులు పెద్దసంఖ్యలో రుద్రునికి పాలు,పెరుగు,



చందనం,పన్నీరు, తేనె, విబూది ,కొబ్బరినీళ్ళు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. నిత్యం గోవిందనామంతో మారుమోగే తిరుమల గోగర్భండ్యామ్ పరిసరాలు ఒక్కరోజు "ఓమ్‌శివోహం...నమఃశ్శివాయ"నామంతో మిన్నంటాయి.

## బృహదీశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో శైవాయం బృహదీశ్వరస్వామి ఆలయ కలశస్థాపన, కుంబాభిషేకం వేడుకగా జరిపించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ బృహదీశ్వర స్వామి ఆలయం నిర్మించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిదులతో నిర్మితమైన ఈ ఆలయంలో శుక్రవారం ఉదయం దైవానుజ్ఞ, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన చేపట్టారు. అనంతరం రుత్విక్‌వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాదివాసం. జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాదివాసం,నవరత్న, ధాతున్యాసాలుచేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోం, మూలమంత్ర హోమం,కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహాపూర్ణహుతి, కుంబాభిషేకాలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, సిఎఓ శేషశైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో భక్తుల సందడి

**- మహాశివరాత్రి వేడుకల్లో నేడు కల్యాణం**

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా తిరుపతిలో ఉన్న శైవాలయం కపిలేశ్వరునికి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం అత్యంత వేడుకగా జరిగింది. మహాశివరాత్రి వేళ కపిలేశ్వరునికి ఉదయం భోగితేరు(రథోత్సవం) నిర్వహించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు ఆలయంలో అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వహించారు. సోమస్కంధ



మూర్తి, కామాక్షిదేవి అమ్మకుపాలు, పెరుగు, తేనె, చందనం, పండ్లరసాలతో అభిషేకం చేశారు. స్వామిఅమ్మవార్లకు ఉపచారాలు జరిపించారు. ఉదయం 6గంటల నుండి కపిలేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. టిటిడి అధికారులు ముందస్తుగా ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్ళు, అన్నప్రసాదం వితరణ చేపట్టారు. ఉదయం సోమస్కంధమూర్తి భోగితేరులో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నేటి సాయంత్రం కపిలేశ్వరస్వామి కల్యాణోత్సవం వేడుకగా జరగనుంది. 250 రూపాయలు చెల్లించి టిక్కెట్ కొనుగోలుచేసిన గృహస్థులకు లడ్డూప్రసాదం బహుమానంగా అందిస్తారు. ఆలయంలో భక్తులకు సాఫీగా స్వామివారి దర్శనం చేయించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. సాయంత్రం వరకు దాదాపు 5వేలమంది భక్తులకు కపిలేశ్వరస్వామి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఇఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి,అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- సుప్రీంకోర్టు న్యాయమూర్తి సందీప్‌మెహతా**



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్‌మెహతా తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో జస్టిస్ మెహతా దంపతులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'భీమా"చిత్రం విజయవంతం కావాలి

**- శ్రీవారి దర్శనంలో సినీనటుడు గోపీచంద్**

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటించిన భీమా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రేక్షకులు ,అన్నివర్గాల వారికి నచ్చేలా ఈ చిత్రం నిర్మించామని సినీనటుడు గోపీచంద్ తెలిపారు. ఈ చిత్రం విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో నటుడు గోపీచంద్, చిత్రం యూనిట్ బృందం తిరుమలకుచేరుకుని ఏడుకొండల



వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం ఏర్పాట్లుచేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటుడు గోపీచంద్‌తో కరచాలనం చేయడానికి, సెల్ఫీలు దిగేందుకు భక్తులు,అభిమానులు ఆసక్తిచూపారు. మహాశివరాత్రి పర్వదినాన దేవదేవుడు శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోపీచంద్‌తోబాటు చిత్రం దర్శకుడు హర్ష ఉన్నాడు.

వార్త


ప్రజలను ప్రేమించలేనివాడు
ఎన్నటికీ దేశభక్తుడు కాడు, కాలేడు.

-ప్రకాశం పంతులు

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు సామెతగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒకశాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశ వ్యాప్తంగా అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఈరోజు, ఆరోజు అని కాదు. దేశంలో ప్రతిరోజూ ఒక్కో దగ్గర రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు ఒకరేమిటి అందరి పరిస్థితి అలానే ఉంది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని పాలకులు ఎంత గట్టిగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోట్లాది మంది ప్రజల ఆకలి తీర్చే అన్నదాతలే ఇలా మరణించడం ఆందోళన కలిగించే అంశం. ఒకపక్క ప్రకృతి బీభత్సాలు, మరొక పక్క తోటిమానవుడు చేస్తున్న దగా, దోపిడీలతో రైతు కుంగిపోతున్నాడు. అవగాహన లేకుండా పాలకులు ప్రవేశపెడుతున్న విధానాలు కూడా రైతులను కోలుకోలేకుండా చేస్తున్నాయి. విత్తే దగ్గర నుండి విక్రయించే వరకు రైతులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీకావు. అనేక ఆటుపోట్లు తట్టుకొని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఉత్పత్తులను ఇంటికి తీసుకువచ్చి ఊపిరి పీల్చుకునే రైతులు అవి అమ్ముకోవడంలోనే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చే వరకు ఎన్నెన్ని మోసాలకు గురవుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కలుగుతుంది. రైతుల కోసమే రైతుల నుండి వసూలు చేసిన డబ్బుతోనే ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీలు రాజకీయ జోక్యంతో దళారుల సంక్షేమం కోసం పనిచేసే విధంగా తయారయ్యాయి. మార్కెట్ మాయాజాలంతో రైతులు కుదేలైపోతున్నారు. మద్దతు ధర ఒక మిథ్యగా మారిపోతున్నది. అసలు కనీస మద్దతు ధర ఏయే అంశాల ఆధారంగా నిర్ణయిస్తారో రైతులకు అర్థం కాదు. సాగు అయ్యే ఖర్చులకు కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. మారిన క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా, అవగాహన లేకుండా ఎక్కడో ఎసి రూముల్లో కూర్చొని ధరలను నిర్ణయిస్తున్నారు. గిట్టుబాటు కావడం లేదని రైతులు పెడుతున్న ఆర్తనాదాలు అరణ్యరోదనలుగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా కేంద్ర పెద్దలు నిర్ణయించిన మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని, మరికొన్ని డిమాండ్లతో పంజాబ్, హర్యానా, తదితర ఉత్తరభారత దేశంలోని రైతులు రోడ్డుపైకి వచ్చారు. ఢిల్లీని చుట్టుముట్టారు. చర్చలు జరుగుతున్నాయి కానీ కొలిక్కిరావడం లేదు. ఒకరిద్దరు రైతులు మరణించారు. ఇలా రైతులు రోడ్డెక్కి దేశరాజధానిని చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. రెండేళ్ల క్రితం కూడా కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశారు. ఎంతో మంది అసువులు బాశారు. యేడాది పాటు జరిగిన ఆ ఉద్యమం దేశమంతా విస్తరించడంతో కేంద్రపెద్దలు తాము చేసిన చట్టాలను ఉపసంహరించుకున్నారు. ఇక అప్పుడప్పుడు రైతులు ఆయా రాష్ట్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూనే ఉన్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా రైతుల దగ్గర పంట ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోతున్నాయి. వారు పూర్తిగా అమ్ముకున్న తర్వాత ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ఈ మాయాజాలంలో ఇటు రైతులు, అటు వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దోపిడీ ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతూనే ఉంది. మధ్యదళారీ వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించివేస్తామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వల్లించే నేతలు ఈ విషయంలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారని చెప్పొచ్చు. కొన్ని ప్రయత్నాలు జరిగాయి. కొత్త కొత్త విధానాలు రూపొందించారు. చట్టాలు తెచ్చారు. ముఖ్యంగా నల్లబజార్లకు సరుకును తరలించి కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికల మీద హెచ్చరికలుజారీ చేశారు. అయినా ఫలితం లేదు. రైతులే తమ పంటలను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే విధంగా రైతు బజార్లకు రూపకల్పన చేశారు. ఆనాడు పెద్ద అట్టహాసంగా ప్రారంభించారు. కనీసం కూరగాయల రైతులకైనా ఇవి కొంతమేరకు ఉపయోగపడతాయని అందరూ ఆశించారు. ప్రకటనలు చేయడం, ప్రారంభోత్సవాలు చేయడంలో ఉన్న శ్రద్ధ వాటిని అమలు చేయడంలో చూపలేకపోయారు. ఫలితంగా అవి కూడా నేడు దళారుల పాలిట కల్పతరువుగా మారిపోయాయి. ఏదో ఒక సమస్య అయితే పోరాడవచ్చు, తట్టుకోవచ్చు, భరించవచ్చు. కానీ విత్తే దగ్గర నుండి విక్రయించేవరకు అన్నీ సమస్యలే. ప్రకృతి సృష్టించే బీభత్సాన్ని కొంతవరకు తట్టుకోగలం. వరదలు, కరవులతో వచ్చే నష్టాలను భరించగలం. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాన్ని దగాను మోయలేకపోతున్నారు. పెట్టుబడి అంతా పెట్టి చేయాల్సిన శ్రమంతా చేసిన తర్వాత పంట వస్తుందన్న దశలో ఆ విత్తనం నకిలీదో, నాసిరకందో అని బయటపడడంతో ఎందరో రైతులు కుప్పకూలిపోతున్నారు. ఆ దశలో ఏమి చేయాలో తెలియక అప్పులవాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని జీవించలేక నిస్సహాయంగా ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు. ఏదిఏమైనా వ్యవసాయరంగంలో సమగ్రమైన మార్పులు తీసుకువచ్చి లాభదాయకంగా రూపొందించకపోతే అన్నదాతలను ఈచావుల నుండి కాపాడలేం.

పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంత ముఖ్యం.



ఎడిసన్

కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.



విన్‌స్టన్ చర్చిల్

## ప్రజావాక్కు



### వాగ్దానాలు పూర్తి చేయాలి

ఎన్నికల హడావిడిలో గతంలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఒకదాని వెంట ఒకటి ప్రకటిస్తున్నాయి. ఇది నిరుద్యోగ యువతకుఎంతో ఆనందకరమైన విషయం. అయితే అన్ని పరీక్షలు ఒకసారి ఉండడం, గ్రామీణ ప్రాంతాలలో ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు సరైన వసతులు, శిక్షణ లేకపోవడం, ప్రామాణికమైన మెటీరియల్ కొనడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించక నిరుద్యోగులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి జిల్లాల వారీగా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ వసతులు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

### బొర్రా గుహలకు పర్యాటక శోభ

ఎపిలోని తూర్పు కనుమల్లో ఉన్నఅరకులోయ, బొర్రా గుహలు అద్భుత పర్యాటక ప్రదేశాలు. నిరంతరం నీటి ప్రవాహం కారణంగా లక్షల సంవత్సరాల క్రితం సహజ సిద్ధంగా ఏర్పడిన బొర్రా గుహలకు పర్యాటక శోభ తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. స్వదేశీ సందర్శన్ పథకంలో భాగంగా బొర్రా గుహలను రూ.30 కోట్ల వ్యయంతో పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయడానికి కేంద్ర పర్యాటక శాఖ తొలి అడుగు వేసింది. పర్యాటకులను ఆకట్టుకునేలా వివిధ కాంతులు వెదజల్లే బెల్జియం లైట్లు, ఏర్పాటు చేయనున్నారు. 1995 ముందు వరకు స్థానిక గిరిజనులు కాగడాల వెలుగులో బొర్రాగుహలను నిర్వహించేవారు. ఈ గుహ లను యేటామూడు లక్షల వరకు సందర్శిస్తున్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే పర్యాటకులు తాకిడి మరింత పెరిగి స్థానికులకు ఆదాయం కలగనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిటి రోడ్లు వేయాలి

గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగుకిలోమీటర్ల రోడ్డు గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి అధిక నిధులు విడుదల చేయాలి.

-జి.అశోక్, గద్వాల జిల్లా

### మహిళలను గౌరవించండి

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు పురుష ఉద్యోగులు శుభాకాంక్షలు చెప్పడంఒక ఆనవాయితీ అయిపోయింది. ప్రభుత్వ ఉద్యోగం పొందిన మహిళలను అత్తమామలతోసహా ఇంటిల్లిపాది గౌరవిస్తూ ఉన్నారు. ఆ మహిళలే చదువుకున్నప్పటికీ ఉద్యోగం రాకపోయినా చదువుకోకపోయినా గొప్పగా సేవలు చేసినప్పటికీ వారి శ్రమను గుర్తించడం గాని వారికి కనీసం మర్యాదగా పులకరించే పలకరింపు ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఉద్యోగమైనా, ప్రైవేట్ ఉద్యోగమైనా ఇద్దరికీ ఒకే రకమైన జీతాలు పొందుతూఉన్నారు. అదే చదువుకోకపోతే మహిళలకు పురుషులకు సమానపని చేస్తున్నప్పటికీ కూలి విషయంలో వ్యత్యాసం కనిపిస్తూ ఉన్నది. బస్సులలోనూ రైళ్లలోనూ మహిళలకు సగం సీట్లు కేటాయిస్తే చదువుకున్న మహిళలు ఇతర మహిళలను గౌరవించడం లేదు. ఇది సబబు కాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### రేషన్‌కార్డు ఉంటేనే ఉచిత విద్యుత్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ పార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

-ఎస్. శ్రీనివాస్, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కప్పదాట్లతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం

**కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణి పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు, వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో, కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.**

దామెర్ల సాయిబాబ

'ఎప్పుడు సంపద గలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పులుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ అన్నాడు ఏనాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాల, మాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉందేమోకానీ దాన్ని దృష్టిలో ఉంచుకొని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు ఇది అద్దం పడుతున్నది. అదేమి దురదృష్టమో ఏమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకు ముందు తాము చేసిన వాగ్దానాలు ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా మార్చగలుగుతున్నారు. రాను రాను ఈ సంస్కృతి పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నో చట్టాలు చేసినా, మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి లోపాయికారీగా, పార్టీపరంగా ఎన్నో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు చెప్పుకుంటున్నా ఫలితం లేకుండాపోతున్నది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా తీసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వీరు, వారూ అని పేరు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ ఒకనాడు ఉత్తరభారతంలో ఆయారాం, గాయారాంల సంప్రదాయం జోరుగా ఉండేది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ను ఇందుకు ఉదహరించవచ్చు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టభద్రులైన నితీశ్ కొన్ని రోజులు ఆరాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉద్యోగం చేసి రాజకీయాల్లోకి వచ్చారు. రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ వంటి ప్రముఖ నేతల అనుచరుడుగా నైతిక విలువలతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులు అధిష్టించారు. బీహార్ ముఖ్యమంత్రిగా రెండువేల సంవత్సరంలో మొదటిసారిగా ఎన్నికయ్యారు. కానీ మొత్తం బీహార్ సభలో ఉన్న మూడువందల ఇరవై నాలుగు మందిలో ఆయనకు ఆనాటి బలం నూటయాభై ఒక్కమంది మాత్రమే ఉండడంతో కేవలం ఏడు రోజుల్లోనే బలం నిరూపించలేక ముఖ్యమంత్రి పదవిని వదులుకోవలసి వచ్చింది. ఆ తర్వాత 2010 నుంచి ఎన్నోసార్లు ఆటుపోట్లు ఎదుర్కొంటూ కప్పదాట్లకు పాల్పడుతూ మొత్తం మీద ఇప్పుడు ఆయన తొమ్మిదోసారి బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇక ఉత్తర భారతదేశంలో ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో ఉన్నారు. ఏదో కొన్ని సందర్భాల్లో అయితే ఈ పార్టీ మార్పిడిని అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో, లేక అధికారాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలా అని న్యాయం, ధర్మంగా అది నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాట తప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు, వైవాహికములందు, బ్రాణవిత్త మానభంగమందు, జకిత గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు, నఘము పొంద దధిప'. అన్న రాక్షస గురువు శుక్రాచార్యుని సూక్తిని ఆచరించవచ్చు. అలాంటి ఆపద సమయంలో గీతదాటినా అర్థం చేసుకోవచ్చు. కానీ దేశంలో కేవలం అధికారం కోసమే ఈఫిరాయింపులు జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం. తెలుగురాష్ట్రాల్లో కూడా జరుగుతున్న కప్పదాట్లు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఈ సంస్కృతి రాజకీయాల్లో వికృత రూపం దాలుస్తున్నది. అంతకుముందు లేదని చెప్పడంలేదు. ఆనాడు కూడా అంతోఇంతో ఈ కప్పదాట్లు ఉండేవి. గతంలో అంత సులభంగా పార్టీ మార్చేవారు కాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా

## ఒక్క మాట

తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలోననే జంకుఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాల పరంగా విభేదించి పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్నపార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆపార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తీర్పుకోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత ఈ ఫిరాయింపుల సంప్రదాయం కొంత పెరిగిందని చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆతర్వాత తెలుగు దేశంపార్టీ అధికారంలోకి రావడంతో ఫిరాయింపులు జోరందుకున్నాయి. తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని తీవ్ర పదజాలాలతో విమర్శించిన పెద్దలెందరో తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తలదూర్చే సందు దొరికితే గుడారమంతా ఆక్రమించుకున్నట్లుగా పార్టీలో ఆదిలో ఉన్నవారి కంటే ఈ ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఆవిర్భావం తర్వాత ఫిరాయింపులు కొనసాగాయని చెప్పొచ్చు. కానీ టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పార్టీని స్థాపించినప్పుడు తెలుగు దేశం పార్టీ ద్వారా లభించిన డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ఆయన అభిమానులు ఓట్లు వేసిన ప్రజలతో చర్చించి (టిఆర్ఎస్)బిఆర్ఎస్ జెండా పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయన రాజకీయ జీవితమంతా నేటికీ బిఆర్ఎస్‌తోనే. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ కప్పదాట్లను పెద్దఎత్తున ప్రోత్సహించింది. రకరకాల ఆశలు చూపి బిఆర్ఎస్ తరపున గెలిచిన శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను తమ పార్టీకండువ కప్పి సత్కరించింది. ఒక దశలో టిఆర్ఎస్‌లో ఎవరైనా మిగులుతారా అనే పరిస్థితి ఏర్పడింది. అలాంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా మొక్కవోని ధైర్యంతో తాను పార్టీలో ఉండటమే కాదు పార్టీని బతికించుకునేందుకు, లక్ష్యం సాధించేందుకు ప్రాణాన్నికూడా పణంగాపెట్టారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారు. కానీ ఆయనకూడా అధికారానికి వచ్చిన పిదప కప్పదాట్లనుప్రోత్సహించారు. ఎప్పుడూ బెల్లంచుట్టూ వాలే ఈగల్లాగా అధికారం ఎక్కడుంటే అక్కడ చేరుకునేవారు ఉండనే ఉంటారు. టిడిపి, కాంగ్రెస్ నుంచి గెలిచిన వారిలో కొందరిని టిఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజార్టీతో గెలిచినా మళ్లీ ఫిరాయింపులనుప్రోత్సహించారు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పరాయజం పాలైన తర్వాత బిఆర్ఎస్ నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపులు ప్రారంభమయ్యాయనే చెప్పొచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత అగమ్యగోచరంగా ఉంది. ఎవరు ఏ పార్టీలోకి ఎప్పుడు మారుతారో అర్థంకాని అయోమయం నెలకొంటున్నది. నిన్నమొన్నటివరకు వైఎస్సార్‌సిపి నేత జగన్మోహన్‌రెడ్డికి మించిన నేత లేదని పొగడ్తలతోముంచెత్తి, ప్రతిపక్ష పార్టీ నేతను ఇష్టానుసారంగా పత్రికల్లో రాయలేని, రాయరాని భాషలో బూతులు తిట్టిన పెద్దలే తెల్లవారే సరికి తెలుగుదేశం కండువ కప్పుకుంటున్నారు. తెలుగుదేశం నుంచి కొందరు నేతలు అటువైపు దూకేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరి నేతల వ్యవహారాల శైలి విచిత్రంగా ఉంది. వైఎస్సార్‌సిపి కూడా కప్పదాట్లను ప్రోత్సహించిందనే చెప్పొచ్చు. అంతరంగికులుగా ఉన్న నాయకులు కూడా ఏమో ఏ పరిస్థితి వస్తుందో అంటూ ప్రత్యర్థిపార్టీలో చేతిగుడ్డ వేసి రిజర్వు చేసుకునే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. పార్టీల్లో జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నం ఇది. టిక్కెట్లు రాకనో, పదవులు దక్కకనో ఇతర పార్టీల నుంచి వచ్చేవారి విషయంఈ పార్టీఆపార్టీ అనికాదు అందరూ ఆలోచించాల్సిన సమయం. కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణి పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు, వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో, కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. •

# ఆరోగ్యాన్ని అంపశయ్యకు చేరుస్తున్న ధూమపానం

జోస్యుల వేణుగోపాల్

ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులైన బీడీలు, సిగరెట్లు, చుట్టల వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య ప్రమాదస్థాయికి చేరుకుంది. ఒకప్పుడు సాంప్రదాయ బద్ధంగా మెలిగిన సమాజంలో ఎక్కడో తప్ప యువత వీటి జోలికి వెళ్లేది కాదు. కానీ నేడు టీనేజీ నుండే సిగరెట్లు, బీడీలు, గంజాయి లాంటి దుర్వ్యసనాలకు బానిసలవుతున్నారు. సిగరెట్లలో వేల సంఖ్యలో హానికరమైన రసాయన క్రిములు ఉంటాయి. ముఖ్యంగా కేన్సర్ కారకమైన రసాయనాలు ఎక్కువగాఉంటాయి. చుట్టలు, బీడీలు, సిగరెట్ల వినియోగంతో కేన్సర్, గుండె జబ్బులే కాకుండా నాన్- కమ్యూనికెబుల్ (ఎన్‌సిడిలు) లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురి అవుతున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 30 శాతంతో ఉన్న ఈ వాడకం నేటి తరంలో యాభై శాతానికి విస్తరించింది. టీనేజి యువత పెరుగుదలకు తోడ్పడే జన్యువులను ఈ ధూమపానం నాశనం చేస్తుంది. యువతను నిర్వీర్యం చేస్తుంది. మెదడు చురుకుదనాన్ని పోగొడుతుంది. యువతలో కొంత మంది స్త్రీలకు కూడా ఈ ధూమపానం అలవాటు ఉంది. వీటివల్ల గుండె, గొంతుక, మూత్రపిండాలు, లివర్, పొత్తికడుపు, గర్భాశయం, మలద్వారము, బ్లడ్ కేన్సర్‌లకు, క్షయవ్యాధికి గురై మరణానికి చేరువవుతున్నారు. స్త్రీలకు పీరియడ్స్ సరిగా రాకపోవడం, గర్భవతులకు రక్తస్రావమై పిండం ఎదుగుదల లేక అబార్షన్లకు దారితీయడం జరగవచ్చు. సిగరెట్లలో, బీడీ ఆకుల్లో అందంగా కూర్చబడుతున్న వేస్ట్ పొగాకు పొడివల్ల జీర్ణ వ్యవస్థలు సమూలంగా నాశనమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసుకునేవారు చాలా మంది చుట్ట కాల్చడమేకాకుండా అదే చుట్టను నిప్పువైపు తిప్పి నోట్లోపెట్టుకుని ఆనందిస్తారు. తమలపాకుతో పొగాకు ఉండ



చుట్టి గంటల తరబడి నోట్లోఉంచి రోడ్డు మీద ఉమ్ముతుంటారు. రోడ్డు మీద ఉమ్ములు, టీస్టాల్స్ వద్ద, స్కూల్స్, దేవాలయాల వద్ద పిల్లలు, పెద్దవాళ్ల వద్ద ధూమపానం చేయడంతో వారితోపాటు అలవాటులేని వారు కూడా పాసివ్ స్మోకింగ్‌తో ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతున్నారు. అందమైన ఆకర్షణీయమైన డిజైన్లతో సిగరెట్ ప్యాకెట్లపైన కేన్సర్ హెచ్చరికలు చేస్తున్నా, పొగాకు ఉత్పత్తుల విభాగాలలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారనే కారణాలు చెబుతున్న ప్రభుత్వాలు వాటి ఆదాయం కోసం కూడా పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. ప్రకటనలతో ప్రజల్లో మార్పువస్తే రకరకాల వైరస్‌లు సమాజంలో ఇంతగా ఉద్భవించి మరణాలు సంభవించేవి కావు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఈరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యామ్నాయఉపాధి కల్పించి, ఉత్పత్తిదారులకు మరో మార్గం చూపించి వీటిని పూర్తిగా నిషేధం దిశగా అడుగులు వేయవచ్చు. కరోనా వైరస్ ప్రబలిన సమయంలో కూడా రోడ్లపైన విచ్చలవిడిగా చేసిన ధూమపానం వల్ల అది వ్యాప్తిచెంది అమాయకులైన అనేక మంది రోగాలకు గురయ్యారు. వీటి నిషేధానికి ప్రభుత్వాలు ఎప్పటికీ పూనుకోవనే ధైర్యంతో ఉత్పత్తిదారులు ప్రతి సంవత్సరం కొత్తకొత్త ఉత్పత్తులను ఆకర్షణీయమైన ప్యాకెట్లలో తయారు చేస్తూ వ్యసనపరులను ప్రసార మాధ్యమాల ద్వారా ఆకట్టుకుంటూ, వినియోగదారులను చేజారిపోకుండా చూసుకుంటూ ధనార్జనలో పోటీపడుతున్నారు. ఆ కారణంగా నియంత్రణ లేని ఈ వ్యవస్థను నమ్ముకోకుండా ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించి పట్టుపట్టి ఒక దమ్ములాగితే స్వర్గానికి ఇది తొలిమెట్టు అని పాత సినిమా పాటలో చేసిన సున్నితమైన హెచ్చరికను గుర్తుచేసుకుని ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి, ధూమపానంవల్ల తన ఆరోగ్యంతోపాటు ఇతరులకు హాని కలగకూడదనే భావనకు వస్తే ఈ కాలుష్య కారకాలకు కొంత కళ్లెం పడి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఆశించవచ్చు. •

# ఆర్థిక వ్యవస్థ వృద్ధితోనే దేశాభివృద్ధి!

జుర్రు నారాయణ యాదవ్

దశాబ్ద కాలంలో ధరలు రెండింతలు అయినాయి. ప్రతి సంవత్సరం ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుతూనే ఉంది. కాని కేంద్రం విధించే ఆదాయపన్ను పరిమితిలో, పన్ను మినహాయింపులలో, పన్ను శ్లాబుల్లో మార్పు లేకపోవడంతో సీనియర్ ఉద్యోగుల వేతనంలో రెండు నెలల వేతనం, జూనియర్ ఉద్యోగుల వేతనంలో ఒక నెల వేతనం ఆదాయ పన్నుకేసరిపోతుంది. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో సేవింగ్‌లో భాగంగా 80సి కింద 1లక్ష 50వేల రూపాయలు మినహాయింపులుగా చూపుటకు అవకాశం ఇవ్వగా సుమారు దశాబ్ద కాలం తరువాత 2023-2024 బడ్జెట్లో కూడా ఏమాత్రం మార్పు లేకుండా సేవింగ్‌లో భాగంగా 80సీ కింద మినహాయింపులు 1లక్ష 50వేల రూపాయలగాను ఉంచారు. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో ఒక మధ్యస్థాయి ఉద్యోగి ఆదాయపన్ను కిందికి వచ్చే వాడుకాదు. అదే మధ్యస్థాయి ఉద్యోగి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక నెలవేతనాన్ని ఆదాయ పన్నుగా చెల్లిస్తున్నాడు. గతంలో ఒక సాధారణ ఉద్యోగి నెలవారీ ఖర్చులు జీతంలో 30శాతం ఉండగా ఇప్పుడు నెలవారీ ఖర్చులు 60 శాతానికి పెరిగాయి. ఒక పక్క ధరలు 100% పెరిగితే ఆదాయ పన్నులో సేవింగ్‌లో భాగంగా 80సీ కింద చూపించే పరిమితిని పెంచాల్సిందిపోయి స్థిరంగా ఉంచింది. ఈ దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లని పరిశీలిస్తే ప్రతి బడ్జెట్లో కేంద్రం ఏదో రూపేణా కార్పొరేట్లపై కాసుల వర్షం కురిపిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్లో కార్పొరేట్లపై విధించే పన్ను 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. కార్పొరేట్లపై కనికరం చూపిన కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి వర్గాలపై మాత్రం సవతి తల్లి ప్రేమను కనబర్చుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారిన పరిస్థితులకు అనుగుణంగా పీఆర్సీ ప్రకటించి ఉద్యోగుల వేతనాలు కొద్దోగొప్పో పెంచుతుంటే పెరిగిన వేతనం ఆదాయపన్నుకే సరిపోతుంది. 2015లోపీర్సీ ద్వారా వేతనం పెరగగా ఆ ఉద్యోగి 10 శాతం వేతనాన్ని ఆదాయపు పన్నుగా చెల్లించాల్సి వచ్చింది. 2021లో ఆదాయపు పన్నుకే 20శాతం వేతనం చెల్లిస్తే ఉద్యోగి సాధారణ, విద్య, వైద్యం, ఖర్చులు భవిష్యత్ కోసం పొదుపు ఎలా చేస్తాడు? రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ద్వారా కొద్దోగొప్పో వేతనం పెంచుతుంటే కేంద్రప్రభుత్వం ఆదాయ పన్ను ద్వారా పెరిగిన వేతనాన్ని ఉద్యోగి నుంచి వసూలు చేస్తుంది. ఆదాయపు పన్ను కట్టేవారిలో మెజార్టీ వేతనజీవులే. ఆదాయపు పన్ను కట్టేవారి సంఖ్య శాతం కట్టే మొత్తంలో వేతన జీవులదే పై చెయ్యి. వేతన జీవులలో పోల్చితే చాలామంది జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్న ఆదాయపు పన్ను కిందికి మాత్రం రావడం లేదు. అటు ధనికవర్గం, ఇటు పేదవర్గం ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందుతున్న మధ్యతరగతి వర్గం, ఉద్యోగ వర్గం మాత్రం పన్నులు కట్టే వారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనం పొందలేకపోతున్నారు. కొండని తవ్వి ఎలుకని పట్టినట్లుంది ఆదాయ పన్నుల్లో ప్రవేశపెట్టిన కొత్త, పాత ఆదాయపు పన్ను విధానాలు. ఎటు చూసినా కేంద్రం వేతన జీవుల నుంచి పిండాల్సినంత పిండడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లుంది. పాత ఆదాయపు పన్ను విధానంలో 5 శాతం నుంచి ఏకంగా 20 శాతానికి శ్లాబ్ పెంచడం విచిత్రంగా కనిపిస్తుంది. 5శాతం నుంచి 20శాతానికి శ్లాబు పెంచడంలోనే తెలుస్తుంది. ఆదాయపు పన్ను ద్వారానే సాధ్యమైనంత రాబట్టుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ఉన్నట్లు. కొత్త పన్ను విధానం ప్రకారం 5%, 10%, 15%, 20%, 30%గా ఉన్న శ్లాబులు ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారంగానేఉన్నాయి. కాని ఈ నూతన విధానంలో 1961 ఆదాయపు పన్ను చట్టం ద్వారా సమకూరిన అన్నిరకాల మినహాయంపులు రద్దు చేయబడ్డాయి. ఉదాహరణకు అండర్ సెక్షన్ 10, 10(13ఎ), 10(14)(1)అండర్ సెక్షన్ 16(11), 16(111)అండర్ సెక్షన్ 24(బి) కింద ఉన్న మినహాయింపులన్ని రద్దు కాబడ్డాయి. అంతేకాకుండా చాప్టర్ విఐఎ కింద ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జిఎల్‌ఐ, జీఐఎస్, చిల్డ్రన్ ట్యూషన్ ఫీ, రిపేమెంట్ ఆఫ్ హౌస్‌లో ప్రీమియం, ఎన్ఎస్‌సీ, ఎల్ఐసి, పిఎల్ఐ లాంటివి అన్ని రద్దు చేయబడ్డాయి. ఎనీ అదర్ డిడక్షన్ అండర్ సెక్షన్ 80సీ, సీసీడి(1బి) రద్దు చేయబడ్డాయి. అండర్ అదర్ ప్రొవిజన్ ఆఫ్‌చాప్టర్ విఐఎ కింద 80జీ, 80ఈ, 80డిడి, 80టిటిఏ లాంటి అన్ని రకాలైన మినహాయింపులు నూతన ఆదాయపు పన్నువిధానం ప్రకారం పూర్తిగా రద్దుకాబడ్డాయి. పాతకాల ఆదాయపు పన్నుల్లో శ్లాబులు 5% నుంచి వెంటనే 20%కి పెంచడం ఆదాయపు పన్నుసూత్రాలకు విరుద్ధం. ఎప్పుడైనా ఆదాయపు పన్ను శ్లాబుల పెరుగదల సాధారణంగానే ఉండాలి. 5%నుంచి మధ్యలో 10%, 15% శ్లాబులు తీసివేసి 20%కి పెంచడం ఆదాయపు పన్ను పేరుతో ఉద్యోగుల ముక్కుపిండి పన్ను వసూలు చేయడమే అవుతుంది. ఆర్థిక శాస్త్ర సూత్రాలప్రకారం అయినా, ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారం చెల్లించే సామర్థ్యాన్ని బట్టి పన్ను విధించాలి. అలా కాకుండా ఒక పరిధి దాటిన తర్వాత పెద్ద మొత్తంలో పన్ను విధించడం వేతన జీవులను పీడించడమే అవుతుంది. కార్పొరేట్లకు తగ్గించినట్లు మధ్యతరగతి వర్గానికి, వేతన జీవులకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచి, పన్ను శ్లాబులో మార్పుచేసి ఉంటే ఆ మేరకు కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగేది. గత పది సంవత్సరాల్లో ప్రత్యేక్ష పన్ను వసూళ్ల 6లక్షల కోట్లనుంచి 16 లక్షల కోట్లకు 160%పెరిగాయని, ఆదాయపు పన్ను కట్టే వారి సంఖ్య, శాతం రెండింతలైందనే కేంద్రం పెద్దలు, ఆదాయపు పన్ను పరిమితి, పన్ను శ్లాబులు పెంచకపోవడం వల్లనే ఆ మేరకు పన్నుకట్టే వారి సంఖ్య, శాతం పెరిగిందని ఎందుకు గుర్తించలేకపోతున్నారు. ఆదాయపు పన్నుపరిమితి పెంచకుండాపన్ను కట్టే వారి సంఖ్య పెరిగితే అభివృద్ధి ఎట్లా అవుతుంది. ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు పెరిగితేనే దేశంఅభివృద్ధి చెందుతుంది. •

# పగ, ప్రతీకారాన్ని తిరస్కరించండి..

## ట్రంప్‌పై విరుచుకుపడ్డ బైడెన్

**వాషింగ్టన్, మార్చి 8:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న డొనాల్డ్ ట్రంప్ దేశానికి చాలా ప్రమాదకరమని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. పగ, ప్రతీకారంతో బరిలోకి దిగుతున్న ఆయన్ను రాబోయే ఎన్నికల్లో తిరస్కరించాలని ఓటర్లకు పిలుపుని చ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి యేటా చేసే 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ వార్షిక సమావేశంలో అధ్యక్షుడు తమ ప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలు, భవిష్యత్తు కార్యాచరణను ప్రజల ముందు ఉంచుతారు. కానీ రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న బైడెన్ తాజాగా ఈ వేదికను తన అభ్యర్థిత్వాన్ని బలపర్చుకోవడం కోసం ఉపయోగించుకున్నారు. 'జీవితం నాకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించడం నేర్పింది. నిజాయతీ, మర్యాద, గౌరవం, సమా నత్వం అమెరికాను నిర్వచించిన ఈ



విలువలపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందరినీ గౌరవించాలి. అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. ద్వేషానికి ఎక్కడా తావివ్వొద్దు. కానీ ఇప్పుడు కొంత మంది పగ, ప్రతీకారంతో కూడిన అమెరికాను చూస్తున్నారు' అంటూ పరోక్షంగా ట్రంప్‌పై బైడెన్ విరుచుకుపడ్డారు. తయారీ, మౌలిక వసతుల రంగంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఔషధ ధరలను తగ్గించడం, కఠిన వలస విధానాల రూపకల్పనపై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా విజృంభిస్తుండడం, ఆర్థిక వృద్ధి క్షీణిస్తున్న సమయంలో 2021లో తాను అధికారంలోకి వచ్చానని బైడెన్ గుర్తు చేశారు. తన హయాంలో తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా భవిష్యత్తు మెరుగ్గా ఉండనుందని తెలిపారు. కానీ, ట్రంప్ అధికారంలోకి వస్తే మాత్రం అది పూర్తిగా దెబ్బతింటుందన్నారు. మరోవైపు కార్పొరేట్ పన్ను పెంపుపైనా బైడెన్ తన ప్రణాళికలను వివరించారు. అబార్షన్ హక్కులకు మద్దతు పలకడం విశేషం. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి మద్దతుని వ్వడంపై సొంత పార్టీ నుంచే బైడెన్ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. తాజా ప్రసంగంలో వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇరు పక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తు న్నామని ప్రకటించారు. గాజాకు మానవతా సాయం అందించడం కోసం ప్రత్యేకంగా ఓ నౌకాశ్రయాన్నే ఏర్పాటు చేశామని చెప్పారు. మరింత సాయాన్ని అందించేందుకుగానూ కాంగ్రెస్ మద్దతు కోసం చేస్తున్న ప్రయ త్నాలకు రిపబ్లికన్లు అడ్డు నిలుస్తున్నారని ఆరోపించారు. బైడెన్ వయసుపైనా తీవ్ర చర్చ జరుగుతున్న విషయం విదితమే. వయోభారం నేపథ్యంలో మరోసారి అధ్యక్ష పదవికి ఆయన అనర్హుడంటూ విమర్శలు వస్తున్నాయి. తాజా స్పీచ్‌లో వాటికీ బైడెన్ సమాధానం ఇచ్చారు. వయసు ముఖ్యంకాదని, విధానాలపైనే దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. మరో వైపు గాజాలో కాల్పుల విరమణను కోరుతూ అనేక మంది రోడ్లపై నిరసనలు చేపట్టారు. దీంతో బైడెన్ కాన్వా య్ మరో మార్గంలో కేపిటల్ హిల్‌కు చేరు కోవాల్సి వచ్చింది.

# పాఠశాలలపై బందిపోట్ల దాడి
# 280 మందికిపైగా చిన్నారుల కిడ్నాప్

**అబుజా, మార్చి 8:** నైజీరియాలోని పాఠశాలలపై సాయుధ మూకలు దాడి చేసి, భారీ సంఖ్యలో విద్యార్థులను అపహరించు కెళ్లారు. ఏకంగా 280మందికి పైగా చిన్నారులను కిడ్నాప్ చేసినట్లు అంచనా. కడునా రాష్ట్రంలోని చికున్ జిల్లాలలోని పాఠశాలల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. నైజీరియాలో ఇటువంటి ఘటనలు సాధారణమే అయినప్పటికీ.. ఇంతక భారీ సంఖ్యలో విద్యార్థులను కిడ్నాప్ చేయడం సంచలనం రేపుతోంది. కురిగా పాఠశాల ప్రాంగణంలోకి ముష్కరుల గుంపు ప్రవేశించింది. గాల్లోకి కాల్పులు జరుపుతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. పలువురు విద్యార్థులతోపాటు సిబ్బంది చాకచక్యంగా తప్పించుకున్నప్పటికీ ..ఓటీచర్‌తోపాటు దాదాపు 187 మంది అపహరించుకెళ్లారు. మరో ప్రైమరీ పాఠశాల నుంచి 125 మందికి కిడ్నాప్ చేయగా, వారిలో 25 మంది తప్పించు కున్నారు.

ఇలా మొత్తంగా 280మందికి పైగా చిన్నారులను ఎత్తుకెళ్లినట్లు అంచనా, దీనిని ధ్రువీకరించిన స్థానిక గవర్నర్.. విద్యార్థులంతా 8 నుంచి 15 ఏళ్ల వయసులోపు వారేనని పేర్కొన్నారు. వారిని కాపాడేందుకు సాయుధ బలగాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు

# 93 యేళ్ల వయసులో 'ఐదో' పెళ్లికి..

**వాషింగ్టన్, మార్చి :** ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ వ్యాపావేత్త రూపర్ట్ మర్డోక్ మళ్లీ వార్తల్లో నిలిచారు. 93 యేళ్ల వయసులో ఆయన ఐదోసారి పెళ్లికి సిద్ధమయ్యారు. మర్డోక్ ఇటీవలే తన ప్రియురాలు 67 యేళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఈయేడాది జూన్‌లో కాలిఫోర్నియాలోని మర్డోక్ ఎస్టేట్‌లో వీరి వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పుఇటకే ఆహ్వానాలు కూడా పంపించినట్లు తెలిసింది. ఈ బిలియనీర్‌కు ఇది ఐదో వివాహం కాగా, ఆరోసారి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. గతేడాది ఆన్ లెస్లీ స్మీత్‌తో ఎంగేజ్‌మెంట్ జరగ్గా, నెల వ్యవధిలోనే ఆ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత కొన్ని నెలలకు తన మాజీ భార్యల్లో ఒకరైన విన్‌డీ డెంగ్ ఇచ్చిన పార్టీలో మర్డోక్‌కు జుకోవా పరిచయమయ్యారు. అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్న వీరు, త్వరలోనే వివాహం చేసుకోనున్నారు. రష్యాకు చెందిన జుకోవా అమెరికాకు వలస వచ్చారు. గతంలో ఆమెకు మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో వివాహమైంది. వీరి కుమార్తె దాషా, రష్యన్ ఒలిగార్క్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. మర్డోక్ మొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్‌ను వివాహమాడారు. 1960ల్లో వీరి బంధం ముగిసిపోయింది. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్, చైనా



వ్యాపారవేత్త విన్‌డి డెంగ్, అమెరికా మోడల్ జెర్రీ హాల్‌తో విడాకులు తీసుకున్నారు. తన రెండో భార్య నుంచి విడిపోయిన సందర్భంలో ఆయన చెల్లించిన భరణం, అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలి చింది. ఆ సమయంలో ఆమెకు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తి ఇచ్చినట్లు తెలిసింది. 1950ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన మర్డోక్, న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ వార్తా పత్రికలను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరి కాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్ వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్స్‌ను కొనుగోలు చేశారు. 1996లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించారు. 2013లో న్యూస్ కార్ప్‌ను స్థాపించారు.

మర్డోక్ తన కెరీర్‌లో అనేక వివా దాలు ఎదుర్కొన్నాయి. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుం భకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేయాల్సి వచ్చింది. గతేడాది సెప్టెంబరులో తన వ్యాపార సామ్రాజ్యాన్ని కుమారులకు అప్పగించారు. ప్రస్తుతం తన సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

## రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, మార్చి 8:** ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు ప్రధాని నరేంద్రమోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన వెలువడడం విశేషం. ఈ సందర్భంగా పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ప్రధాని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో పాటు విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజసభకు నామినేట్ అవడం 'నారీశక్తి'కి బలమైన నిదర్శనం. దేశ నిర్మాణంలో మన మహిళల శక్తి సామర్థ్యాలను చాటిచెప్పడానికి చక్కటి ఉదాహరణ. ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలి' అని మోడీ ఆకాంక్షించారు. 73యేళ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు ఛైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచతమే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె, పలు అనాథాశ్రయాలను నెలకొల్పారు. గ్రామీణా భివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూ టర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2006లో కేంద్రం పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

# చైనా సరిహద్దుల్లో హై అలర్ట్..

## 10వేల మంది సైన్యాన్ని మొహరించిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 8:** చైనాతో సుదీర్ఘకాలం భారత్‌కు సరిహద్దు సమస్య కొనసాగుతోంది. ఈ క్రమంలోనే 2020 జూన్‌లో తూర్పు లడఖ్‌లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన భీకర సంఘర్షణతో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. దీంతో అప్పటి నుంచి భారత్ చైనా మధ్య సరిహద్దు ఘర్షణలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ ఘటనతో రెండు దేశాలు సరిహద్దుల్లో భారీగా సైన్యం, ఆయుధాల మోహరింపు, సైనిక చెక్‌పోస్టుల ఏర్పాటు, భారీగా నిర్మాణాలు చేపట్టడంతో పరిస్థితులు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలోనే గతంలో పశ్చిమ సరిహద్దుల్లో మోహరించిన 10 వేల మంది సైనికులతో కూడిన బృందాన్ని ఉత్తరాది రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో మోహరించనుంది. ఈ మేరకు భారత సైనిక ఉన్నతాధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ ఒక కథనాన్ని వెలువరించింది. ఇప్పటికే చైనా బోర్డర్‌లో 9 వేల మంది సైనికులు ఉండగా వారికి అదనంగా ఈ కొత్త 10వేల మందితో



కూడిన సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దుల్లో ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దును పంచుకుంటున్న 532 కిలోమీటర్ల పొడవునా వీరు గస్తీ చేయనున్నారు. అయితే దీనిపై స్పందించేందుకు భారత సైన్యం, రక్షణశాఖ నిరాకరించినట్లు బ్లూమ్ బర్గ్ వెల్లడించింది.

# జూనియర్ కమాండింగ్ ఆర్మీ అధికారి కిడ్నాప్



**ఇంఫాల్, మార్చి 8:** మణిపూర్‌లో విదులునిర్వర్తించే జూనియర్ కమిషన్డ్ ఆర్మీ అధికారిని గుర్తుతెలీని దుండగులు కిడ్నాప్‌చేసారు. తౌబాల్ జిల్లాలోనివసిస్తున్న జెసిఒను ఉదయం తొమ్మిది గంటలకు గుర్తుతెలీని దుండగులు వాహనంలో తరలించుకుపోయినట్లు తేలింది. ఇటీవలికాలంలో ఆర్మీ సిబ్బందిని కిడ్నాప్‌చేయడం పరిపాటిగా మారింది. వరుసగా నాలుగో సంఘటన చోటుచేసుకోవడంపై మణిపూర్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. జెసిఒ కోన్సామ్ ఖేడా సింగ్‌ను తాజాగా కిడ్నాప్‌చేసారు. సమాచారం తెలిసిన వెంటనే అన్ని భద్రతా ఏజెన్సీలు సమిష్టి ఆపరేషన్‌ను ప్రారంభించాయి. 102వ జాతీయ రహదారిపై అన్ని వాహనాలను తనిఖీచేస్తున్నారు. మేనెలనుంచి చూస్తే వరుసగా నాలుగో వ్యక్తిని కిడ్నాప్‌చేసినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. కొందరు చట్టవ్యతిరేక శక్తులే ఈ దురాగతానికి పాల్పడుతున్నట్లు తేలింది. గత ఏడాదిసెప్టెంబరులో అస్సాం రెజిమెంట్ సైనికుడు సెర్టో తంగ్‌థంగ్‌కామ్‌ను కిడ్నాప్‌చేసి చంపివేసారు. మణిపూర్‌లోని లేమాఖాంగ్‌వద్ద డిఎస్‌సిలో ఆయన్నే నియమించారు. ఇంఫాల్‌వెస్ట్‌లో ఉన్న ఆతని ఇంటికి శెలవుపై వచ్చిన ఆతడిని కిడ్నాప్‌చేసి చంపేసారు. రెండునెలల తర్వాత నలుగురు వ్యక్తుల్ని కిడ్నాప్‌చేసారు. సాయుధ దుండగులు ఎస్‌యువిలో ప్రయాణిస్తున్న నలుగురిని చుర్‌చందాపూర్ నుంచి లీమకాంగ్ వెళుతుండగా వారిని కిడ్నాప్ చేసి చంపివేసారు. వీరు నలుగురు కూడా సైనికుడి కుటుంబసభ్యులే. తీవ్రంగా గాయపడిన ఐదో వ్యక్తి సైనికుడి తండ్రి తప్పించుకోగలిగారు. తర్వాత ఆతడిని దిమాపూర్‌కు విమానంలో చికిత్సకోసం తరలించారు. సైనికుడి తల్లి మృతదేహాన్ని కూడా గుర్తించి లీమకాంగ్‌కు తరలించారు. ఆతర్వాతచుర్‌చందాపూర్‌కు అంత్యక్రియలకోసం అప్పగించారు. ఆతర్వాత కొన్నాళ్లకు అదనపు ఎస్‌పిని ఇంఫాల్‌లోనే గత ఫిబ్రవరి 27వ తేదీ కిడ్నాప్‌చేసారు. ఈకేసులో కిడ్నాపర్లు అరాంబాయ్ టెంగోల్(ఎటి)గా పోలీసులు గుర్తించారు. ఇందుకు నిరసనగా మణిపూర్‌పోలీస్ కమాండోలు ఆయుధాలను త్యజించి నిరసన తెలిపారు. ఇలాంటిసంఘటనలవల్లనే మణిపూర్‌లో మళ్లీ తిరిగి ప్రత్యే ఆయుధ శక్తుల అధికారాల చట్టాన్ని ప్రయోగించాల్సి ఉంటుందని హెచ్చరించింది. పోలీసులు ఇతర భద్రతా బలగాలు శాంతి స్థాపనకోసం రేయింబవళ్లు కృషిచేస్తున్నారని వారి విధులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించాయి.

# రూ.100 తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, మార్చి 8:** కేంద్రం దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. ముఖ్యంగా పేదవారికి ఇది గుడ్‌న్యూస్. కేంద్రం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. శుక్రవారం మహిళా దినోత్సవం రోజు కూడా కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాము మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. అందుకే వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు పేర్కొంది. మార్చి 7న జరిగిన కేబినెట్‌లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన సబ్సిడీని దాని లబ్ధిదారులకు మార్చి 2025 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరికి 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్‌పై 300 రూపాయల సబ్సిడీ కొనసాగుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఉజ్జల యోజన కింద పేద కుటుంబాలకు అందించే వంటగ్యాస్ సబ్సిడీని 14.2 కిలోల సిలిండర్‌కు కేంద్రం 2023 అక్టోబర్‌లో 300 రూపాయలకి పెంచిన విషయం విదితమే. అయితే ఒక సంవత్సరంలో 12 సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది. తాజాగా మిగతా వినియోగదారులకు కేంద్రం రూ.100 తగ్గించింది. అయితే తెలంగాణలో ఇప్పటికే రు.500లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు.ప్రస్తుతం గ్యాస్‌సిలిండర్ రూ.1000 ఉండగా, అందులో రూ.500 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.అయితే తాజాగా వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.900 తగ్గడంతో రాష్ట్రం ప్రభుత్వం రూ.500 సబ్సిడీ కొనసా గిస్తుందా..లేదా.. రూ.400చెల్లించి, మిగతా రూ.500 వినియోగదారులు చెల్లించేలా నిర్ణయం తీసుకుంటుందా చూడాలి. వంట గ్యాస్ సిలిండర్ తగ్గడం సామాన్యకు ఊరనిచ్చే అంశంగా చెప్పవచ్చు.

# బ్యాంకు ఖాతాల స్తంభన ఉత్తర్వులపై అప్పీలు కొట్టివేత

## కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో భారీ షాక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** బ్యాంకుఖాతాలను జప్తుచేయడం వాయిదా వేయాలని కోరిన కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తిని ఆదాయపు పన్నుశాఖ అప్పిలేట్‌ట్రిబ్యునల్ తిరస్కరించింది. ట్రిబ్యునల్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున వాదించిన న్యాయవాది వివేక్ ఠంకా ఉత్తర్వులను పదిరోజులపాటు అమలు నిలిపివేయాలని కోరారు. దీనితో తాము ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేయగలమని వివరించారు. గతనెల 16వ తేదీ కాంగ్రెస్ పార్టీతరపున ఆదాయపు పన్నుశాఖకు అప్పీలుచేసింది. ఐటిశాఖ 115 కోట్ల రూపాయలవరకూ ఉన్న పార్టీబ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. 210 కోట్లరూపాయల పన్నులు చెల్లించాలని, జరిమానాలరూపంలో భారీ మొత్తం బకాయిపడి ఉందని 2018-19 సంవత్సరానికి ఈ మొత్తం బకాయి ఉన్నట్లు వెల్లడించింది. కొన్ని రోజుల తర్వాత కాంగ్రెస్‌నేత అజయ్‌మాకెన్ మాట్లాడుతూ పార్టీకి చెందినమూడు బ్యాంకు ఖాతాలనుంచి ఐటిశాఖ 65 కోట్లు విత్‌డ్రాచేసిందని, తాము క్లెయిమ్‌లపై పిటిషన్ దాఖలుచేసినా కూడా ఐటిశాఖ ఏకపక్షంగా విత్‌డ్రాచేసిందని వాదించారు. ప్రతిపక్ష పార్టీల ఆర్థికవనరులనుసైతం దెబ్బతీసేందుకు బిజెపి కేంద్ర ఏజెన్సీలను



దుర్వినియోగంచేస్తోందని తెలిపారు. ఈ పన్ను డిమాండ్ రాజకీయ ప్రతీకారేచ్ఛలో భాగమేనని అజయ్‌మాకెన్ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదంతో పేట్రేగి పోతోందని ప్రధాన ప్రతిపక్షాన్ని ఎన్నికల ముందు నిర్వీర్యం చేయాలన్న కుట్రతోనే ఇలాచేస్తోందని వివరించారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కూడా ఆదాయపు పన్నుశాఖ వైఖరిపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యతిరేకంగా బిజెపి వసూలుచేస్తున్న సొమ్మును ఎన్నికల్లో ఖర్చుచేస్తోందని ఆరోపించారు. క్రౌడ్‌ఫండింగ్ ద్వారా తాము సేకరించిన సొమ్మును ఇపుడు ఐటి శాఖ సీల్ చేస్తోందని, అందువల్లనే ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు ఉండకపోవచ్చని ఖర్గే అన్నారు. బహుళపార్టీ వ్యవస్థను ఇకపై పరిరక్షించగలిగేది న్యాయవ్యవస్థ ఒక్కటేనని అన్నారు. ఈ నియం తృత్వంపైనా, ఏకపక్ష పోకడలపైనే నిరవధిక ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# నమాజ్‌లో ఉన్న పోలీసులను కాలితో తన్నిన పోలీస్

## విధులనుంచి సస్పెన్షన్, శాఖాపరమైన విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 8:** రద్దీగా ఉన్న రోడ్డుపక్కన శుక్రవారం నమాజ్ నిర్వహించుకుంటున్న ముస్లింలపై పోలీస్ అధికారి ఒకరు అనుచితంగా ప్రవర్తించినందుకుగాను సస్పెన్షన్ వేటుపడింది. అంతేకాకుండా శాఖాపరంగా క్రమశిక్షణ విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పోలీస్ అధికారి నమాజ్‌చేస్తున్న ముస్లింలను కాలితో తన్నుతుండటం, వారు వేసుకున్న చిన్నపాటి చాపలను కాలితో లాగిపడేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. 34 సెకన్లపాటు ఉన్న ఈ విడియో సోషల్ మీడియాలోవైరల్ కావడంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ఢిల్లీలోని ఇందర్‌లోక్‌ప్రాంతంలో మసీదు సమీపంలోని రోడ్డుపక్కనే కొందరు ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు నిర్వహించుకుంటున్నారు. రోడ్డుపక్కన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదంటూ వచ్చిన పోలీస్ అధికారి ఒక్కసారిగా అక్కడి మత ప్రతినిధులతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాకుండా మాటామాటా పెరగడంతో ప్రార్థనల్లో ఉన్న ముస్లింలను కూడా కాలితో తన్నడం కనిపించింది. ఇద్దరి వెనకనించి తోసివేయడం, మరొకరిని పీక పట్టుకున్న దృశ్యాలు వైరల్ కావడంతో ముస్లింలు



ఆగ్రహావేశాలతో తిరగబడ్డారు. ఈ విడియోవైరల్ అయిన వెంటనే పోలీస్‌పోస్టు ఇన్‌ఛార్జి అయిన ఆ అధికారిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు డిసిపినార్త్ ఎంకె మీనా వెల్లడించారు. అంతేకాకుండా శాఖాపరమైన విచారణకు ఆదేశించామన్నారు. కాగా ఘర్షణకు దౌర్జ న్యానికి దిగిన పోలీస్ అధికారిపైనా ప్రార్థనలు చేస్తున్న ముస్లింల వైపునుంచి తీవ్రప్రతిఘటన ఎదురయింది. తీవ్ర ఆగ్రహంతో నిరసనకారులు తక్షణ చర్యలు తీసుకోవాని రోడ్డును బ్లాక్ చేసారు. దీనితో శాతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు అదనపు బలగాలను మొహరింపచేసారు.

# విమానం గాల్లో ఉండగా ఊడిన టైరు..

**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికాలోని ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం గాల్లో ఉండగా దాని టైరు ఊడిపడింది. అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారిమళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. వివరాల్లోకి వెళితే, యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200 విమానం అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనక వైపున ల్యాండింగ్ గేర్‌లోని ఓ టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడింది. దీంతో వాహనం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గుర్తించిన పైలటర్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించి లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించేశారు. అది




సురక్షితంగా ల్యాండ్ అయిందని అందులోని ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి పంపించామని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయంలో విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ మోడల్‌ను డిజైన్ చేశారు. తాజా ఘట నపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికల బాండ్ల గడువుపై 11న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ,మార్చి 8:** ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు గడువు పొడిగించాలన్న ఎస్‌బీఐ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మార్చి 11న విచారణ జరపనుంది.సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై ఈ నెల11న విచారణ జరపనుంది. మరోవైపు, ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6లోపు ఈసీకి సమర్పించాలంటూ గత నెలలో సర్వోన్న న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైన ఎస్‌బీఐపై ఏడీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పైనా అదే రోజు వాదనలు విననుంది.దేశంలో ఎన్నికల బాండ్లను రద్దు చేయడంతోపాటు 2019 ఏప్రిల్ 12 నుంచి కొనుగోలు చేసిన బాండ్ల వివరాలను ఈ నెల 6వ తేదీ లోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎస్‌బిఐని ఆదేశిస్తూ ఫిబ్రవరి 15న సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే, మార్చి 13నాటికి ఎన్నికల బాండ్లు ఇచ్చినవారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాండ్ల వివరాలను వెల్లడించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలంటూ ఈ నెల 4న ఎస్‌బీఐ సుప్రీం కోర్టును అభ్యర్థించింది. దీనిపై తీవ్ర అభ్యంతరం తెలిపిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఎన్నికల బాండ్ల వివరాలు సమర్పించడంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించలేదని,వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ..సుప్రీం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు దాతల వివరాలు, విరాళాలు మొత్తాన్ని ప్రజలకు వెల్లడించకూడదనే ఉద్దేశంతోనే బ్యాంకు అధికారులు గడువు కోరుతున్నారని ఆరోపిస్తోంది.

# పెళ్లికి రెండు గంటలముందే జిమ్ ఓనర్ హత్య

**న్యూఢిల్లీ, మార్చి 8:** కొద్దిగంటల్లో పెళ్లిచేసుకోబోతున్న నవవరుడిని కన్న తండ్రే స్వయంగా కత్తితో పొడిచి హత్యచేసిన ఉదంతం దక్షిణ ఢిల్లీలో చోటుచేసుకుంది. జిమ్‌ఓనర్ గౌరవ్ సింఘాల్‌ను ఆతని తండ్రి రంగాలాల్ హత్యచేసినట్లు అరెస్టుచేసి పోలీసులు తెలిపారు. కొడుకు తనను పదేపదే కించపరచడం, అవమానకరంగా మాట్లాడుతుండటంతో సహించలేకపోయానని అందుకే ఆతడిని హత్యచేసినట్లు పోలీసులకు వివరించాడు. ఫిట్‌బాక్స్ జిమ్‌ను నడుపుతున్న గౌరవ్ ముఖంపైనా, ఛాతిలోను 15కుపైగా కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిఇలీఓలలోని దేవ్లి ఎక్స్‌టెన్షన్‌లోని తన ఇంట్లోనే ఈ ఘాతుకం జరిగినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. అందులోనూ మరికొద్దిగంటల్లోనే ఆతడు పెళ్లిచేసుకోబోతున్నాడు. సరిగ్గా ఈసమయంలో ఆతడిని కన్నతండ్రే హత్యచేయడం అందరినీవిస్తుపోయేలా చేసింది. అతిథులందరూ వచ్చి వివాహ ఊరేగింపుకోసం సిద్ధంగా ఉన్నారు. భారీ ఎత్తున సంగీతాన్ని కూడా ఏర్పాటుచేసారు. అయితే ఈవేడుకలకు ఎంతకూ గౌరవ్ రాకపోవడంతో అందరికీ అనుమానం వచ్చింది. అందరూ గాలింపుచేయగా ఆతని




మృతదేహం పార్కులో రక్తపు మడుగులో పడి ఉండగా గుర్తించారు. గురువారం ఉదయాన్నే ఆతడి మృతదేహం రాజుపార్క్‌లో తేలడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారని, అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారని డిసిపి అంకిత్‌చౌహాన్ తెలిపారు. హత్యజరిగిన తర్వాత ఆతడి తండ్రి కనిపించకుండా పోవడంతో అనుమానించి పోలీసులు గాలింపు చేపట్టారు.

# ఎలక్ట్రిక్ బైక్‌ట్యాక్సీలపై కర్ణాటక నిషేధం

**బెంగళూరు,మార్చి 8:** ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీలపై కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. ఇవి మహిళలకు సురక్షితంగా లేవని చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది.మహిళాదినోత్సవం రోజున కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీల నిర్వహణపై నిషేధం విధించింది. ఇవి మహిళలకు సరక్షితంగా లేకపోవడంతో పాటు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంగిస్తున్నట్లు తాము గుర్తించామని వెల్లడించింది. ఈ మేరకు 2021 నాటి ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీ స్కీమ్‌ను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని యాప్ ఆధారిత ప్రైవేటు సంస్థలు మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది.

ప్రయాణాలకు అనువు గాని ఈ ద్విచక్ర వాహనాలను ట్రాన్స్‌పోర్టు వాహనా లుగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఇక, ఈ స్కీమ్ వల్ల పన్నులు వసూలు చేయడం కూడా కష్టంగా మారింది.

# కేన్సర్‌బారినపడి బాలివుడ్ నటి డాల్లిసోహి కన్నుమూత



**ముంబయి, మార్చి 8:** చలనచిత్రనటి డాల్లి సోహి సర్వైకల్ కేన్సర్‌తోపోరాడుతూ తనువు చాలించింది. 48 ఏళ్ల సోహి సోదరి అమన్‌దీప్‌సోహి కూడా ముందురోజే చనిపోయింది. ఆమె జాండిస్ కారణంగా చనిపో యి నట్లు తేలింది. నెలరోజులుగా డాల్లీసోహి అస్వస్థతతో సత మ తం అవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె సోద రుడు మన్నుసోహి ఆమె మరణ వార్తను ధృవీకరించారు. తన ఇద్దరు సోదరీమణులు కేవలం గంటల తేడాతోనే తనను విడి చివెళ్లిపోయారని ఆయన ఉద్వేగభరితమయ్యారు. గత ఏడాదే కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపీ చేయించుకున్న ఫోటోను డాల్లి విడుదలచేసింది. తనపట్ల ప్రతి ఒక్కరూ చూపిస్తున్న ఆద రాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఝనక్, మేరీ ఆషికితుమ్‌సేహీ, ఖూబ్ లడీమర్దాని, ఝాన్సీకీ రాణివంటి వాటిలో తననటనాపటిమను ప్రదర్శించింది.

# బోటును తగలబెట్టిన మత్స్యకారులు

## జీవనోపాధి కోల్పోయే పైప్‌లైన్ తొలగించాలి - సమస్య పరిష్కరించే వరకూ పోరాటం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యు.కొత్తపల్లి, మార్చి 8, ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవనోపాధి కోల్పోయేలా అరబిందో ఫార్మా కంపెనీ సముద్రంలో నిర్మించిన కలుషిత వ్యర్థాల పైప్‌లైన్ వెంటనే తొలగించాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాప పేట తీర ప్రాంతం సమీపంలో అరబిందో ఫార్మా కంపెనీ వ్యర్థాలు సముద్రంలో కలిసేలా ఏర్పాటు చేసిన పైపులైను తక్షణమే తొలగించాలని కోనపాప పేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళన శుక్రవారం మూడో రోజుకు చేరింది. కాకినాడ - అద్దరిపేట బీచ్ రోడ్డులో కోన పాపపేట కూడలిలో కుటుంబాలతో సహా బైఠాయించారు. తీర ప్రాంత బీచ్ రోడ్‌లో బోటును తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకార సంఘం నాయకులు, పెద్దలు మాట్లాడుతూ పొన్నాడ గ్రామ మత్స్యకారుల ఆవేదన రాష్ట్రానికి తెలియాలని ఆవేదన వ్యక్తం చేశారు. తీర ప్రాంతంలో జీవనోపాధి కోల్పోయేలా పరిశ్రమలు ఏర్పాటు చేసి కలుషిత వ్యర్థాలు పైపు లైనుల ద్వారా సముద్రంలో విడుదల చేయడంతో మత్స్యకారులకు జీవనోపాధి లభించిందన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన పైప్‌లైన్ తొలగించే వరకు ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే ఉదృతం చేస్తామని హెచ్చరించారు. తమ బ్రతుకులకే నష్టం వాటిల్లేలా పరిశ్రమల యజమానులు, ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తే చావో రేవో తేల్చుకుంటామన్నారు. ఇతర వృత్తుల వారు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని, మత్స్యకారులను మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గత రెండు నెలలుగా తాము పోరాటం చేస్తున్న ఉన్నతాధికారులు న్యాయం చేస్తామని చెప్పి ఇప్పుడు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించుకునే విధంగా నిరసన వ్యక్తం చేస్తుంటే తమపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వ్యర్థాల పైప్‌లైన్ తొలగించే వరకూ అవసరమైతే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడుతామని మత్స్యకారులు తెలిపారు.



# వైభవంగా శివరాత్రి ఉత్సవాలు

## పర్వదినాన దుర్గమ్మ ఆలయంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకువస్తునుజు

**ఇంద్రకీలాద్రి, మార్చి 8, ప్రభాత'వార్త' :** దుర్గమ ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు శుక్రవారం నాడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆధ్మాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులు తెల్లవారుఝామునుండే పవిత్ర కృష్ణమ్మ జలాల్లో స్నానాలాచరించి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి బారులు తీరారు. ఈ సందర్భంగా వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. శివరాత్రి సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు త్రికాలాభిషేకాలను అర్చకస్వాములు వేదోక్తంగా నిర్వహించారు. రాత్రి 9.30 గంటలకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- ఆద్యాత్మిక కోలాహాలం:** దుర్గమ్మ ఆలయం, పరిసర ప్రాంతాలన్నీ ఆద్మాత్మిక కోలాహలం నెలకొంది. శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణంలో ఒక ప్రక్క కోలాట నృత్యాలు, వేదికలపై సంగీత గాన కచేరీలు, ఆధ్మాత్మిక ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో కోలాహలంగా మారింది.

**- దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు:** దుర్గమ్మను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు. అనంతరం వారు శ్రీ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సంపత్‌కుమార్, ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మకు నృత్య, గాన నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా మూషిక వాహన, ఆనంద తాండవం, దశావతారాలు, కొండలలో నెలకొన్న, జయ జనార్ధన, మహాదేవ శంబో, శివాష్టకం, శివలీలలు, అదివో అల్లదివో, భో శంభో అంటూ సాగిన కీర్తనలకు శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయంకు చెందిన శశిచందన, సాయిభార్గవి, లాస్య, శ్లోక, హాసిని, హరివాస్, సంధ్య, అనన్య, ఆశిక, ఉమా, పాండిత్య, హవినాష్, సహస్ర, హర్షిత, నిఖితలు ప్రదర్శించిన నృత్యరూపకములు భక్తులను అలరించాయి.

అలాగూ కృష్ణాజిల్లా కాటూరుకు చెందిన శ్రీ ఈశ్వరీ భక్తసమాజం సభ్యులు చేసిన సంకీర్తనా గానం శ్రోతలను భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. అనంతరం బృందం సభ్యులకు దేవస్థానం నుండి దుర్గమ్మ ప్రసాదం, దర్శనం ఏర్పాటు చేశారు.

# ధర్మకర్తల మండలి చైర్మన్‌గా తిరిగి అంజూరు తారక శ్రీనివాసులుకే అవకాశం

**శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులుకు దక్కింది.శుక్రవారం దేవాదాయశాఖ నుంచి ఉత్తర్వులు అందాయి.గతంలో కూడా 2022లో మార్చి 1న అంజూరు తారక శ్రీనివాసులుకు శివయ్య పరిపాలనా భాగ్యం దక్కింది. మళ్ళీ ప్రస్తుతం శివరాత్రి పర్వదినాన్నే అవకాశం లభించింది. శుక్రవారం జారి అయిన ఉత్తర్వుల్లో పాలకమండలి కాలపరిమితి ఏడాదిగా నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న బోర్డునే కొనసాగింపు అంటూ పేర్కొన్నారు. సభ్యులుగా 15 మంది స్వామి సన్నిధిలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద నిరాడంబరంగా ప్రమాణ స్వీకారం చేసారు. పాత సంప్రదాయాల్ని ఆచరిస్తూ అంజూరు తారక శ్రీనివాసులు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తి శ్రద్దలతో నిరాడంబరంగా శివయ్య సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసారు.అయితే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత ఆర్భాటంగా శాసనసభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో పర్యవేక్షణలో భారీ ఎత్తున అభినందన సభ నిర్వహించుటకు పార్టీ వర్గాలు సన్నాహాలు చేస్తున్నాయి.

# మహిళా రక్షణను పునరుద్ధరించేది టిడిపి - జనసేన ప్రభుత్వమే

## టిడిసి సీనియర్ నేత నన్నపనేని రాజకుమారి

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో కొరవడిన మహిళారక్షణను తిరిగి పునరుద్దరించేది టిడిపి-జనసేన ప్రభుత్వమే అని సీనియర్ నేత, రాష్ట్ర మహిళాకమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. ప్రతి మహిళ, ప్రతి యువతి కలను నిజం చేయటానికి చంద్రబాబు-పవన్‌కళ్యాణ్‌లు మహిళాదినోత్సవం సందర్భంగా 'కలలకు రెక్కలు' పేరుతో నూతన పథకాన్నిప్రకటించారని అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు.. ఈ పథకం కింద మహిళలు, యువతులు పొందే బ్యాంకు రుణానికి టిడిపి-జనసేన ప్రభుత్వం హామీదారుగా ఉంటుందన్నారు. కలలకు రెక్కలు పథకం రిజిస్ట్రేషన్ కోసం 92612 92612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని అన్నారు. లేదా కలలకు రెక్కలు. కామ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలని కోరారు.. చంద్రబాబు స్వతహాసే మహిళాపక్షపాతి అని, ఉమనమడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మహిళల రక్షణ, ఆర్థికస్వావలంబనకు ఆయన తీసుకున్న



నిర్ణయాలే అందుకు నిదర్శనమని తెలిపారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఆర్థికంగా శక్తివంతుల్ని చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. మహిళల రక్షణ కోసం షీటీమ్స్, స్త్రీలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడేవారిని శిక్షించటానికి ప్రత్యేకక న్యాయస్థానాలు ఏర్పాటు చేయించారని అన్నారు. సర్వీసు కమిషన్‌లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి, వారు ఐఎఎస్, ఐపిఎస్, గ్రూప్స్ ఉద్యోగాల్లో రాణించి ప్రజాసేవలో ఎదగేలా చేశారని రాజకుమారి పేర్కొన్నారు. ఆసరా, చేయూత పేరుతో నమ్మిన ఆడబిడ్డల్ని జగన్ నట్టేట ముంచాడని, అమ్మఒడి పథకం కింద అరకొర సాయం చేసిన తాగుబోతుల సంఖ్యను పెంచారన్నారు. చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి ప్రతి మహిళకు ఆదర్శమని,గృహిణిగా, తల్లిగా, వ్యాపారవేత్తగా, తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఎందరో బిడ్డలకు మరోతల్లిగా ఆమె పోషిస్తున్న బహుమఖ పాత్ర నిజంగా ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆమె ఒక గొప్ప సంఘసేవరాలు కూడా అని అన్నారు. అలాంటి ఆమెను ఈ ప్రభుత్వంలోని కొందరు రాక్షసులు తమ చర్యలతో అవమానించారని అన్నారు. నీతిలేని దుర్మార్గులు వేసిన నిందల్ని సహజంతో భరించి, రాష్ట్రం కోసం మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేసి మహాతల్లి భువనేశ్వరి అని అన్నారు.



మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి08,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంను మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకోని ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు మల్లన్న దర్శనార్ధమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఈఓ డి.పెద్దిరాజు,పేస్టివల్ ఆధికారి చంద్రశేఖర అజాద్,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం మంత్రి దంపతులు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి పెస్టివల్ ఆధికారి చంద్రశేఖర అజాద్,ఆలయ ఈఓ ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# చిలకలూరిపేట టిడిపి-జనసేన సభకు అద్దెబస్సులు ఇవ్వండి

## -ఎపిఎస్ ఆర్టీసీకి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నందున మార్చి 17న చిలకలూరిపేటలో ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నామని, ఉభయ రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలనుంచి ప్రజలు ఈసమావేశానికి హాజరుకానున్నారని ఎపిఎస్ ఆర్టీసీ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శుక్రవారం లేఖ రాశారు.. ప్రజలు సమావేశానికి హాజరై తిరిగి వారి గృహాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం అత్యవసరమని, వారి ప్రయాణ సౌకర్యాలు కల్పించే నిమిత్తం అద్దెబస్సులు ఇవ్వాలని టిడిపి కోరుతోందని లేఖలో పేర్కొన్నారు. అయితే గతంలో టిడిపి సమావేశాలకు అద్దెబస్సులు ఇవ్వాలని ఎన్నోమార్లు కోరినా ఇవ్వలేదని పేర్కొన్నారు. అధికార పార్టీ సమావేశాలకు మాత్రం ఆర్టీసీ బస్సులు పంఉతూ వివక్షాపూరితగా వ్యవహరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. అధికారి పార్టీకి మాత్రం అనుకూలంగా వ్యవహరించటం ప్రజాస్వామ్యంలో తగదని పేర్కొన్నారు. కావున ఆర్టీసీ వారు చిలకలూరిపేట సభకు అద్దెబస్సులు ఇవ్వాలని పార్టీ తరపున కోరతున్నామని అచ్చెన్నాయుడు లేఖలో పేర్కొన్నారు.

# జన సంద్రమైన ముక్త్యాల 'శ్రీభవానీ ముక్తేశ్వరక్షేత్రం'



భవానీ ముక్త్యేశ్వరస్వామి పుణ్య క్షేత్రంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

**జగ్గయ్యపేట, మార్చి 8, ప్రభాతవార్త :** పవిత్ర నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించటం, శివాలయాలను సందర్శించి స్వామివారిని కొలుచుకోవటంలో సుప్రసిద్ధమైన మహాశివరాత్రి పండుగ వేడుకలు, పోటెత్తిన భక్తజన సందోహంతో కళకళలాడాయి. హిందువులు పరమ పవిత్రంగా ఆరాధించే మహాశివరాత్రి పండుగకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని శైవక్షేత్రాలు భక్తజన సందోహంతో శుక్రవారం కిటకిటలాడాయి. జగ్గయ్యపేట మండలంలోని ముక్తా ్యల శ్రీభవానీ ముక్తే శ్వరస్వామి క్షేత్రం భక్తులతో పోటెక్కింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశేషజనవాహిని తెల్లవారుఝామునుండే తరలిరావటంతో ముక్తా ్యల గ్రామం భక్తజన సంద్రమైంది. పవిత్ర కృష్ణానదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని తరించారు. కృష్ణా, సూర్యాపేట, గుంటూరు మూడు జిల్లాల సంగమ కేంద్రం ముక్తా ్యల కావటంతో ఈజిల్లాల మారుమూల ప్రాంతాలనుండి కూడా భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, ఆర్‌టిసి ప్రత్యేక బస్సుల్లో క్షేత్రానికి భారీగా తరలి వచ్చారు. తెల్లవారు ఝామునుండే భక్తులకు స్వామివారి దర్శనం కలిగించారు. గ్రామీణప్రాంత ప్రజలు ఇంటిల్లపాది నదిలో స్నానాలు ఆచరించి చెన్నకేశవస్వామివారిని, భవానీ ముక్తేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పోలీసులు నదిలో స్నానఘట్టాలవద్ద గజ ఈతగాళ్ళను ఏర్పాటుచేశారు. నదీ ప్రాంతమంతా బురదమయం కావటంతో భక్తులు పుణ్యస్నానాలకు ఇబ్బందులు పడ్డారు. కొందరు పితృదేవులకు పిండప్రధానంచేశారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సర్కిల్ పోలీసు సిబ్బంది ప్రధాన పాత్రపోషించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో మల్లగుల్లాలుపడ్డారు. ముక్యా ్యల రహదారి వందలాది వాహనాలతో నిండిపోయింది. ముక్యా ్యల కృష్ణా నదిలో స్నానమాచరించిన వారు సమీపంలోని కోటిలింగ మహాశివ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. పంచముఖ అమృతలింగేశ్వరుని దర్శించుకుని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశరస్వామి దేవాలయం (మఠం శివాలయం)లో పంచామృతాభిషేకాలు, అన్నాభిషేక కార్యక్రమాలు ప్రారంభించారు. అలాగే శ్రీచంద్రమౌళీశ్వరాలయం (పెద్దశివాలయం), పాలేటి ఒడ్డునగల మఠం కాశీవిశ్వేశ్వరాలయం, బంగారుపేటలోని శ్రీయోగీశ్వరాలయం, ఎర్రయ్యగారి వీధిలోని శ్రీమార్కండేశ్వరాలయం,

సత్యనారాయణపురంలోని శ్రీక్షేమేశ్వరాలయం, శ్రీభమరాంబ సహితనాగలింగేశ్వరస్వామి ఆలయం, అగ్రహారం సమీపంలోని శ్రీఓంకారేశ్వరాలయంలలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఇందిరా దత్తు తరపున కెసిపి సిమెంట్స్ యాజమాన్యం భక్తులకు మంచినీరు, రుచికర ఫలహారం ఏర్పాటుచేశారు. వాసవీక్లబ్ నందనవనం, వాసవీక్లబ్ ఆనంద వనం ఆధ్వర్యంలో దివంగత ప్రముఖులు పెనుగొండ నాగేశ్వరరావు, బదరినారాయణ, మట్టపల్లి శాంతకుమారిల జ్ఞాపకార్ధం పట్టణంలోని ముక్తా ్యల బస్టాండ్ వద్ద యాత్రికులకు పులిహోర, దద్దోజనం, మిఠాయిలు,

మజ్జిన పంపిణీచేశారు. ఈసేవా కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖులు తుమ్మేపల్లి నరేంద్రరావు, చిన్నం సీతారామకృష్ణప్రసాదు, మద్దుల ఉమామహేశ్వరరావు, రాయపూడి శ్రీకాంత్, గోనుగుంట్ల ధనుంజయ, చిత్తలూరి శేఖర్, మణికంఠ పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం



పురవీధుల్లో ఇంద్రవిమానం, సప్పరంపై దర్శనం ఇస్తున్న స్వామిఅమ్మవార్లు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినాన విశిష్ట వాహనమైన ఇంద్రవిమానంపై శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరుడు భక్తజనానికి దర్శనం ఇచ్చారు. భక్తజనకోటిని అనుగ్రహిస్తూ ఇంద్రవిమానంపై సర్వేశ్వరుడు విహరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవతల రాజు ఇంద్రుడు సకలలోకానికి రక్షకుడైన పరమేశ్వరుని సేవకు వాహనుడుగా మారి ఇంద్రవిమానంలో సర్వలోకాలను విహరింపజేసినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి. ఇంద్రవిమానంపై మహాశివరాత్రి నాడు సర్వేశ్వరుని దర్శించుకుంటే కోటి జన్మల పుణ్యఫలమని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరున్ని అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు.శుక్రవారం ఉదయం స్వామిఅమ్మవార్లను అలంకారమండపంలో విశిష్ట అలంకారం చేసి మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య తీసుకువచ్చిస్వామివారిని ఇంద్రవిమానంపై, అమ్మవారిని సప్పరంపై కొలువుదీర్చి పట్టణపురవీధుల్లో అంగరంగ వైభవంగా గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మోక్ష ప్రధాత విశిష్టమైన ఇంద్రవిమానంపై విహరిస్తూ భక్తజనానికి తన కరుణాకటాక్షాలను అనుగ్రహించారు. ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వ రుని దర్శించుకుని తమ జన్మధన్యమైందని భక్తజనాలు కర్పూరహారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తజన శివనామస్మరణలతో నాలుగుమాడావీధులు మారుమ్రోగాయి. ఉత్సవం కోలాటాలు, చెక్కభజనలు, లంబాడీ నృత్యాలు, కేరళ పంచవాయిద్యాలు, బెంగుళూరు కళాకారుల డ్రమ్స్, గెరిగెనృత్యాలు, పెంటయ్యబ్యాండు మేళాలు, నవదుర్గావిన్యాసాలు అలరించాయి. ఉత్సవాన్ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుటుంబసమేతంగా స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వచ్చారు. అలాగే మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ నాగేశ్వరరావులు మోసుకుంటూ వచ్చి ఉత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం సాగింది.రక రకాల కళాకారుల బృందాల నృత్యాలతో ఉత్సవం ఆకట్టుకుంది.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ గెలుపే లక్ష్యం

## - ప్రచారం ప్రారంభించిన సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, మార్చి 8 ప్రభాతవార్త** మడకశిర మండల పరిధిలోని గోవిందపురం గ్రామ పంచాయితీలో శ్రీ కావేలమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేయించి తల్లి ఆశీర్వాదంతో మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ గెలుపే లక్ష్యంగా గోవిందపురం పంచాయితీలో ప్రచారం ప్రారంభించారు.



కాంగ్రెస్ పార్టీ తరపున గోవిందపురంలో ప్రచారం నిర్వహిస్తున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

సిడబూ ్ల్యసి మెంబర్ రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ నియోజకవర్గంలో పంచాయితీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్క కుటుంబం నుంచి తమ విలువైన ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజునాథ్, బిఎన్ నరసింహామూర్తి, ప్రభాకర్‌రెడ్డి, విశ్వనాథ్ తదితరులు కలిసి ప్రచారంలో ముందుకెళ్తున్నామన్నారు.

# విద్యుత్ వెలుగులతో మెరిసిన కోటప్ప కొండ

## తిరునాళ్లలో మురిపించిన విద్యుత్ ప్రభలు

**నరసరావుపేట (పల్నాడు జిల్లా), మార్చి 8 ప్రభాతవార్త :** దేశంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా వెలుగొందుతున్న త్రికోటేశ్వరుని ఆలయం , ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఆకర్షిస్తున్న కోటప్పకొండ శుక్రవారం జన సంద్రంగా మారింది. మహా శివరాత్రి పర్వదినాన కోటయ్య జాతర కన్నుల పండుగగా జరిగింది. చూసేందుకు రెండు కళ్ళు చాలవన్నట్లు రాత్రి జాగరణ, విద్యుత్ ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు పర్యాటకులను, భక్తులను అలరించాయి. తెలవార్లు సాగిన డ్యాన్స్‌లు, ఇతర ప్రదర్శనలు విశేషంగా కొండకు వచ్చిన వారిని అకట్టుకున్నాయి.

ప్రభల వెలుగులు త్రికోటేశ్వరస్వామి దేవాలయం కొండల ఆనందం పంచుతూ లక్షలాది మందికి సంతోషాలను అందించాయి. ఒక వైపు ఆధా ్యత్మిక కార్యక్ర మాలు మరో వైపు సామాన్యులను అలరిస్తూ సాగిన వివిధ కార్యక్రమాలు ఈ ఏడాది తిరునాళ్ళను విజయవంతం చేసాయి.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు మొత్తం మీద పూర్తి సంతృప్తిని కోటయ్య జాతర మంచి జ్ఞాపకంగా నిలిచిపోయింది.

# ఆడబిడ్డల కోసం 'కలలకు రెక్కలు' చంద్రబాబు

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు హామీ ఇచ్చిందే మహాశకినత పథకం అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. అందుకే ఈ పథకం కింద ప్రతిఇంటోచదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి రేడాది రూ.15వేలు చొప్పున ఆర్థికసాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్‌సిలెండర్లు చొప్పున అందిస్తామని తెలిపారు. అలాగే ఆర్థిక పరిస్థితులు అనుకూలించని కారణంగా మన ఆడబిడ్డలు ఇంటికే పరిమితం కాకూడదు అన్న ఆశయంతో, 'కలలకు రెక్కలు' అనే పథకాన్ని మన ప్రభుత్వం వచ్చాక అముల చేయబోతున్నాని తెలిపారు. ఇంటర్ విద్యను పూర్తిచేసుకున్న ఆడబిడ్డలు పైచదువులు చదివేందుకు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుదన్నారు.

# సీమ మీదుగా నేడు బెంగళూరుకు ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 8 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా ఈ నెల 9న శనివారం గుల్బర్గా నుంచి బెంగుళూరుకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నేడు గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 01111 ప్రారంభోత్సవ ప్రత్యేక రైలు గుల్బర్గా ను ంచి సాయంత్రం 5:10 గంటలకు బయల్దేరి, షాబాద్ 05:28/30, యాద్గిర్ 06:08/10, రాయచూరు 07:08/10, మంత్రాలయం 07:38/43, ఆధోని 08:20/22, గుంతకల్లు రాత్రి 09:40/45, అనంతపురం 10:45/48, ధర్మవరం 11:40/45, యలహంక 02:08/10, బెంగుళూరుకు ఆదివారం తెల్లవారు జామున 04:15 గంటలకు చేరుకుంటుంది.

# అనంతలో ఘనంగా మహాశివరాత్రి జాగరణ మహోత్సవం




**అనంతపురం, మార్చి 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం మహాశివరాత్రి జాగరణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సౌజన్యంతో హిందూ ధర్మప్రచార మండలి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకుడు పాదుకా వేణు ఏర్పాట్లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి శనివారం ఉదయం ఐదు గంటల వరకు జరిగిన ఈ ఉత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా దీపాలు పెట్టేందుకు పోటీ పడ్డారు.దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదే విధంగా అనంతపురం నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రముఖ శివాలయాల్లో జాగరణ మహోత్సవాలు పెద్ద ఎత్తున జరిగాయి. కొన్ని ఆలయాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.





గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మహిళా కార్యకర్తలను ఘనంగా సత్కరించి సన్మానించారు. (విశాఖపట్నం-ప్రభాతవార్త)

## పేదోళ్ళకి -పెత్తందారులకు జరిగే యుద్ధం

### జగనన్నదే అంతిమ విజయం : అవంతి



8లో

## హెచ్‌పీసీఎల్‌లో ప్రమాదం

### ఇద్దరు కార్మికులకు గాయాలు




12లో



## యలమంచిలిలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

### రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుంటున్న వైనం



8లో

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఆడారి ఆనంద్



విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

శివరాత్రి వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. శుక్రవారం 90వ వార్డు కాకానినగర్ లోని సీతీరామరాజు నగర్‌లోని వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను ఇన్చార్జి చుక్కా ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యం లో శివరాత్రి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన సతీమని చిన్ని సమేతంగా స్వామివారిని దర్శించుకుని ఆలయాల్లోల ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఈసందర్భంగా ఆయన స్వామి వారిని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం మిగతా 8లో



8లో

## టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 39వ మహా కుంభాభిషేకం

## అవును! చిరకాల ప్రత్యర్థులు కలిసారు..

### దాడి నివాసానికి వెళ్లిన కొణతాల -వైరల్‌గా మారిన అపురూప కలయిక



12లో

19వ వార్డు నుంచి 1200 మంది

## వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు

### వాసవానిపాలెం, జాలరీ ఎండాడ, శివగణేష్ నగర్, ప్రాంతాల నుండి తరలివచ్చిన స్థానికులు -పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ ఎంవివి



12లో

## అంబేద్కర్ కాళ్ళకి నమస్కారం పెట్టి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి







### రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి నర్సీపట్నం ఎస్‌సి సెల్ ఇంచార్జి పుచ్చా విజయకుమార్

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

బాబా సాహెబ్ అంబేద్కర్ చనిపోయిన సంవత్సరాన్ని తప్పుగా శిలాఫలకంపై వేసి దళితుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమెదు చేయాలని డిమాండ్ చేసిన రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి నర్సీపట్నం ఎస్‌సి సెల్ ఇంచార్జి పుచ్చా విజయ కుమార్ నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ఎస్ సి సెల్ ఇంచార్జి పుచ్చా విజయ కుమార్ దళిత సంఘం నాయకులతోటి ఫిర్యాదు చేశారు. 24న రోడ్డు ప్రారంభోత్సవంలో భాగంగా దేశనాయ కుల శిలాఫలకాలు మిగతా 8లో

## నేడు నూకతాత సంబరానికి ఏర్పాట్లు పూర్తి

### తరలి వస్తున్న భక్తులు - ఏర్పాట్లు పైన సిఐ అంబటి పరిశీలన




12లో

## శివనామస్మరణతో కిటకిటలాడిన శివాలయాలు



8లో

## ఎస్సై వేషంలో నిరుద్యోగులకు టోకరా



12లో

### పోలీసు స్టేషన్ ఎదుట గొంతు కోసుకున్న వ్యక్తి

12లో

## టిఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 39వ మహాకుంభాభిషేకం

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

టీఎస్సార్ ఆధ్వర్యంలో వైభవంగా 39వ మహా కుంభాభిషేకంలోకకళ్యాణార్థం విశాఖ రామకృష్ణ బీచ్ వద్ద 39వ మహా కుంభాభిషేకం కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం 9గంటలకు శారదాపీఠం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్రసరస్వతి మహాస్వామి, టి సుబ్బరామిరెడ్డి కలిసి కుంభాభిషేకాన్ని ఘనంగా ప్రారంభించారు. అంతకు ముందు వీరభద్రస్వామి పూజ జరిగింది. మహాకుంభాభిషేకానికి విచ్చేసిన భక్తులచే స్వయంగా పవిత్ర జలాలు పళ్ళరసాలతో టిఎస్సార్ అభిషేకం చేయించారు భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్ళు, పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వామివారి కళ్యాణం హోమం జరిగింది. ఈకార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## అంబేద్కర్ కాళ్ళకి నమస్కారం పెట్టి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

7వ పేజీ తరువాయి..

ఆవిష్కరించారు ఈసందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన తేదీని తప్పుగా శిలాఫలకంపై ముద్రించడం దళితులపై చిన్న చూపేనని ఆయన అన్నారు. అంబేద్కర్‌ను స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు ముందు అవమానించారు. రాజ్యాంగంతో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్‌కి సంబంధించిన జీవిత చరిత్రను సమాజానికి తప్పుడుగా చూపించకూడదు అని అలా చేయడం మన దేశ గౌరవాన్ని రాజ్యాంగాన్ని అవమానించినట్లే అని విగ్రహం మీద సరైన సమాచారం పెట్టకపోగా అంబేద్కర్ధను అవమానించి కళ్లకు కనిపించే నిజాన్ని కప్పి గ్రాఫిక్స్ అని చెప్పి మరింతగా అవమానించారు. అలా ముద్రించడానికి కారకులైన వారిపై అదేవిధంగా నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే గణేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో నర్సీపట్నం దళిత నాయకుల నేతలు, నాగేశ్వరరావు, మద్రా అప్పలరాజు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు

యలమంచిలి, మార్చి 8, ప్రభాతవార్త

ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండే యలమంచిలిని రమణమూర్తి రాజు రాజకీయ రంగ ప్రవేశం చేసిన తర్వాత కంచుకోటని బద్దలు కొట్టి తనదైన శైలిలో మార్క్ నిరూపించుకున్నారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ కంచుకోట రాజకీయ ప్రత్యర్థులపై విజయం సాధించి యువి రమణమూర్తి రాజు ఒక మార్పు రాజకీయాన్ని నిరూపించారు. అప్పటి నుంచి యువి రమణమూర్తి రాజు ఎన్నికల్లో నిలిచి ఉంటే అవత పార్టీ వారు పరాజయం తప్పడం లేదు ప్రస్తుతం యలమంచిలి నియోజకవర్గ రాజకీయబహు ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న యువి రమణమూర్తి రాజు తిరిగి వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఒక పక్కన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలయికలో ఎవరు పోటీల్లో ఉంటారన్నది ఇంకా నిర్ణయించుకోలేదు. ఒక వేళ ఎవరు పోటీలోకి వచ్చినా యువి రమణ మూర్తి రాజు ముందు ఎదుర్కోవడం కష్టమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా యువి రమణమూర్తి రాజు యకలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో రాజకీయ పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. యలమంచిలి మండలం రాంబిల్లి మండలం అచ్యుతాపురం మండలం మునగపాక మండలంలో ఇప్పటికే మంచి పట్టు సాధించారు. యలమంచిలి పట్టణం మండలంలోని ఎదురులేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు నియోజకవర్గంలోని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా ఆయన చర్యలు ఉంటామని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదైమైనా యువి రమణమూర్తి రాజుపై పోటీ చేయడం అంత ఆశామాషీ కాదని అంటున్నారు. ఒక పక్క తెలుగుదేశం పార్టీ నుంచి ప్రగడ నాగేశ్వరరావు జనసేన పార్టీ నుంచి సుందరపు విజయ్ కుమార్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ముందు పోటీకి నిలబడగలరా అన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి యువి రమణమూర్తి రాజు తెలుగుదేశం పార్టీ నుంచి పంచకర్త రమేష్ బాబు జనసేన పార్టీ నుంచి సుందర విజయకుమార్ పోటీ పడగా ప్రధాన పోటీ యూవి రమణ మూర్తి రాజు పంచకర్త రమేష్ బాబు వీరిద్దరి మధ్యనే జరిగింది చివరకు ఎమ్మెల్యేగా యువి రమణమూర్తి రాజు గెలుపొందారు. మరి ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో యువి రమణమూర్తి రాజుకు పోటీగా ప్రత్యర్థి ఎవరు నిలబడతారు. అనేది ఇంకా తేల లేదు. కానీ యువి రమణమూర్తి రాజు మాత్రం నియోజకవర్గంలోని తన ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు సంక్షేమ అభివృద్ధి పథకాలు పట్ల ప్రజలకు పూర్తి స్థాయిలో వివరిస్తున్నారు. మరి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనేది వేచి చూడాలి.

## శివుని ఆలయాలను సందర్శించిన ఎంపీ ఎంవివి

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



విశాఖలో తూర్పు నియోజకవర్గం పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది శైవక్షేత్రా లన్నీ శివరాత్రి శోభతో కాంతులీనాయి మహాశివ రాత్రి పర్వదిన వేడుకలను శుక్రవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జాము నుంచే శైవక్షేత్రాలన్నీ భక్తులతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. శైవక్షేత్రాలన్నీ భక్తులతో పోటెత్తాయి ఆకాశీక ప్రియుడైన చిదానందరూపుడికి రకరకాల ద్రవ్యాలతో అభిషేకాలు పూజలు చేశారు. తమ జీవితాల్లో కష్టాలు లేకుండా సుఖ సంతోషాలు ఉండేలా చూడమని వేడుకున్నారు. శివుడి దర్శనం ప్రత్యేక పూజలకోసం స్థానిక జీవీఎంసీ 18, 19 వార్డుల్లో ఉన్న అప్పుగర్ పెదజాలరి పేట ప్రాంతాల్లో శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారిని ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ శైవక్షేత్రాలకు విచ్చేసి పరమశివుడికి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచంద్ర, 19వ వార్డు ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్, వార్డు నాయకులు అధ్యక్షుడు వాడమొదుల గణేష్, సూరాడ ఎల్లాజి, సూరాడ ఈశ్వర్, బెహ్రా వసంత గ్రామపెద్దలు కన్వీనర్లు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారవేత్తలకు సాధికారత కల్పించేందుకు హర్ స్టోర్

### తన నిబద్ధతను విస్తరించిన బ్రిటానియా మేరీ గోల్డ్

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

భారతదేశంలో ప్రముఖ బిస్కెట్ బ్రాండ్ లలో ఒకటైన బ్రిటానియా మేరీ గోల్డ్ నేగు మహిళా వ్యాపారవేత్తలకోసం ప్రత్యేకమైన డిజిటల్ ఎకోసిస్టమ్ హర్‌స్టోర్‌ను ప్రారంభించింది. మహిళా వ్యాపారవేత్తలకు వారి ప్రయాణంలో నిరంతర మద్దతును అందించే ఒకవేదికగా రూపొందించారు. అందుబాటులోకి తీసుకువచ్చిన హర్‌స్టోర్ ఉత్పత్తులను సేవలు రెండింటిని అందించే ప్రత్యేకమైన అన్ని మహిళలకే ప్రత్యేకమైన మార్కెట్‌ప్లేస్ ను ప్రారంభించింది తన నిబద్దను చాటిచెప్పే ప్రయత్నం చేసింది. డైనమిక్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన నైపుణ్యాలు జ్ఞానంతో సన్నద్ధం చేయడానికి తగిన శిక్షణకు సమగ్ర సూట్ ను వర్క్‌షాప్‌లు అప్‌స్కిల్లింగ్ వీడియోలను ప్లాట్‌ఫారమ్ ద్వారా అందుబాటులోకి తీసుకురానుంది. బ్రిటానియా ఇండస్ట్రీస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అమిత్ దోషి మాట్లాడుతూ బ్రిటానియా మేరీ గోల్డ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు తిరుగులేని మద్దతు ఉంది ముల్లెన్‌లోవ్ లింటాస్ గ్రూప్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఎపీసీ, ముల్లెన్‌లోవ్ గ్లోబల్ గ్రూప్ సీఈఓ సుబ్రమణ్యేశ్వర మాట్లాడుతూ బ్రిటానియా మేరీ గోల్డ్ దాని వినియోగదారులతో బలమైన భావోద్వేగ ప్రతిధ్వనిని కలిగి ఉంది.

## శివనామస్మరణతో కిటకిటలాడిన శివాలయాలు

జగదాంబ, మార్చి 8, ప్రభాతవార్త

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీనిలో ప్రధానంగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోగల శివాలయం, దసపల్లా హోటల్ పక్కనగల శివాలయం, ప్రేమసమాజం రోడ్డులోగల శివాలయం, ఇసుకతోటలోగల శివాలయం తదితర శివాలయాల్లో ఉదయం ఐదు గంటల నుంచి భక్తులు పూజాసామాగ్రితో తలంటుకుని భక్తిశ్రద్ధలతో శివుడికి పూజలు నిర్వహించారు. శివాలయాల్లోని పూజారులు వేద మంత్రాలతో శివభక్తులకు ఆశీర్వచనాలు పలికి దీవించారు. రాత్రంతా ఉపవాసాలు చేయడానికి భక్తులు సిద్ధమయ్యారు.



ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరుసగా 4వ ఏడాది వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడలో హెలిప్యాడ్‌వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి,యలమంచిలి నియోజ కవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాథం (విశాఖపట్నం- ప్రభాతవార్త)

## పేదోళ్ళకి-పెత్తందారులకు జరిగే యుద్ధం.. జగనన్నదే అంతిమ విజయం ..

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న జగనన్న కోలనీలు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలుపంపిణీ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టిశ్రీనివాసరావు ముఖ్యఅతిధిగాను, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను ఆధ్వర్యంలో జివిఎంసి మధురవాడ జోన్ 7వ వార్డు (నగరప్పాలెం)లో ఘనంగా నిర్వహించారు. -ఇల్లుపట్టా పంపిణీతోపాటు ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ పనులు ప్రక్రియ అలాగే పెండింగ్లో ఉన్న స్థలాల ప్రక్రియ వేగవంతంచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసారు. 7వ వార్డులో 3,400 మంది లబ్దిదారులకు అవంతి చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ ఇల్లుపట్టాలు పంపిణీ చేసారు.మిగతా వారికి త్వరతితగతిన ఇవ్వడం జరుగుతందని అవంతి తెలిపారు. సమాజంలో ప్రతి మనిషికి కనీసం కావాల్సింది కూడు,గూడు, విద్య,వైద్యం కూడా అనేది సంక్షేమంద్వారా, విద్య అనేది నాడునేడు ద్వారా, వైద్యం అనేది ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ద్వారా నెరవేర్చిన జగనన్న గూడు అనేది జగనన్న కోలనీలు నిర్మాణం ద్వారా చేసి ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిన గొప్ప మనసున్న నాయకుడుగా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం మెచ్చుకునేలా జగనన్న నిలిచారన్నారు. జగనన్న ఊళ్ళకు ఊళ్లు నిర్మించి అందిస్తున్నారని కొనియాడారు. పట్టణాల్లో కూలి పనులు, ప్రైవేట్‌పనులు చేసుకుని అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న వారికి జగనన్న ఇల్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వంలో 3 సెంట్లు భూమిలో ఇల్లు నిర్మాణం చేపడతామని చెప్పి గెలిచాక ఇచ్చిన మాటకు కట్టుబడకుండా హామీలను తుంగలో తొక్కడంతోపాటు జగనన్న ఉచిత గృహం పేదవాడికి నిర్మించి ఇస్తే ప్రజల్లో జగనన్నకు ఎక్కడ మంచి పేరు వస్తాదని ప్రతిపక్ష నాయకులు సెంటున్నర భూమి మీద సవాలను కప్పుకోవడానికి పనికిరాదని నీచపు మాటలు ప్రజలను చిన్నచూపు చూసేలా మాటలాడడం మంచిదకిన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటి వరకు 31 లక్షలు ఇల్లులు మంజూరు చేసామని, దేశ, రాష్ట్ర చరిత్రలో ఇన్ని ఇల్లు స్థలాలు ఇచ్చి ప్రతీ పేదవాడిసొంతింటికల నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు.గత ప్రభుత్వాలు పాలనలో పేదవాడి సోంతంటి కల సాకారం కాక ఇబ్బందులు పడటం జరిగింది. అని రిజిస్ట్రేసన్‌తో సహా ఇళ్ళు పట్టాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్ల స్థలాలు ఇవ్వాలని లేకపోతే దానికి అనుగుణంగా చేసి వారి కలలను నెరవేర్చే భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కనుక ప్రభుత్వ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు నాయకులు త్వరితగతిన జగనన్న ఆకాంక్ష అయిన ప్రతీ పేదడాడి సొంతింటికళ నెరవేర్చాలని కోలనీలలో కావలసిన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలని ప్రజాసమస్యలు పరిష్కారం చేసే విషయంలో ఎలాంటి అలసత్వం చూపినా సహించేది లేదని నాయకులు కూడా మీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. మనమంతా ప్రజలకు మంచి పాలన అందించడానికినిర్ణయించబడ్డామని ముత్తం శెట్టి శ్రీనివాస్ అన్నారు. మా సొంతింటి కళ నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అవంతికి హర్షం వ్యక్తంచేస్తు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రెవెన్యూశాఖ అధికారులు 7వ వార్డు వైసిపిశ్రేణులు పాల్గొన్నారు. ఆయా పదవుల్లో ఉన్నవారు, సచివాలయం కన్వీనర్‌లు, గృహసారధులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయం..

### 50వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు-ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డులో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో 1కోటి 6లక్షల 51వేలు రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. మురళీనగర్ హరిత పార్కులో 18లక్షల 90వేలు రూపాయల వ్యయంతో ఏర్పాటు ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్ విస్తరణ పనులు ప్రారంభోత్సవం మురళీనగర్ భాస్కర్ గార్డెన్స్ 18లక్షల 76వేలు రూపాయలు వ్యయంతో బిటి రోడ్లు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. మాధవధారలలో 19లక్షల 85వేలు రూపాయల వ్యయంతో ప్రధాన కాలువ రక్షణ గోడ నిరామ్మణం బోటమ్ కాంక్రిటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గత ప్రభుత్వా హయాంలో ముఖ్యమంత్రి సహకారంతో ఒక విశాఖ ఉత్తర నియోజకవర్గంలోనే 435 కోట్లు రూపాయలు వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. ఈ విషయమే ఎక్కడికి చర్చకు పిలిచిన తాను చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాని ఛాలెంజ్ చేశారు. ఈకార్యక్రమంలో పేడాడ రమణికుమారి భరణికాన రామారావు, బగాతి విజయ్ పప్పల సునీత, యం లక్ష్మీ, కృష్ణారావు, మాస్టర్ అమర్‌రెడ్డి, ఏవిఎన్ రాజు, నారాయణ, స్వామి రఘు సాని, సరస, సమతి, ప్రసన్నరెడ్డి వాలంటీర్లు, సిచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డ నరసింహనగర్లో 10లక్షల 80వేలురూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, కృష్ణారావు, మాస్టర్, అమర్‌రెడ్డి, రాజాం రాజు, పైడి ప్రతాప్ తిరుమల రావు దమయంతి లక్ష్మణ్‌రావు ధర్మావతి, పొన్నాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డిని కలిసిన కాపునేత...గుండుపల్లి సతీష్

### పార్టీ కోసం పనిచేయండి..-జగన్మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తారు...-ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

పార్టీకోసం పనిచేసిన 2024లోకూడా ఎవరయితే కష్టపడి పని చేసి విజయం కోసం కృషి చేస్తారో వారందరికీ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తారని రాజ్య సభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం కాపునేత సీనియర్ వైసీపీ నాయకులు గుండుపల్లి సతీష్ సుబ్బారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో పార్టీ కోసం వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకావాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఆదిశగా కృషిచేయాలని తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని, ఆ దిశగా కృషి చేయాలని ఆదేశించారని సతీష్ తెలిపారు. రాజకీయాలలో కాపు సీనయర్ నేతగా ఉంటూ పలు సంక్షేమ కారర్యక్రమాలను చేసి స్వచ్ఛంగా పైకి వొచ్చిన గుండుపల్లి సతీష్, రావడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వాసవానిపాలెం జాలారి ఎండలో పర్యటించి పేర్ల దాసితల్లి రాజు ఇంట్లో సహపంక్తి భోజనం

### ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు వాసవానిపాలెం జాలరి ఎండడా శుక్రవారం విశాఖ ఎంపీ తూర్పు నియో జకవర్గం సమన్వ యకర్త ఎంవివిస త్యనారాయణ పర్యటిం చారు. వార్డుల్లో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఈక్రమంలో గడపగడ పకు వెళ్లి వారి సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా వెను వెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఎంవివి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం పేర్ల దాసితల్లి, రాజు ఇంట్లో సహపంక్తి భోజనం చేసి వారి కుటుంబ యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 19వ వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మిదాస్ వాడమోదుల గణేష్ బెహ్రావసంత, గ్రామపెద్దలు కన్వీనర్లు, మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఆడారి ఆనంద్

7వ పేజీ తరువాయి..

ఎల్లపు వెంకేటేశ్వరరావు, శ్రీనివాస రాజు, రామకృష్ణ ఆలయాల కమిటీసభ్యులు వార్డు అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు అనుబంధ సంఘ డైరెక్టర్లు క్లస్టర్ యువజన విభాగం అధ్యక్షులు సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలను సత్కరించిన ప్రగడ నాగేశ్వరరావు, కర్రి సాయికృష్ణ, పెంటకోట విజయ్

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా యలమంచిలి టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీలు మహిళల కోసం ప్రత్యేకంగా కలలకు రెక్కలు అనే పేరుతో సరికొత్త పథకాన్ని తీసుకువచ్చారని ఏపీలో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బు కొరతతో ఇంటికి పరిమితం కాకూడదని ఆలోచనతో ఈ పథకం తీసుకొచ్చారని మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గదర్శకాలు అందించడం తోపాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రతి మహిళ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరఖాస్తు చేసుకునేందుకు అర్హురాలని టీడీపీ ప్రభుత్వం హయాంలో మహిళలకు ఎంతో ప్రభు త్వ హయాంలో మహిళ లకు ఎంతో సము చితమైన స్థానం కల్పించారని వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై దారుణాలు అత్యాచా రాలు జరుగుతున్నాయని ఏపీ లో మహిళా లోకం అంతా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జెడ్పీటీసీ సభ్యు రాలు సుకల రమణమ్మ రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ,మహిళా అధికార ప్రతినిధి ఆడారిజానకి, పోతల రమణమ్మ, రమాదేవి, వరలక్ష్మి, రేబాక మాలతి, పెంటకోట స్వాతి, రాంబిల్లి మండల మహిళా అధ్యక్షురాలు దేవి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దాడి ముసిలి నాయుడు యువత అధ్యక్షుడు దాడి శివ, తెలుగు మహిళ సభ్యులు మహాశక్తి కమిటీ సభ్యులు టీడీపీ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## జీవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీధర్‌ను సత్కరించిన వైసిపి నేత చిక్కాల



పాయకరావుపేట, మార్చి 8, ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటి మేయర్ జియ్యని శ్రీధర్‌ను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామివారి ఆలయ మర్యాదలతో కండువా కప్పి ఘనంగా సత్కరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని గోపాల పట్నం పంచాయతీ శ్రీ సీతమ్మ వారి కొండ వద్ద కొలువైన శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారిని శుక్రవారం ఆయన దర్శించుకున్నారు. ఆలయ అర్చక బృందం శ్రీ స్వామివారిని దర్శించుకోవడానికి ఇక్కడకు విచ్చేసిన డిప్యూటీ మేయర్ శ్రీధర్‌ను ఆలయ మర్యాదలతో ఆ మహా శివుని సన్నిధిలోకి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆ తర్వాత డిప్యూటీ మేయర్ శ్రీధర్‌కు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంతం నరేష్ సహా ఆ పార్టీ నాయకులు నీలపు బాలకృష్ణ రెడ్డి, యజ్జల సత్యనారాయణ, పల్లెల వెంకట్ శివాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త



పాడేరు శాసన సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణుల సమక్షంలో జన్మదిన కేకును కట్ చేసి బర్త్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. సామాజిక మాధ్యమాల ద్వారానూ నేరుగానూ భాగ్యలక్ష్మిని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనపై ప్రేమ, అభిమానం, ఆప్యాయతలు చూపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వైఎస్‌ఆర్సిపి శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు వారి ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు ఎల్లప్పుడూ తనపై ఉంచాలని ఆకాంక్షించారు.

### మహిళలను పాలకులను చేసింది జగనే....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి క్యాంపు కార్యాలయంలో ఉమెన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. సమాజంలో సగమైన మహిళలను పాలనలో కూడా సగం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మహిళల ఆర్థిక పురోభివృద్ధే సమాజ ప్రగతికి పునాది అని నమ్మిన జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అన్నీ వారి పేరుని అమలు చేయడం వెనుక వారిని పురోభివృద్ధి దిశగా అడుగుల వేయించడమే అన్నారు. మహిళా రక్షణ కోసం ప్రత్యేకంగా దిశ చట్టం చేసి వారికి అండగా నిలిచిన వ్యక్తి జగన్ అన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు పునాదులు వేసిన పార్టీ వైఎస్ ఆర్సిపి అన్నారు. నిరంతరం మహిళా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాలనను సాగిస్తున్నారన్నారు. వంటగదికే పరిమితమైన అబలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అవకాశాలు ఇచ్చి అందలమెక్కించిన నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ మహిళ నోట విన్నా జగనన్న మాటే తప్ప మరేమీ వినిపించడం లేదన్నారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కి అత్యంత అండగా నిలిచేది మహిళా లోకమేనని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంఎంపీ కొరాబు అనూష దేవి, జి.కే ఎంపీపీ బొయిన కుమారి, చింతపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎంపిటిసిలు జయలక్ష్మీ, దారాలక్ష్మి పద్మ, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి, కీముడు వెంకటరత్నం, పాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నర్సింగరావు శుక్రవారం ముంచంగిపుట్టు మండలం పెదగూడ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు చేసినట్లుగా తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు వైఎస్‌ఆర్సిపి పైనా జగన్మోహన్ రెడ్డి పైనా ఉండాలని కోరుకున్నట్లుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు.



## మత్స్యగుండాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ విజయసునీత

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్య గుండాన్ని జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భగుడిలో కలెక్టర్ ప్రత్యేక అభిషేకాలకు నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవని పురస్కరించుకొని పాడేరులో గిరిజన భవన్‌లో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషరాణికి సాధారణ స్వాగతం పలికి పుష్ప గుచ్చి అందజేసి దుసాల్వా కప్పి ఘన సన్మానం చేశారు. అనంతరం ఆమె చేత కేక్ కట్ చేయించారు. సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల ఆధ్వర్యంలో జరపడం చాలా సంతోషదాయకమన్నారు. ఎప్పుడు మీకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా చెయ్యడానికి సిద్దమే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం అధ్యక్షులు సూర్యారావు, సిహెచ్ వి రమణ,ప్రధాన కార్యదర్శి జె. రమణ, కోశాధికారి టి. సునీల్ కుమార్,కోర్ కమిటీ జోషి, సభ్యులు రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీచ్‌రోడ్డులో కుంభాభిషేకం

మహాకుంభాభిషేకంలో పాల్గొన్న అతిరథ మహారథులు









## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలి

**మంత్రి శ్యామ్‌ప్రసాద్**

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలకు పని ప్రదేశాల్లో చాలా సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ది ఇండియన్ మహిళా ఫౌండేషన్ జీవీఎల్ పద్మ డిమాండ్ చేశారు శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడవాళ్ల కు ఆడవాళ్లే శత్రువు అన్నట్లు మారిపోయి పని ప్రదేశాల్లో వేధింపులకు గురవుతున్నారని వాస్తవాలు తెలుసుకోవాలని తప్పు చేసే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలే కానీ వేధింపులు సరికాదన్నారు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించాలి మహిళా కోసం చట్టాలు ఏర్పాటు చేస్తున్నారే తప్ప వాటిని పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. పని ప్రదేశాల్లో జరుగుతున్న వ్యవహారాలు ఇతర అంశాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి వాటిని నివారించాలన్నారు. మహిళలకు సంబంధించిన అనిన సమస్యలను మావంతుగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 9నుంచి 11వరకు కేరళ ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు మార్చి 9 నుంచి 11వరకు కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కేయం ఉన్నికృష్ణన్ నాయర్ 3రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. చర్మ వ్యాధులు ఆర్థరైటిస్ సైనసైటిస్, సోరియాసిస్, పక్షవాతం, నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళినగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో డాక్టర్‌ను సంప్రదించాలనుకే వారు అపాయింట్మెంట్ కొరకు 7675861446, లేదా ల్యాండ్ లైన్‌లో 0891-2568264 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## పిక్సెల్ విండ్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిక్సెల్ విండ్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో శుక్రవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసంద ర్భంగా ఉమెన్ యంపవర్‌మెంట్ ప్రారంభోత్స వానికి విచ్చేసిన ముఖ్య అతిధులు డాక్టర్ సిహెచ్ రమామణి డియన్‌బి డిజిఓ డైరెక్టర్ ఆఫ్ రోషిణీ ఐవిఎఫ్ సెంటర్ పిక్సెల్ విండ్ టెక్నాలజీస్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు .ఈనేపధ్యంలో మహిళలకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పిక్సెల్ విండ్ టెక్నాలజీస్ మహి ళా దినోత్సవ సందర్భంగా మహిళ సాధికారత కోసం 2024సంవత్సరంలో మహిళల అభ్యున్నతి కొరకు డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైన్ కోర్సును నామమా త్రపు ఫీజు తో పాటు ముందుకు రావడం జరిగింది. ఈవిధంగా మహిళలు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

## ఇంటర్నేషల్ వుమెన్స్ డే వాకథాన్

ఆరిలోవ, మార్చి 8, ప్రభాతవార్త




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భ ంగా మహిళల యొక్క ఆరోగ్య ప్రాధాన్యతపై అవగాహన పెంపొందిచడా నికి రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పటల్ ,బర్త్ రైట్ బై రెయిన్ బో వాకథాన్‌ని ఆర్ కె బీచ్ కాళి మాత టెంపుల్ నుండివైఎస్సా ఆర్ విగ్రహం వరకు నిర్వహిం చారు. ఈ వాకథాన్‌లో వివిధ రంగాల నుండి వెయ్యి మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. స్త్రీల యొక్క విజయానికి, సహజ ఎదుగుదలకి వారు అందిస్తున్న తోడ్పాటుకి గౌరవం అభినందనలు తెలపడమే ఈ వాకథాన్‌ముఖ్య ఉద్దేశ్యమని రెయిన్ బో యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీయంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ, డిసీపీ వెంకటరత్నం, లీ ఫార్మా లిమిటెడ్ లీ హెల్త్ డొమైన్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి, సావిత్రిబాయి పూలే, గూడురు సీతామహాలక్ష్మి, రెయిన్ బో వైద్యులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## స్లైస్ నూతన ప్రచారం రస్ ఐసా కి బస్ నా చలేగా ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

సాటిలేని మామిడి అనుభవం అందించటంలో పాటుగా వినియోగదారులను ఆకర్షించే ప్రయత్నంలో స్లైస్ తమ నూతన బ్రాండ్ అంబాసిడర్ లేడీ సూపర్‌స్టార్ నయనతారతో తమ మొట్టమొదటి ప్రచారాన్ని ప్రారంభించింది. ఈసందర్భంగా పెప్సికో ఇండియా స్లైస్ ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్‌మాట్లాడుతూ ఈ వేసవి ప్రచారం రస్ ఐసాకి బస్ నా చలేగా స్లైస్ నూతన టీవీసీ ద్వారా ఇది స్లైస్ యొక్క వదులుకోలేని ఆకర్షణను నొక్కి చెబుతుందన్నారు. ప్రామాణికమైన మామిడి రుచుల అనుభవంతో సమానమైన దాని సారూప్యతను వెల్లడిస్తుందన్నారు. ఈప్రచారంతో ఈ బ్రాండ్ మార్కెట్‌లలో నయనతార విస్తృత ఆకర్షణను ఉపయో గించుకోవడం దాని అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. దక్షిణాదిలో తమ మార్కెట్ కార్యకలపాలను విస్తరించే లక్ష్యంతో ఈటీవీసీ తీసకువచ్చామని చెప్పారు.

## టాటా ప్లేహర్ హర్ స్టార్టప్‌లో కిరణ్ మజుందార్ షా అభిప్రాయాల కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

టాటా ప్లే భాగస్వామ్యం ఎఫ్‌టిసి ట్యాలెంట్‌తో కలిసి సునీల్ శెట్టి అందిస్తున్న విలువ ఆధారిత కార్యక్రమం హర్ ఘర్ స్టార్టప్ ఇది వ్యాపార దృక్కోణం నుంచి వ్యవస్థాపక అనుభవం వరకు అనుభవజ్ఞులైన వారితో మార్కెట్ నైపుణ్యాలకు సంబంధించి కచ్చితమైన సమ్మేళనాన్ని మీకు అందిస్తుంది. ఈ వేదిక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఒక చక్కని ప్రవేశ మార్గం భారతదేశం వ్యాప్తంగా అగ్రగామి వ్యాపార ప్రముఖులు నుంచి తమ వెంచర్లను వృద్ధి చేసుకుంటు విస్తరిచుకునేందుకు వారికి విలువైన సూచనలను మర్గాదర్శకాలను అందిస్తుంది. కంపెని అధ్యక్షురాలు కిరణ్ మజుందార్ షా తో హర్ ఘర్ స్టార్టప్ ఒక ప్రత్యేక ఎపిసోడ్‌ను అందిస్తోంది. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యాపారవేత్తలతకు నా సలహా ఏమిటంటే మీ ప్రయాణాన్ని పుంచుకునేందుకు మంచి వ్యక్తులను సరైన నాయకత్వాన్ని పొందడంపై దృష్టి పెట్టండి ఎందుకంటే చాలా తరచుగా నేను ఎంటర్‌ప్యూనర్లు తమ వ్యాపారాలను నడపడంలో చాలా అధికార పాత్రను పోషించాలనుకుంటున్నారు. ప్లేలో మాత్రమే ప్రసారమయ్యే హర్ ఘర్ స్టార్టప్ మహిళా దినోత్సవం ప్రత్యేక ఎపిసోడ్ ను వీక్షించేందుకు ఛానెల్ నంబర్ 501 ను ట్యూన్ చేయండి.

## మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలి:ఎంపి గొల్లబాబురావు

జగదాంబ, మార్చి 8, ప్రభాతవార్త



మహిళల్లో రాజకీయ చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి ఎంపి గొల్లబాబురావు పిలుపునిచ్చారు. దళితులు రాజకీయాల్లోకి ప్రవేశించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆద్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన మహిళా సాధికారత-ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఎంపి గొల్లబాబురావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూబాబాసాహెబ్ అంబేదకర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలంటే దళితులు,మమిళలు రాజకీయంగా ఎదగాలన్నారు. రాజ్యాంగ హక్కులను దళితులు వందవాతం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మన సమస్యలు అన్ని పరిష్కారం కావాలంటే రాజ్యాధికారం ఒక్కటే మార్గం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా దళితులు,స్త్రీలపై ఉన్న వివక్షను తొలగించారని, జ్యోతిరావుపూలే, సావిత్రిపూలే మహిళలకు విద్యాపరమైన స్వేచ్ఛ తీసుకొచ్చారన్నారు. ఎన్ని చట్టాలున్నా మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దామోదర్ సంజీవయ్య యూనివర్శిటీ ప్రొఫెసర్ సుధ మాట్లాడుతూ దళితులకు ఉన్నత విద్య గగనంగా మారందన్నారు. నిరుద్యోగ సమస్యల తీవ్రతరం అవుతుందని, మళ్ళీ వలసలు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ఎఎంఎస్ అధ్యక్షులు బొడ్డుకళ్యాణరావు మాట్లాడుతూ పిల్లల్లో నైతిక విలువలు పెంచే విధంగా, మంచి ప్రవర్తన అలవర్చుకునేటట్టు మహిళలు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎఎంఎస్సీ కార్యదర్శిజెవి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులు అవుతున్నారన్నారు. వారు రాజకీయంగా ఎదగాలంటే మహిలా బిల్లు అమల్లోరి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యఓఉలు వై.వసంతకుమారి, బీరా రత్నకుమారి, ఎంఎంఎస్ కార్యవర్గంజి.సత్యనారాయణ, ఆర్.సరస్వతి,కాంతారావు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పలు శివాలయాలలో మహాశివరాత్రి మహోత్సవాలు

**శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఆడారి**

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



శివరాత్రి కమిటీ కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ వార్డు ప్రెసిడెంట్ రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వార్డు పరిధి ఎక్స్ సరీ ్వస్ సచివాలయం వద్ద ఉన్న శివరామపురం వీధిలో మహాశివరాత్రి పూజ మహోత్సవంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం ప్రజలు సుఖసంతో షాలతో ఈసందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు .ఈకార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ నాయ కులు కలిదిండి బద్రీనాథ్ కార్పొరేటర్ పీవీ సురేష్ వైయస్సార్ టియూసీ నియోజకవర్గం అధ్యక్షు లు పుర్రె సురేష్ బోగవల్లి నాగభూషణం అంగరాం ప్రసాద్ సచివాలయం కన్వీనర్ సంపత్ అమరావతి, శివరామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు వార్డు అధ్యక్షులు మండలత క్లస్టర్ అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు అనుబంద సంఘ డైరెక్టర్లు క్లస్టర్ యువజన విభాగం అధ్యక్షులు సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అపోలోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ఆరిలోవ, మార్చి 8, ప్రభాతవార్త




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భ ంగా ఆరిలోవ అపోలో ఆసుపత్రిలోశుక్రవారం వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళామణులను అపోలో యాజమాన్యం ఆహ్వానించి వారిచే జ్యోతి ప్రజ్వలించి ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సీనియర్ గైనకాలజిస్ట్ డా॥ శశిప్రభ, పోక్సో జిల్లా జడ్జ్ జి. ఆనంది, వైభవ్ జ్యువెలర్స్ అధినేత్రి జి. మల్లిక రత్న కుమారి, విశాఖ వేలిస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్, జిల్లా క్రీడా అధికారిణి జున్గ్లెట్ రొడ్రిగ్స్, ఆర్‌జె రెడ్ ఎఫ్‌ఎం షర్మిల, జీతో సంస్థ అధినేత్రి ప్రేరణ బైద్, సంఘ సేవకురాలు షహనాజ్, యో వైజాగ్ మ్యాగజైన్ అధినేత్రి శిల్పాంజని దంతు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళు ప్రసంగిస్తూ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన ఈ ప్యాకేజ్ నందు కేన్సర్, హృదయ, కాలేయ, జీర్ణాశయ, స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలతో పాటు ఆయారంగాల వైద్య నిపుణులు ప్రత్యేక కన్సల్టేషన్ అపోలో యాజమాన్యం అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. పురుషులకు దీటుగా మహిళలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని, అయితే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇంకా వెనకబడి ఉండడం విచారకరమన్నారు. వీరిని చైతన్య వస్తులుగా మలిచే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



## శివనామస్మరణంతో మారుమ్రోగిన కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం

ఆరిలోవ, మార్చి 8, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కోలా బంగారయ్య ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారి నుండే భక్తులు శివనామస్మరణతో మహాశివున్ని దర్శించుకొని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ధ్వజస్తంభం, జమ్మి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. స్వామివారికి దర్శంచుకున్న భక్తులకు ప్రసాదం అందజేశారు. మహాశివున్ని దర్శించుకున్న మేయర్ దంపతులు, కార్పొరేటర్ దంపతులు ...మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని శుక్రవారం విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు, 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ దంపతులు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో మహశివున్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తులకు వారి చేతుల మీదుగా ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి చల్లా రాజు, ఒమ్మి వెంకటి, బొట్ట కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్‌కోసం చంద్రబాబు-పవన్‌లు కృషిచేస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత**

జగదాంబ, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం నగరంలోని టిడిపి ప్రధానకార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాణాల్లో స్త్రీకి అపారమైన గౌరవం ఉందని, టిడిపి ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మబహిళలకు గౌరవం ఉందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఇదికొనసాగిందన్నారు. టిడిపి-జనసేన నేతృత్వంలో కలలకు రెక్కలు అనే కార్యక్రమం తెచ్చామన్నారు. వుమన్స్‌డే సందర్భంగా దీనికి సంబంధించి ఒ వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిందన్నారు.'కలలకు రెక్కలు' కార్యక్రమం ద్వారా హయ్యర్ స్టడీస్‌కి వెళ్ళవచ్చున్నరు. జనసేనలోకి ముద్రగడ వైసిపిలోకి వెళ్లినంత మాత్రాన కాపులు వెళ్ళరన్నారు. పవన్‌కళ్యాణ్ చాలా క్లారిటీతో ఉన్నారని, రాష్ట్ర భవిష్యత్‌కోసం చంద్రబాబు-పవన్‌లు కృషిచేస్తున్నారన్నారు. గతంలోరాజ్యాధికారంకోసం పవన్‌కళ్యాణ్‌కు ముద్రగడ సూచన చేసారు. మరి ఇప్పుడు కాపులకు జగన్ రాజ్యాధికారం ఇస్తానన్నారు..ముద్రగడ చెప్పాలన్నారు. అప్పుడొకలా, ఇప్పుడొకలా ముద్రగడ వ్యవహరించడం దారుణం అన్నారు. ముద్రగడ వైసిపి కోవర్ట్ అని కాపులకు తెలిసిందన్నారు. పోలీసులు-పరదాలు లేకుండా బయటికి రాలేని పరిస్థితిలో జగన్ ఉన్నాడన్నారు. రక్తం పంచుకుని పుట్టిన చెల్లికాలికి బలపం కట్టుకుని తిరుగుతుందని, ముందు ఆమెకు సమాధానం జగన్ చెప్పాలని ఆమె డిమాండ్‌చేసారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో డా.ఈతలపాక సుజాతకు ఘన సన్మానం

జగదాంబ, మార్చి8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి , వివిధ దళిత సంఘాల ఐక్యవేదిక సహాయ కన్వీనర్ డా.ఈతలపాక సుజాతను విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జి , తెలుగు మహిళలు ఎస్.అనంతలక్ష్మి, జి.సత్యవతి, కేదారిలక్ష్మి, లక్ష్మిలావణ్య, సౌజన్య తదితరులు ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈతలపాక సుజాత 2004వ సంవత్సరం నుంచి టిడిపిలో చేరినప్పటి నుంచి నేటి వరకు పార్టీ అభివృద్ధికి, పార్టీలో జరుగుతున్న కార్యక్రమాలకు నిర్విఘ్నంగా హాజరౌతు మహిళాభివృద్ధికి, సమాజాభివృద్ధికి సహకరించారు. అంతేకాకుండా ఎనో న సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించారు. ఈ రకంగా పలు సామాజిక సేవల్లో పాల్గొంటు రాష్ట్రస్థాయిలో ఆమె గుర్తింపును పొంది రాష్ట్ర అధికార తెలుగు మహిళా ప్రతినిధిగా స్థానం సంపాదించుకున్నారు. ఆమె చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల ప్రముఖ సంస్థల ద్వారా డాక్టరేట్‌నుకూడా సంపాదించారు. ఆమె సేవలను గుర్తించి శుక్రవారం పార్టీ కార్యాలయంలో డా.ఈతలపాక సుజాతను మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి, టిడిపి మహిళలు ఘనంగా సత్కరించారు.

## 33వ వార్డులో ఘనంగా మహిళా దినోత్సవం

జగదాంబ, మార్చి8, ప్రభాతవార్త




జివిఎంసి పరిధిలో గల 33వ వార్డు వెంకటేశ్వరమెట్టమీద ఆ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్రబిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు విల్లూరి తిరుమలదేవిచక్రవర్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ తెలుగుదేశంపార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి హాజరై మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1914 మార్చి 8వ తేదీ నుంచి 110 సంవత్సరాఉగా మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. పురుషులతోపాటు సమాన హక్కుల కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు బిసిలకు 34 శాతం రిజర్వేషన్ ఇస్తే, ఇప్పుడు వైయస్సార ప్రభుత్వం వాళ్ల నాయకుడితో హైకోర్టులో పిటిషన్ వేయించి 24 శాతం బిసిలకుచెందేలా కోర్టుతీర్పును అనుసరించి ఎలక్షన్‌కు వెళ్ళేటట్టు చేయడం విచారకరమన్నారు. ఈ ప్రభుత్వం బిసిలను అణగదొక్కాలని కృత నిశ్చయంతో ఉందని ఆరోపించారు .ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి విచ్చేసిన మహిళలంతా ఒకరినొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈశ్రీవెంకటగౌరీ సంఘం మహిళలు,తెలుగు మహిళలు ఎస్. మాధవి, జి.సత్య, పి.మీనాక్షి, ఎల్ దుర్గా, అంజలి, జ్యోతిశ్యామల, గంగాభాని, రాధా, వెంకటలక్ష్మి, ఉమా, సంతోషి, అత్యధిక శాతం మహిళలు పాల్గొన్నారు.

## శివరాత్రినాడు తెరిచిన స్కూళ్ళ వివరాలు తెలియచేస్తే చట్టపరమైన చర్యలు

జగదాంబ, మార్చి8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలో ప్రత్యేక తరగతుల పేరిట తెరిచిన స్కూళ్ళ వివరాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు అందించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ సభ్యుడు డా.గొండు సీతారాం జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశించారు. పిల్లలు సాంప్రదాయబద్దంగా నిర్వమించుకునే శివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం శెలవుదినంగా ప్రకటించిందని, అయినప్పటికి కొన్ని స్కూళ్ళ యాజమాన్యాలు పెడచెవినిపెట్టియదేశ్చగా తరగతులు నిర్వహిస్తున్నట్టు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆధారాలతో తమ కమిషన్ దృష్టికి తీసుకురావడాన్ని సుమోటగాస్వీకరిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఏ పాఠశాలకు శెలవులు పాటించడంలో మినహాయింపులు లేవని తేటతెల్లం చేసారు. తమ కమిషన్ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతోందని ,అధికారులు అందించే నివేదిక ఆధారంగా ఆయా స్కూళ్ళ గుర్తింపు రద్దుతోపాటుచట్ట ప్రకారం చర్యలుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నట్టు డా.గొండుసీతారాం తెలిపారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన అరుకు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి సమ్మరెడ్డిభవాని

విశాఖసిటీ, మార్చి8, ప్రభాతవార్త



అరకు పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా ఉన్న సమ్మరెడ్డి భవాని తాడేపల్లిలో గల రాష్ట్ర ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, undersigned Adari V Vijaya Kumar/Adari Venkata Vijay Kumar/ Adari Venkat Vijay Kumar(Old Names) S/o A Suri Babu residing at Flat No 102, A S Paradise, Narsimhanagar 3rd Lane, Visakhapat nam 530024, have changed my name to ADARI VENKATA VIJAYA KUMAR (New Name) vide affidavit dated 16-02-2024 at Visakhapatnam.

(Ro.No. 53107)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా మహాశివరాత్రి- భక్తులతో ఆలయం కిటకిట



మాధవధార, మార్చి 8, ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా మాధవధారలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం సుమారుగా 3000 భక్తులు దర్శించుకోవడానికి వచ్చినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. 2000 మందికి పైగా అభిషేకాలు 1000కి పైగా భక్తులు దర్శనాలు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం సింహాచల దేవస్థానం, ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. శివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి పూర్వక రుద్రాభిషేకాలు, ఏకవార అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం జ్యోతిర్లింగార్చన, 108 కలశాలతో రుద్రాభి షేకం, రాత్రి 9గంటల నుంచి లింగోద్భవ పూజలు, రాత్రి 12గంటల నుంచి స్వామి వారికి అలంక రణ, ప్రత్యేక దర్శనాలు భక్తులు చేసుకున్నారని దేవ స్థానం అధికారులు తెలిపారు.

## భాను సప్లై శ్రీను ఆధ్వర్యంలో వేల మందికి ఉచిత అన్నదానం



రంపచోడవరం, మార్చి 8, ప్రభాతవార్త

ప్రభాతవార్త రంపచోడవరం మండలం రంప గ్రామంలో వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున వారి స్వామి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భాను సప్లై కంపెనీ ప్రొప్రైటర్ బత్తిన శ్రీనివాసరావు, బత్తిన లక్ష్మి దంపతులు సుమారు పదివేల మంది భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాను సప్లై కంపెనీ బత్తిని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ శివాలయానికి వచ్చే భక్తులు ఆకలితో ఉండకుండా నాకు ఆ పరమ శివుడు ఏర్పాటుచేసిన సహాయంతో సుమారు పదివేల మంది భక్తులకు త్రాగునీరు అదేవిధంగా భోజన సదుపాయం వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఎన్ని వేల మంది భక్తులు వచ్చిన భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ పరమశివుడు ఆశీస్సులు ఉన్న ప్రతి వ్యక్తి మానవ సమాజానికి మనమందరం ఉపయోగపడాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శివాలయానికి వచ్చిన భక్తులకు పులిహోర ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

## శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు : అడిషనల్ ఎస్పీ జగదీష్



రంపచోడవరం, మార్చి 7, ప్రభాతవార్త

రంపచోడవరం మండలం రంప గ్రామంలోని శివాలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం అడిషనల్ ఎస్పీ ఏ.జగదీష్ తెలిపారు. శుక్రవారం రంప గ్రామంలో మహాశివ రాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ రంప చోడవరం మండలం రంప గ్రామంలో వెలిసిన 12వ శతాబ్దపు చొల్ల రాజులు నిర్మించిన ఈ శివాలయం చరిత్రగలదని అదేవిధంగా ఈ శివాలయమును అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదు రోజులు జరిగే ఈ ఉత్సవాలకు ఇద్దరు సిఐలు ఐదుగురు ఎస్సైలు 60 మంది పోలీసు సిబ్బందితో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రంప గ్రామంలో వెలిసిన రెండు శివాలయాలు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ మోహనరావు పాల్గొన్నారు.

## శివనామ స్వరంతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు



అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

పట్టణంలో పలు శివాలయాలు శుక్రవారం మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా సందర్భంగా శివనామ స్వరంతో మారుమ్రోగాయి. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శించుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు, ధ్వజస్తంభం, జమ్మి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఆలయంలో ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం దేవాదాయ అధికారులు ఏర్పాట్లు చేశారు. పట్టణ సీఐ జి శంకర్రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. వేల్పుల వీధి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మెయిన్ రోడ్‌లో ఉన్న సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కాశీ స్వామి దేవస్థానం చైర్మన్ తాటికొండ రాంబాబు, సిద్ది లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నడుపిపాటి తాతాజీ, ఈవో కీర్తి ఆదినారాయణ, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం



అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

పట్టణంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 30వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాల భాగంగా శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి వారిని రథోత్సవం ఘనంగా నిర్వహించారు. రథం ఆలయము నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా కామాక్షమ్మ ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునసాల రామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను వెంటనే పునఃప్రారంభించాలి

### ఎంపీ సత్యవతికి వినతిపత్రం




అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం, చిన్నగుమ్ములూరు గ్రామానికి సమీపంలో గల నర్సీపట్నం రైల్వేస్టేషన్ లో 2023 డిసెంబర్ 24 నుండి నిలుపు చేసిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం ఎంపీ బీవీ సత్యవతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ కారణంగా ఈ ప్రాంత ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రయాణికులు సౌకర్యార్థం వెంటనే నిలుపుదల చేసిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. బ్రిటిష్ కాలం నుండి ఏర్పడిన ఈ నర్సీపట్నం రైల్వేస్టేషన్‌కు ఎంతో చరిత్ర కలదని, అటువంటి చరిత్ర కలిగిన ఈ రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ నిలుపుదల చేయడం వలన ఈ ప్రాంత ప్రజలు మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. ఈ ప్రాంత ప్రయాణికులు రైల్వే రిజర్వేషన్ కొరకు 20 కిలోమీటర్ల దూరంలో గల తుని, యలమంచిలి వెళ్లి రిజర్వేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి అవుతుందని, రాబోయే కాలంలో పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి కాబోతుందని, ఇటువంటి సమయంలో ఇక్కడ రిజర్వేషన్ కౌంటర్ ను మూసి వేయడం వలన ఆ ప్రభావం అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ రైల్వేస్టేషన్ మనుగడకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఈ ప్రాంత ప్రయాణికుల అవసరాల ను, ఇబ్బందులను, ఈ రైల్వే స్టేషన్ స్టేషన్‌కు ఉన్న చరిత్రను పరిగణనలోకి తీసుకుని నిలుపుదల చేసిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీరామ్, ఎ.రాజు, పార్టీ నాయకులు సి.హెచ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జలమార్గం ద్వారా ప్రాచీన శివాలయాన్ని దర్శించుకున్న భక్తులు

### పర్యవేక్షించిన తహశీల్దార్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, మార్చి 8, ప్రభాతవార్త

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, శుక్రవారం మండలంలోని జీడిగుప్ప గ్రామంలోని గోదావరి రేవు నుండి, గోదావరినది అవతలి ఒడ్డున గల పశ్చిమగోదావరి జిల్లా, వేలేరుపాడు మండలం, కటుకూరు గ్రామంలోని శ్రీ సతీపార్వతి రుద్రకోటేశ్వర స్వామి వారి ఆలయాన్ని భక్తులు పెద్దఎత్తున సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఇందుకు అవసరమైన మూడు బోట్లను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో జీడిగుప్ప గ్రామానికి చేరుకుని, అక్కడి నుండి పడవలపై సురక్షితంగా ప్రయాణించి, కటుకూరు గ్రామంలోని చారిత్రాత్మక శివాలయాన్ని సందర్శించి, స్వామివారిని మొక్కులు చెల్లించుకున్నారు. వి.ఆర్.పురం తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తన సిబ్బందితో దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. ఎటపాక సిఐ రామారావు, వి.ఆర్.పురం ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటేష్ ల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎటపాక ఇన్‌స్పెక్టర్ మడకం రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

స్థానిక సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్లమెంట్ సభ్యులు భీశెట్టి వెంకట సత్యవతి మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సమస్యలు, ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, కార్పొరేటర్లు జడ్పిటిసి బూడి అనురాధ, ఆర్‌జెడి చిన్మయి దేవి, ఏఎస్ఐ మణికుమారి, నర్సీపట్నం జెడ్పీటీసీ లాయర్ కుసుమ, అనకాపల్లి జిల్లా ఐసిడిఎస్ 9 ప్రాజెక్ట్‌ల సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మహిళా సభ్యులు జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు. కాగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

### మహిళలను సత్కరించిన ప్రగడ నాగేశ్వరరావు, కర్రి సాయికృష్ణ, పెంటకోట విజయ్



మునగపాక, మార్చి 8 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలు మహిళల కోసం ప్రత్యేకంగా "కలలకు రెక్కలు" అనే పేరుతో సరికొత్త పథకాన్ని తీసుకువచ్చారని, ఆంధ్రప్రదేశ్లోని ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బు కొరతతో ఇంటికి పరిమితం కాకూడదని ఆలోచనతో ఈ పథకం తీసుకొచ్చారని, మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గదర్శకాలు అందించడంతోపాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం యొక్క ప్రధాన్య లక్ష్యం అని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రతి మహిళ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులాలని, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మహిళలకు ఎంతో సముచితమైన స్థానం కల్పించారాని,వైసిపి ప్రభుత్వం హయాంలో మహిళలపై దారుణాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్లో మహిళా లోకం అంతా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జెడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఆడారి జానకి, పోతల రమణమ్మ,రమాదేవి, వరలక్ష్మి, రేబాక మాలతి, పెంటకోట స్వాతి, రాంబిల్లి మండల మహిళా అధ్యక్షులు దేవి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి దాడి ముసిలి నాయుడు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, తెలుగు మహిళ సభ్యులు, మహాశక్తి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మెరక గ్రామాల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మేరక గ్రామాలైన రేబాకతో పాటు మిగతా గ్రామాల్లో విస్తృత ప్రచారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఇదిలా ఉండగా రమణయ్యపేట గ్రామం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే సూపర్ సిక్స్ పథకాలపై మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ నియోజవర్గ ఇన్చార్జ్ అయినటువంటి కర్రీ ఆంజనేయులు నాయ కత్వంలో ఉపాధి హామీ కూలీలకు వివరించారు. మాజీ ఎంపీపీ వైబోయిన రమణ, కె.చిట్టిబాబు డొంకాడ బుజ్జి, కర్రీ శ్రీనివాస్, జనసేన నాయకులు కసిరెడ్డి రాజా, కె.సోమన్న దొర, నక్కపల్లి మండలం ఐటీడీపీ ఇన్‌చార్జ్ గంట్యాడ రమేష్, తెలుగుదేశం గ్రామస్థాయి పార్టీ నాయకులు ఉన్నారు.

## మాకు చాలా సంతోషంగా ఉంది ముద్రగడతో వీసం



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి మీరు వస్తున్నారని తెలియడంతో చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను కలసిన సందర్భంలో అన్నారు. శుక్రవారం రామకృష్ణ మర్యాదపూర్వకంగా ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలోని తన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలియడంతో సంతోషంగా ఉందని మీ నాయకత్వం మరింతగా బలపడాలని రామకృష్ణ ఆయనతో మాట్లాడారు. ఆయనను కలసిన వారిలో నక్కపల్లి మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, పెద్దదొడ్డిగల్లు ఎంపీటీసీ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందులు ఉన్నారు.

## నరసింహమూర్తి అన్న బాగున్నావా.. సీఎం జగన్ మోహన్ రెడ్డి పలకరింపు..



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కొద్దిరోజుల క్రితం కోరుకున్న నక్కపల్లి మండల వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని అనకాపల్లిలో జరిగిన సభ సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పరిస్థితిని వివరించగా నరసింహమూర్తి అన్న బాగున్నావా అంటూ పలకరించారు. పాయకరావుపేట నియోజవర్గంలో గెలుపుకు కృషి చేయండి అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పడంతో చాలా సంతోషంగా ఉందని నరసింహమూర్తి చెప్పారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన పలువురు



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లిలో జరిగిన చేయూత కార్యక్రమం సందర్భంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు ,పాయకరావుపేట నియోజకవర్గం, వైకాపా సమయకర్త, శాసనసభ్యులు జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావుల నాయకత్వంలో నక్కపల్లి మండలం చెందిన జగనన్న సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ సూరకాసుల గోవిందు, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నములు కలసిన వారిలో ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు...



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

శివరాత్రి పర్వదిన సందర్భంగా మండలంలోని పలు శివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నక్కపల్లి మండలంలోని ఉపమాక, గుడిచర్ల, వేంపాడు, రాజయ్యపేట, జానకయ్యపేట తదితర శివాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపమాక శివాల యంలో వేలాదిగా భక్తులు తరలివచ్చి దీపారాధన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివనా మస్మరణతో మారు మ్రోగింది. భక్తుల కోసం ప్రత్యేకమైన ప్రసాదాలు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేశారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ విజయ సునీత



హుకుంపేట, మార్చి 8, ప్రభాతవార్త

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరికీ దర్శన భాగ్యం కలిగే విధంగా అన్ని చర్యలూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మత్స్యగుండంలోని మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కలెక్టర్ ను కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్ సందర్శించారు. ఆమె మాట్లాడుతూ భక్తుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అవసరమైన వారికి తక్షణమే ప్రధమ చికిత్స అందించాలని, అవసరమైన అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు ఓటింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, కాఫీ, తదితర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు...



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం శివారు పాటిమీద శివాలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ శివరాత్రి మహాదినం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు వెలగా ఈశ్వరరావు, సాదిరెడ్డి శ్రీను, గొర్ల గోవిందు, రోకల శ్రీనులు ఉన్నారు.

## హర హర మహాదేవ... శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు



వి.ఆర్.పురం, మార్చి 8, ప్రభాతవార్త

హర హర మహాదేవ... శివనామ స్మరణతో శుక్రవారం శివాలయాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, మండలంలోని ఒడ్డిగూడెం గ్రామం వద్ద గోదావరి ఒడ్డున వేంచేసి ఉన్న కీ:శే చారిత్రాత్మక శ్రీ సతీపార్వతి రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే భక్తులు పెద్ద సంఖ్యలో శబరి, గోదావరి పుణ్య జీవనదుల సంగమ ప్రాంతమైన ఒడ్డిగూడెం గ్రామానికి చేరుకుని, గోదావరినదిలో భక్తి శ్రద్ధలతో పుణ్య స్నానాలను ఆచరించి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

**శివాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఘనంగా ఏర్పాట్లు..**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఒడ్డిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీసతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామివారి దర్శించుకోవటానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అధికారులు, ఆలయ పాలక మండలి వారు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఎండ, వేడి నేపథ్యంలో ఆలయ పరిసరాలన్ని తాటాకు చలవ పందిళ్లను నిర్మించారు. భక్తులకు పోలిహోర, మజ్జిగ, మంచినీళ్ళ ప్యాకెట్లను అందించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, రోగులకు వైద్య సేవలను అందించారు.

**ఆలయ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు..**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఒడ్డిగూడెం రుద్రకోటేశ్వర స్వామివారి ఆలయంలో జరిగిన స్వామివారి కళ్యాణ వేడుకలను, అక్కడి ఏర్పాట్లను ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ సోడి నర్సమ్మ, తహశీల్దార్ మౌలానా ఫాజిల్, ఎంపిడిఓ ఫణీంద్ర పర్యవేక్షించారు. శ్రీ సాయి భక్త కళా బృందం ఒడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో, భక్తి కళా కీర్తనలు ఆలపించారు. ఎటపాక సిఐ రామారావు, వి.ఆర్.పురం ఇన్ చార్జి ఎస్ఐ వెంకటేష్ ల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించటంతో, ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా ముగిసింది.

## వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త

చోడవరం వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరిపారు ప్రతిరోజు సాయంత్రం గ్రౌండ్‌లో నడిచే మహిళా మణులకు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, మన క్లబ్ పుస్తకం, క్యాలెండర్లు అందజేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి రాంబాబు ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు గుప్తా రిటైర్డ్ హెడ్ మాస్టర్ టీవీ రమణ, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ అధికారి కాశీరాజు, నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వాకర్స్ అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## శంకర్ ఫౌండేషన్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



పీఎం పాలెం, మార్చి 8, ప్రభాతవార్త

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నాయుడు తోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులు ఆత్మకూరి కృష్ణ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, ఆత్మకూరి విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, కే.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిలు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆసుపత్రి పురోభివృద్ధిలో భాగస్వాములైనందుకు అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డా.నస్రిన్, డా.శిరీష, డా.సుపర్ణ, డా.లక్ష్మి, డా.సీత లను కృష్ణకుమార్, రాధాకృష్ణన్ సత్కరించారు. హాస్పిటల్లోని మహిళా డాక్టర్లు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆసుపత్రికి విశేష సేవలు అందిస్తున్న సీనియర్ మహిళా ఉద్యోగులను సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మహిళా ఉద్యోగులు, డాక్టర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఉద్యోగులను ఏకతాటిపై నడిపిస్తున్న జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్‌ను సీనియర్ డాక్టర్లు, మహిళా ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళా ఉద్యోగులు ప్రేక్షకులను ఉర్రుతలూగించారు. లక్కీ డ్రాలో విజేతలకు అతిధులు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమాన్ని మేనేజర్ శివప్రసాద్ నిర్వహించారు. కే.బంగారు రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ

### పాల్గొన్న సేవా సంఘం అధ్యక్షురాలు, జరెల సర్పంచ్ బొర్గం భాగ్యవతి



ముంచంగిపుట్టు, మార్చి 8, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల1,2, బాలుర పాఠశాల 1,2 పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జరెల పంచాయితీ సర్పంచ్ బొర్గం భాగ్యవతి శుక్రవారం 164 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ చేశారు. మొదటగా బాలికల పాఠశాల 1లో పరీక్ష అట్టలు విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జరెల సర్పంచ్ భాగ్యవతి స్థానిక బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుకుని రాజకీయ రంగంలో అడుగుపెట్టి జర్రెల పంచాయితీ ప్రజలకు సేవ చేస్తూనే భాగ్యవతి సేవా సంఘం తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా శుభ పరిణామం అని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని మారుమూల గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు పలకలు అట్టలు పెన్నులు వివిధ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మండల కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు సిద్ధపడుతున్న విద్యార్థులకు తన సొంత నిధుల వెచ్చించి 164 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా అట్టలు పెన్నులు పంపిణీ చేయడం సంతోషకరమని వారు కొనియాడారు. అనంతరం భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు భాగ్యవతి మాట్లాడుతూ తన సొంత నిధులు వెచ్చించి మారుమూల గిరిజన ప్రాంత బాల బాలికలకు ఇలాంటి కార్యక్రమాలు చేశానని ఈరోజు మండల కేంద్రంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాలికల పాఠశాల ఒకటి రెండు బాలుర పాఠశాల ఒకటి రెండు విద్యార్థులకు తన సంఘం బృందంతో ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమని ఆమె అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు బాగా రాసి పాఠశాలకు మండలానికి గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అదేవిధంగా పరీక్ష రాసే సమయంలో విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకులోను కాకుండా ప్రశాంతంగా నిర్మలమైన మనసుతో ధైర్యంగా పరీక్ష రాయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బుంగాపుట్ సర్పంచ్ నోబిన, జిల్లా విజిలెన్స్ నెంబర్ సోనియా ప్రసన్నకుమార్, వైసీపీ నేతలు వి నాని బాబు, ఎస్ తిరుపతి రావు, రాజారావు, జి బాబురావు, ఎస్ వైకుంఠ రావు, ఉపాధ్యాయులు బి సత్య రావు, కే రత్నాలమ్మ, శకుంతల భాగ్యవతి సేవా సంఘం సభ్యులు నాయకం సురేష్, బి పూర్ణ రావు, రవికుమార్, కే.పూర్ణమ్మ, కే మోహన్ కామేష్ పాల్గొన్నారు.

## 10న జరగబోయే రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు అందరూ సహకరించాలి

### గిరిజన సంఘం నాయకులు ఎం.ఎం. శ్రీను, కొర్ర డొంబ్రు విజ్ఞప్తి చేస్తూ కరపత్రాల పంపిణీ



ముంచంగిపుట్టు,మార్చి 8, ప్రభాతవార్త

ఈనెల 10న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌ను సకరించాలని గిరిజన సంఘం నాయకులు ఎం.ఎం.శ్రీను కొర్ర దోంబ్రు శుక్రవారం మండల కేంద్రంలో వివిధ మహిళ సంఘాలకు పట్టణ కేంద్రం, ఉన్న ప్రజలకు విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఇటీవల కాలంలో విడుదల చేసిన మెగాడిస్సీ లో ఆదివాసీ నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేసిందని 6100 పోస్టులకు నోటిఫికేషన్‌లో గిరిజనులకు ఒక్క పోస్టింగ్ కూడా లేదని ఇది దాగ డీఎస్సీ అని అందరూ వ్యతిరేకంచాలని జీఓనెం.3 సుప్రీం కోర్టు రద్దు చేసి నేటికి మూడు, సంవత్సరాల గడిచినా రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వెయ్యకుండా నీర్లక్ష్యం చేస్తుందని. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. అలాగే మాతృ బాషా వలింట్టర్లకు రెన్యూవల్ చెయ్యకుండా అన్యాయం చేస్తుందని వారిని తక్షమే రెన్యూవల్ చేసి జీతాలు ఇవ్వాలి ఆదివాసీ ఉప తెగలైన వాలమ్మికి కొండ దొరతోపాటు గత సంవత్సరం లో కూడా ఇదే విదంగా, ప్రభుత్వ వెబ్సైట్ నుండి తొలగించ్చింది ఇలా రోజురోజుకు ఉప తెగలను తొలగించి సంక్షేమ పథకాలను ఆదివాసీలు కోల్పోయే ప్రమాదం ఉందని జగన్ సర్కార్ చేస్తున్న కుటిల ప్రయత్నాలను అందరూ వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ సమస్యపైన అందరూ పోరాటం సాగించి గిరిజన హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారన్నారు. ఈ పోరాటంలో అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ప్రతి ఒక్క ఆదివాసి నిరుద్యోగ ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజాసంఘాలు కార్మికులు ప్రజలు ఈ బందుకు మద్దతు పలకాలని ఈ బంద్ పార్టీలకు అతీతంగా చేస్తున్నదని ఆదివాసి గిరిజన సంఘం చేపట్టే మన్యం బందుకు అందరూ సహకరించి ఈ బందులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గిడుతూరు గంగాధరేశ్వర అలయంలో శివపూజలో పాల్గొన్న ఎంపిపి

మాకవరపాలెం మార్చి8 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివఅలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఈమేరకు శుక్రవారం మండలంలోని పైడిపాల జెంక్షన్‌లో వే ంచేసిన వామలింగేశ్వర అలయంలోను గిడుతూరు వెలసిన శ్రీశ్రీగంగాధరేశ్వర అలయంలోను పి.పి అగ్రహారం ఉమా అమృతేశ్వర అలయాల్లో శుక్రవారం తెల్లవారు ఝామునుంచి భక్తుల తాకిడి మొదలయ్యింది.మాకవరపాలం మండలంలో మూడు దిక్కులలో మహాదేవుని అలయాలు వెలయడంతో మండల ప్రజలు మహాశివరాత్రి పర్యదినం రోజు నతు,చతప్పకుండా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. వామలింగేశ్వర అలయంలో ప్రదాన అర్చకులు దొరబాబు స్వామి ప్రతీ ఏటా మహాశివరాత్రి ఉత్సవాలు మూడురోజులు పాటు వేదపండితుల మంత్రోచ్ఛరణలు నడుమ వచ్చిన భక్తులచే ప్రత్యేకంగా ఏర్పాటుచేసి మండపాల్లో మహాపూజాకృతులు చేసారు. దీనిలో భాగంగా మహాశివునికి ప్రీతిపాతమైన గణపతి హోమం మహారుద్రాభిషేకం ముత్యంజయహోమం లక్షబిల్వపత్రి పూజలు చేయించారు.అదే విధంగా మండలం లోని గిడుతూరులో వేంచేసిన శ్రీశ్రీశ్రీ గంగాధరేశ్వరస్వామి అలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు హోమకృతులు నిర్వహించారు. గ్రామస్తులు సహకారంతో మార్కెట్ కమిటి మాజీ వైస్, చైర్మన్ మూకల బాలకృష్ణ సర్పంచ్ నీలంగ గోవింద అధ్వర్యంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ వైసిపి నాయకులు బొడ్డు గోవిందరావు పిల్లాశ్రీను తదితరులు గంగాధరేశ్వరుని దర్శించుకున్నారు. పి.పి అగ్రహారంలో ఉమాఅమృతీశ్వర అలయంలో ఉదయం నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా శివాలయాలకు అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

# జెడ్పీటిసి సత్యవేణిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కళావతి

మాకవరపాలెం మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా ప్రజాప్రతినిధులకు పలువురు అభినందనలు తెలియజేసారు. ఈమేరకు శుక్రవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సతీమణి కళావతి గౌరవ మహిళా ప్రజాపత్రినిదులను సత్కరించారు.దీనిలో భాగంగా మాకవరపాలెం జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు పెట్ల సత్యవేణిని ఎమ్మెల్యే సమక్షంలో కళావతి సత్కరించారు. అదే విధంగా నర్సీపట్నం నియోజవర్గంలోని మహిళా ప్రతినిధులను ఎమ్మెల్యే క్యాంఫ్ అఫీస్‌లో ప్రతీ ఒక్కరిని సత్కరించారు.కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పెట్ల బద్రాచలం మాకవరపాలెం మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనువాసు పలువురు వైసిపి నాయకులు హాజరయ్యారు.

# అడిగర్లపాలెం, పోతలూరు గ్రామాల్లో వేస్తున్న బోరుబావులు

మాకవరపాలెం మార్చి 8 ప్రభాతవార్త



తూటిపాల ఎంపిటిసి సిగ్మెంట్ పరిదిలోని పోతలూరు అడిగర్లపాలెం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు రెండు బోర్లు మంజూరయినట్లు ఎంపిటిసి సభ్యులు రుత్తల సత్యవతి తెలిపారు. ఈమేరకు శుక్రవారం మహాశిరాత్రి పర్వధినం పురస్కరించుకొని మామిడిపాలెం పంచాయితీ అడిగర్లపాలెం పోతలూరు గ్రామాల్లో తాగునీరు బోర్లు వేయడం జరిగిందని అమె తెలిపారు.నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధేశాలమేరకు ఎంపిపి సత్యన్నారాయణ మండల పరిషత్ నిధుల నుంచి రెండు భోర్లు మంజూరు చేసినట్లు ఎంపిటిసి భర్త వైసిపి నాయకులు రుత్తల రాజుబాబు తెలిపారు.బోరు ఒక్కంటికి రూ,లక్షరూపాయిలు ఖర్చుతో ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. రాబోయే వేసతి దృష్టిలో ఉంచుకొని తాగునీరు కోసం గ్రామాలో ప్రజలు ఎటువంటి అసౌకర్యం కలుకుండా ముందస్తుగా బోర్లు వేయడం జరుగుతుందని రాజుబాబు తెలిపారు.కార్యక్రమంలో మామిడిపాలెం సర్పంచ్ బుడ్డారమణ పోతలూరు అగిగర్లపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# తామరంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం

మాకవరపాలెం మార్చి 8 ప్రభాతవార్త



మహిళలు అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేయూత పథకం తీసుకువచ్చారని తామరం వైసిపి సీనియర్ నాయకులు గొంతెన హరిబాబు తెలిపారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని తామరం గ్రామసచివాలయం ప్రాంగణంలో చేయూత లబ్ధిదారులు జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.తామరం సర్పంచ్ గొంతెన చెల్లారత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని హరిబాబు ఈసందర్భంగా మహిళలకు అందుతున్న పోత్సాహాలను వివరించారు.ఎన్నికల్లో ఇచ్చిన మాటకంటే రెట్టింపు పథకాలతో మహిళలకు అవసరమైన పోత్సాహాలు అందిస్తున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్‌రెడ్డి కే చెల్లిందన్నారు. గత ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన మాట నిలుపుకోకుండా మహిళలను దగా చేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉన్నారన్నారు. ప్రతీ మహిళ మరింత అభివృద్ధి సాధించాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే గెలిపించాలని హరిబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేయూత పథకం పొందిన ప్రతీ మహిళ జగన్ చిత్రపటాన్ని పాలాభిషేకం చేసారు.కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ అయ్యన్న వైసిపి గ్రామకమిటీ అధ్యక్షులు నారాయణరావు ఉపాధ్యక్షులు దొరబాబు సచివాలయ కన్వీనర్ మాధవి వైసిపి నాయకులు శ్రీను చేయూత లబ్ధిదారులు హాజరయ్యారు.

# శివోహం.. శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు అన్నదాన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని శైవక్షేత్రాలలో ఉదయం నుండే అభిషేకాలు పూజలు ప్రారంభమైనాయి. శివపంచాక్షరి మంత్రాలతో ఆలయాలు మారుమ్రోగాయి.రాజవొమ్మంగి మండలం జెడ్డంగి శ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామిఆలయంలో తెల్ల వారు జామునుండే భక్తులు మదేరువాగులో స్నానాలను ఆచరించి పూజలను చేయడం ప్రారంభించారు. స్నానఘట్టాలు భక్తులతో నిండిపోయాయి. పూజలకు భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎండతగులకుండా ప్రత్యేకంగా పందిర్లను కమిటీ ఏర్పాటు చేసారు. రోపేవంతెనపై అదికసంఖ్యలో భక్తులు జలపాతాలు వద్ద స్నానాలను ఆచరించారు. జెడ్డంగి ఆలయప్రాంగణంలో ఆలయధర్మకర్త కొంగర బాబ్జీధర కుటుంబీకులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో 11 వేల మంది బక్తులు



అన్నదానంలో పాల్గొని బోజనాలను చేసారు.జెడ్డంగి గ్రామానికి చెందిన పూర వీర్రాజు, కృష్ణవేణి దంపతులు ఆధ్వర్యంలో 3వేల మంది భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేసారు. బిజెపి నాయకులు తాము సూరిబాబు, భారతి, డి.వి.డి ప్రసాద్ ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు పులిహోరను వోడి శివప్రసాద్ పంపిణీ చేసారు.జెడ్డంగి పంచాయతీ కార్యదర్శి పావని, సచివాలయ ఉద్యోగులు ప్రసన్న, తేజశ్రీ, ఆనందకుమార్, నాగమణి వర్యవేక్షణలో వలంటీర్లు భక్తులకు త్రాగునీరుని అందించారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ, డా.నాగార్జున పర్యవేక్షణలో 100 మందికి వైద్యసేవలను సిబ్బంది అందించారు. ఈకార్యక్రమంలో మురళి, లక్ష్మణరావు, నూకాలమ్మ, శ్యామల్, చిన్నయ్యమ్మ, రమణ, పెద్దిరాజు, రాజులమ్మ, ఆశవర్కర్లు అరుణకుమారి, వసంతకుమారి, కృష్ణకుమారి పాల్గొన్నారు. రాత్రి రథంపై శ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఉత్సవమూర్తులతో ఊరేగింపు ఘనంగా జరిగింది. భక్తులు స్వామిని దర్శించుకొని పూజలను చేసారు. ఆలయం పరిసరాలు, స్నానఘట్టాలు, పార్కింగ్, ఊరేగింపు వద్ద సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాథరావులు భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా పోలీసుభద్రతా ఏర్పాట్లను చేసారు. రాజవొమ్మంగిలో రాజరాజేశ్వర సమేత రామలింగేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలు, కరుదేవపాలెం, వాతంగి, లబ్బర్తి, గొబ్బిలమడుగు, కిర్రాబు గ్రామాల్లో గల శివాలయాల్లో ఉదయం నుండే పూజలు ప్రారంభమైనాయి.



# మహిళా దినోత్సవంలో ఎంపిపికి సన్మానం

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కింద్ర రామాలయం వద్ద శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి మండలపరిషత్‌అద్యక్షురాలు గోము వెంకట లక్ష్మిని ఇరవై సంఘాలకు చెందిన మహిళలు సన్మానించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాదాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.అమ్మఒడి, చేయూత,జీరో వడ్డీ రుణాలు,మహిళల ఖాతాల్లోకి నేరుగా సొమ్ములు జమయ్యే పద్ధతి ఈప్రభుత్వంలో జరుగుతందన్నారు.ప్రజాప్రతినిధులుగా మహిళలకే అవకాశం కల్పించిందన్నారు. రాజుపూడి రత్నం, కూండ్రపు నూకాలమ్మ, బండి పార్వతి,కోసూరి మంగతాయారు, పసల రాజేశ్వరి, గడ్డం అమ్మాజీలను సన్మానాలను చేసారు.ఈకార్యక్రమంలో బండి పార్వతి, కాశీ, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు పిలుపు నిచ్చారు.శుక్రవారం రాజవొమ్మంగిలో సిఐటియు మండల అద్యక్షులు కలింకోట వెంకటలక్ష్మి అద్యక్షతన మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ మొదటి మహిళా దినోత్సవాన్ని 1909సం.లో ఫిబ్రవరి 28 తేదీన జరుపుకున్నారన్నారు. 1910సం.లో డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో క్లార్‌జెట్‌కిన్ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రతిపాదించారన్నారు.1977సం.లో యూఎన్ జనరల్ అసెంబ్లీ మార్చి ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించినప్పటి నుండి కొనసాగుతున్నాయన్నారు. అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, మిడ్డేమీల్స్ వర్కర్లు బారీ ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో చిన్ని కుమారి, రమణి, రాజేశ్వరి, చిన్నమ్ములు, మేరీ, రత్నం, భవాని, రాధ, లక్ష్మి, సత్యవతి, సరస్వతి, రామరాజు పాల్గొన్నారు.

# మండలంలో చేయూతలో 2,916 మంది రూ.5కోట్ల 43 లక్షలు

## ఏపిఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 2,916 మందికి రూ.5 కోట్ల43 లక్షలు నాలుగో విడత చేయూత ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఏపియం ఆదినారాయణ తెలిపారు. ఒక్కో మహిళకు చేయూతలో రూ.75వేలును ఒక్కో విడత రూ.18,500లు వంతున నాలుగో విడతతో లక్ష్యం పూర్తి అవుతుందన్నారు.

# స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం చోడవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం మార్చి 8వ తేదీన స్ఫూర్తిని నింపుతూ ర్యాలీ మరియు సభ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో మహిళ కార్మికులు ఉపాధ్యాయురాలు విద్యార్థినుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1910లో కోసన్ హేగన్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహాసభలో సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ పిలుపునిచ్చిన నాటినుంచి శ్రామిక మహిళ పోరాటాలకు సంకేతంగా మార్చి 8న నిర్వహిస్తోందన్నారు. కానీ పాలకవర్గాలన్నీ ఈ పోరాటస్ఫూర్తి సమాజంలో కానరానీయకుండా మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు వంటివి చేస్తూ మార్చి 8న స్ఫూర్తి నీరుగార్చుతున్నారన్నారు. ప్రధాన వక్త కె.గౌరీశంకర్ మాట్లాడుతూ కూలినాలి చేసి జీవించే వారి నుంచి సాఫ్టవేర్ ఉద్యోగుల వరకు సంక్షోభాలలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఈ వాస్తవాలు వారికి తెలియజేయకుండా టీవీ సినిమా వంటి మాధ్యమాలు సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయన్నారు. ఇప్పుడు కొత్తగా మతోన్మాదం కూడా ప్రజలను ముఖ్యంగా శ్రమజీవులను పక్కదోబ పట్టిస్తున్నారన్నారు. జనసాహితి రచయిత ఎ.రవిశంకర్ మాట్లాడుతూ ఏ సంక్షోభమైనా అంతిమంగా బలయ్యేది స్త్రీలేనని స్త్రీ పురోభివృద్ధికి మేధావులు ఎంతయినా కృషి చేయాలన్నారు. ఇందుకు జనసాహితి సదా సహకరిస్తుందన్నారు. నవయువ సమాఖ్య కన్వీనర్ పీ.భాస్కర్, ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సెలర్ రమణి లు మాట్లాడుతూ స్త్రీల సమస్యలను పరిష్కరించే వరకు కృషి చేయాల్సింది వుందన్నారు. స్థానిక ప్రభుత్వ హైస్కూలు నుంచి కొత్తూరు వరకు 50మంది తో ర్యాలీ మానవహారం నిర్వహించారు.

# శివరాత్రి సందర్భంగా వితరణగా వస్త్రాలు

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చోడవరంలో వున్న గౌరీశంకర దేవాలయం వద్ద యాచకులకు ఆలయం పనివారులకు దుస్తులు వితరణగా అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా తువ్వాళ్లు, లుంగీలు రూ.3010లు విలువ గల వస్త్రాలు మండల పరిషత్ రిటైర్డ్ అధికారి దొడ్డి నాగరాజు వితరణ చేశారు.

# శివనామస్మరణతో భక్తులతో పోటెత్తిన శివాలయాలు..

## వైభవంగా జరిగిన వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

కూనవరం, మార్చి 8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో నున్న శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. మండలంలోని అతి ప్రాచీన కుమార స్వామి గూడెం గ్రామ సమీపాన ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోనూ, స్థానికంగా శబరి, గోదావరి సంగమ స్థలం సమీపాన ఉన్న శబరి దుర్గాంబ సంగమేశ్వర స్వామి ఆలయంలోనూ తెల్లవారుజాము నుండే భక్తులతో పోటెత్తాయి. వేలాది మంది భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తిరునాళ్ళకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఆలయంలో పూజలు నిర్వహించి తెల్లవారుజామున జరిగిన వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. అలాగే శబరి దుర్గాంబ సంగమేశ్వర స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై రాత్రి జరిగిన శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీలు జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు.

# శంభో శివశంకర.. హరహర మహాదేవ..!

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

కొయ్యూరు, మార్చి8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగాయి. మండలం లోని కొయ్యూరు, పెదమాకవరం, ఎం.మాకవరం, శరభన్న పాలెం, గాదిగుమ్మి తదితర గ్రామాల్లోని శివాలయాలన్నీ శుక్రవారం తెల్లారుజామునుండే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కుటుంబీకులతో సహా తెల్లారుజామునే ఆలయాలవద్దకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి, ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. కొయ్యూరు, గాదిగుమ్మి శివాలయాలకు భక్తులతాకిడి మరింత ఎక్కువైంది. ఈ శివాలయాలకు మండలంలోని భక్తులేకాక చుట్టుప్రక్కల మండలాల్లోని భక్తులుసైతం వచ్చి పూజలు చేసారు. ఆలాగే శివాలయాలవద్ద భక్తులకు భారీఅన్నసంతర్పణలు నిర్వహించారు. కొయ్యూరు శివాలయంలో ఆలయకమిటి సభ్యులు, ధర్మకర్త, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ చేతులమీదుగా అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభించగా, వందలసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కాగా మూడురోజులపాటు శివాలయాల ప్రాంగణాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సవకమిటీల సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.





విశాఖ సాగర తీరంలో 39 ఏళ్ళుగా మహాశివరాత్రి సందర్భంగా మహాకుంభాభిషేకం ఘనంగా నిర్వహించిన నేపథ్యంలో కేంద్ర మాజీ మంత్రి డా.టి.సుబ్బరామిరెడ్డిని శుక్రవారం ఆధ్యాత్మిక సభ నిర్వహించు సందర్భంగా ఆయనను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ ఇతర నాయకులు, మహిళలు మర్యాదపూర్వకంగా కలిశారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# రేపు ఏజన్సీబంద్‌ను జయప్రదం చేయండి!

## గిరిజన సంఘంనేత సరుమూర్తి సూరిబాబు విన్నపం

కొయ్యూరు, మార్చి8, ప్రభాతవార్త



ఈనెల10న ఏజన్సీవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన బంద్‌ను అన్నివర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని గిరిజన సంఘంనేత సరుమూర్తి సూరిబాబు ఒకప్రకటనలో కోరారు. జిఒనెం.3ని పునరుద్ధరించాలని, గిరిజననిరుద్యో గులకై ప్రత్యేక డిఎస్సీ తీయాలని, బోయ వాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చవద్దంటూ, అలాగే ప్రభుత్వవెబ్‌సైట్‌లనుండి కొన్ని గిరిజనతెగలను తొలగించడాన్ని నిరశిస్తూ నిర్వహిస్తున్న ఈ బంద్‌లో అన్నిగిరిజనసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.బంద్ విజయవంతం చేసి ప్రభుత్వవిధానాలపై గిరిజనులకున్న వ్యతిరేకతను, అలాగే గిరిజనుల ఐక్యతను చాటిచెప్పాలని సూరిబాబు కోరారు.

# రేవళ్లలో భక్తిశ్రద్ధలతో శాంతిదుర్గమ్మతల్లి వార్షికోత్సవం

కొయ్యూరు, మార్చి8, ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని రేవళ్లలో శాంతి దుర్గమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వార్షికోత్సవం సంధర్భంగా గతమూడురోజులుగా గ్రామంలో వివిధ ప్రత్యేక పూజాకార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వార్సికోత్సవం సందర్భంగా ఆలయంవద్ద ప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహించగా, చుట్టుప్రక్కల గ్రామాలనుండి భక్తులు పెద్దఎత్తున హాజరై, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఆలయంవద్ద పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం గ్రామంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి భారీ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని అపోలో వద్ద అందోళన

ఆరిలోవ, మార్చి 8, ప్రభాతవార్త



అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతి చెందారని, తన కుటుంబానికి అపోలో యాజమ్యానం న్యాయం చేసే వరకు అందోళన కొనసాగిస్తామని శుక్రవారం ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబ సభ్యులు అందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం జిల్లా అరికితోట ప్రాంతానికి చెందిన మిత్తిపాటి కోటేశ్వరరావు (62) అనే వ్యక్తి డిసెంబర్ 19న కడుపులో నీరు చేరిందని అనారోగ్యంతో ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ సుమన్ పర్యవేక్షణలో ఆసుపత్రిలో వైద్యం అందించి కడుపులో చేరిన నీరును తొలగించారు. అనంతరం ఇంటికి వెళ్ళిన కోటేశ్వరరావు మరుసటి రోజు తిరిగి కడుపు నొప్పి రావడంతో అపోలోలో చేరారు. అప్పటి నుండి సుమారు రెండు నెలలు పాటు వైద్యం అందించిన ఫిబ్రవరి 20న ఆయన ప్రాణాలు కోల్పోయారు. కడుపులో నీరుతీసే క్రమంలో వైద్యులు చేసిన పొరపాటు కారణంగా కడుపులో ఇంటర్నల్ బ్లీడింగ్ అయ్యి రక్తం గడ్డకట్టుకు పోయి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు అనుమానిస్తున్నారు. వైద్యులు,సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే సుమారు రెండు నెలలు ఎంఐసియులో ఉంచి చికిత్స అందించారని, తన భర్త మృతికి అపోలో వైద్యులే కారణమని, మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆసుపత్రి వద్ద అందోళనకు దిగారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

## తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించి పూజలు ఆలయాల వద్ద అన్నదానం -భక్తులకు స్వామివారి ప్రసాదాలు

చింతూరు డిశంబర్ 08ప్రభాతవార్త



శివరాత్రి పరువదినాన్ని పురస్కరించుకోని విలీన మండలాల్లో శైవక్షేత్రాలు శివనామస్మణతో మారుమ్రోగాయి.గోదావరి,శబరి నదుల్లో తెల్లవారుజామునుంచే పుణ్యస్నానాలు అచరించి మొక్కులు చెల్లించి స్వామివారికి పూజలు చేశారు.చింతూరు మండలం వీరాపురం గ్రామం వద్ద ఉన్న స్వయంభూగాదే రామలింగేశ్వర స్వామి ఆలయం మూడు రాష్ట్రాల భక్తులతో కిటకిటలాడింది,శివాలయం వద్ద గతంకు భిన్నంగా దాతలు ఏర్పాట్లు చేపట్టారు .కాళేశ్వరంకు చెందిన బ్రహ్మకుమారీస్ మటం వారిచే దేశంలోని అన్ని శివాలయాల మోడల్ శివలింగాలను ఇక్కడ ప్రదర్శించారు .శివలిం గాలను సందర్శించిన భక్తులకు ప్రసాదాలు ,బుక్‌లెట్స్ అందజేశారు.ఆలయం వద్ద వచ్చిన భక్తులకు భద్రాచలంకు చెందిన యడ్లపల్లి రామారావు,రెడ్డి సతీష్‌కుమార్,పసుపులేటి రామకృష్ణలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రంపేట గ్రామానికి చెందిన వెంకన్న, హరినాద్, దుర్గ,సాయి,పండు తదితరు లు పులిహోర ,మజ్జిక ప్యాకెట్లను పంపిణి చేశారు.డిప్యూటి డియం అండ్ హెచ్‌వో డా॥పుల్లయ్య



నేతృత్వంలో వైద్యఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేశారు.స్వామివారిని చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా ,చింతూరు సిఐ గజేంద్రా,యస్.ఐ.శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకోని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టారు.

# చింతూరు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చింతూరు డిశంబర్ 08ప్రభాతవార్త




అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని చింతూరులో ఘనంగా నిర్వహించారు.చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సందర్బంగా మహిళా ఉద్యోగులు రోగులకు పాలు ,పండ్లు,బ్రెడ్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో మహిళా ఉద్యోగులు వాసం సుజాత,మిడియం సుజాత, తులసి,కవిత,సీత,మీనాలక్ష్మి, పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి చింతూరు టిడిపి వితరణ



చింతూరు డిశంబర్ 08ప్రభాతవార్త

మండలంలోని కుమ్మూరు గ్రామ ములో అనిగ ప్రసాద్ అనే గిరిజనుడి ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది.దాంతో ఆ కుటుంబానికి మండల టిడిపి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేసిన మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమములో టిడిపి నాయకులు చిన్నారెడ్డి, శీలం తమ్మయ్య, తుర్రంచిన్న ముత్తయ్య పాల్గొన్నారు. బహుమతులను పొందుతారు.నగరంలో మా ఫ్లాగ్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ సామ్సంగ్ ఒపెరా హౌస్‌కి ఆరేళ్ళ అద్భుతమైన స్పందనను అనుసరించి, బెంగుళూరులోని మాల్‌ఆఫ్ ఆసియాలో మరో ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను పరిచయం చేయడం పట్ల మేం సంతోషిస్తున్నామని శాంసగ్ ఇండియా డి2సి బిజినెస్ వైస్‌ప్రెసిడెంట్ సుమిత్ వాలియా చెప్పారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అరకులోయ, మార్చి 8, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చొంపి పంచాయితీ పరిధిలో శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోరాటంలో పుట్టుకొచ్చిందని అన్నారు. అమెరికా న్యూయార్క్ నగరంలో ఒక కుట్టు మిషన్ పరిశ్రమల పోరాటం మొదలైందని, కనీస వేతనాలు, 8 గంటల పని, లైంగిక వేధింపుల ఆపాలని, మహిళకు ఓటు హక్కు కల్పించాలని పెద్ద ఎత్తున పోరాటం చేశారని తెలిపారు. ఆ పోరాటం నుంచి పుట్టుకొచ్చిందే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు కనీసం ఓటు హక్కు లేక, గుర్తింపు లేక, సమాన పనికి సమాన వేతనం లేక ఇబ్బందులు పడేవారన్నారు. నేడు అనేక రంగాల్లో అభివృద్ధి పదంలో మహిళలు ముందుకి వెళ్తున్నారని, వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు స్త్రీలు సకల రంగాలలో సమున్నత స్థానాల్లో విశేష కృషి సాధిస్తున్నారని తెలిపారు. కుటుంబ నిర్వహణ భద్రత లేకపోవడం స్త్రీల ఉపాధికి ఆటంకంగా మారయని అన్నారు. విసుగు పుట్టించే ఇంటి పని, బిడ్డల పెంపకం తదితర గృహ సంబంధిత పనులు సామాజికరణ చెందాలని గురజాడ ప్రకటించారన్నారు. సమాజంలో పురుషాధిపత్య భావజాలంపై యుద్ధం జరగాలని, మార్పు రావాలని, స్త్రీల శ్రమను కారు చవకగా దోచుకుంటున్న పెట్టుబడిదారీ వర్గం కు సహకరిస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాలన్నారు. అట్టహాసంగా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన 33శాతం మహిళా బిల్లు అలంకారణా ప్రాయంగానే మిగిలిపోయిందని చెప్పారు. బేటి బచావో బేటి పడావో నినాదం గానే మిగిలిపోయిందని, నాడు సమాజం కోసం, వేతనం కోసం, లైంగిక వేధింపుల కోసం పోరాటం చేశారని, నేడు అవే సమస్యలతో స్త్రీల సతమతమవుతున్నారని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక ఈవెంట్ కాదని, ఒక పోరాటంకు చిహ్నమన్నారు. కాగా గ్రామ గ్రామాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టత చెప్పాలన్న ఉద్దేశంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సన్యాసమ్మ, మండల కమిటీ సభ్యులు లక్ష్మి, రాధా, సుందరమ్మ, నేలమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## కృష్ణకుమారి సేవలు అమోఘం



అరకులోయ, మార్చి 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె కృష్ణకుమారి సేవలు అమోఘమని మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుష్మిత కొనియాడారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కృష్ణకుమారిని మండలానికి చెందిన పలువురు మహిళలు, సర్పంచ్ పెట్టేలి సుస్మిత, పద్మాపురం పంచాయతీకు చెందిన పలువురు పాలకవర్గం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో కృష్ణకుమారి చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరువలేనివన్నారు. మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆమెకు తమ ప్రోత్సాహం, సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. తాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్ఆర్‌ఏసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చొంపి, ఎండపల్లివలస గ్రామాల చెందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేసినట్లు కృష్ణకుమారి ఈ సందర్భంగా తెలిపారు.

## మహాశివరాత్రి మొదటి రోజు పోటెత్తిన భక్తులు



గొలుగొండ, మార్చి 8, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ధార మఠం శ్రీ ఉమా ధారమల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ప్రకృతి పరవశంగా కొలిచే దార మల్లేశ్వర స్వామి ఆలయానికి మొదటి రోజు భక్తులు భారీగా తరలి వచ్చారు. జలపాతాలు వద్ద పుణ్యస్నాన ఆచరించి ధ్యాన శివుడిని దర్శించుకుని, ఆలయంలో పరమేశ్వరుని శివలింగాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ తరఫున ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. డి.ఎస్.పి ఆర్ఆర్ మోహన్ బందోబస్తును పరిశీలించారు. రూరల్ సీఐ హరి ఆధ్వర్యంలో గొలుగొండ ఎస్సై కృష్ణారావుతోపాటు కృష్ణాదేవి పేట, నాతవరం, నర్సీపట్నం రూరల్ ఎస్సైలు ప్రత్యేక బందోబస్తుగా ధారమఠంలో విధులు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లి సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఆదపు రెడ్డి నాయుడు, నిద్ర అప్పలనాయుడు, అన్న సందర్భంగా భాగస్వామిలైన జక్కు శ్రీనుతో పాటు కొత్తపాలెం గ్రామానికి చెందిన యువకులు, పాత మల్లంపేట సర్పంచ్ గద్దం ఆనంద్ ఆదిలక్ష్మితోపాటు పాలు స్వచ్ఛందంగా భక్తులకు సేవలు అందించారు.

## కొత్త మల్లంపేటలో ఎన్నికలపై పోలీస్ అవగాహన కార్యక్రమం



గొలుగొండ, మార్చి 8, ప్రభాతవార్త

ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాల్లో సమన్వయం పాటించాలని ఏటువంటి తగాదాలకు దిగవద్దని గొలుగొండ ఎస్సై బి కృష్ణారావు అన్నారు. కొత్త మల్లంపేట గ్రామంలో ఇరు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామ పెద్దలు పార్టీ ముఖ్య నాయకులు సమన్వయంతో మెలగాలని సూచించారు. ఇటువంటి కవ్వింపులకు పాల్పడవద్దని, వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత దాడులకు దిగవద్దని ఇతవు పలికారు. అలాగే గ్రామంలో ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు గాని, సారా నియంత్రణ అరికట్టాలని అన్నారు. గ్రామంలో ఏ విషయం జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామ పెద్దలంతా ఏకతాటిగా నడవాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ముందస్తు అవగాహనగా హెచ్చరికలు చేస్తున్నామని ఎస్సై అన్నారు. సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు, టీడీపి నాయకులు చిటికెల సాంబమూర్తి, ఎంపీటీసీ ఎర్రి నాయుడు పాటు ఇరు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పిసిఎల్‌లో ప్రమాదం

### ఇద్దరు కార్మికులకు గాయాలు -భయాందోళనకు గురైన స్థానికులు

గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త

హిందూస్థాన్ పెట్రోలియం కర్మాగారం (విశాఖ రిఫైనరీలో) ప్రమాదం జరిగింది. డిహెచ్‌టి, ఎస్ఆర్‌యు విభాగాలలో శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులు గాయాలు పాలయ్యారు. వేడి నీళ్లు లీకవడం వలన ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న యాజమాన్యం హుటాహుటిన చికిత్స కోసం నగరంలోని ప్రయివేట్ హాస్పిటల్‌కు క్షతగాత్రులను తరలించారు. కాగా ఈ ప్రమాదంతో పారిశ్రామిక వాసులు ఒక్కసారి భయాందోళనకు గురయ్యారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంస్థలో జరిగిన ప్రమాదం చాలా చిన్నదానికి, చిన్న గాయాలు కాస్తు, పెద్దగా ఎవరికి ఎటువంటి నష్టం లేదని, అయినా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, స్థానికులు సహకరించాలని కోరుతూ హెచ్‌పిసిఎల్ యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. అయితే ఈ ఘటన పై పూర్తి వివరాలు సంస్థ వెల్లడించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరచూ జరుగుతున్న ప్రమాద ఘటనలను సంస్థ దాచి కార్మికులను, స్థానికుల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని తక్షణమే సంస్థ చర్యలపై కలెక్టర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## పోలీసు స్టేషన్ ఎదుట గొంతు కోసుకున్న వ్యక్తి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్ ఎదుట ఓ వ్యక్తి గొంతు కోసుకున్న ఘటన శుక్రవారం పిఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగింది. పోలీసుల సమాచారం మేరకు సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీకి చెందిన జి.వెంకట రమణ మద్యం సేవించి ద్విచక్రవాహనం నడుపుతూ కార్‌షెడ్ వద్దకి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. దీంతో పోలీసులు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం 7.30గం.కి వెంకటరమణ పోలీసు స్టేషన్ వద్దకి వచ్చి బండి అడిగాడు. ఎస్ఐ వచ్చిన తర్వాత పత్రాలు పరిశీలించి వాహనం ఇస్తామని సిబ్బంది చెప్పారు. దీంతో కోపంతో పక్కనే ఉన్న అతడి ద్విచక్ర వాహనం వద్దకి వెళ్లి ఒక్కసారిగా బ్లేడుతో గొంతు కోసుకున్నాడు. రక్తస్రావం కావడంతో పోలీసులు తక్షణమే స్పందించి సమీపంలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రాణాపాయం లేకపోవడంతో వైద్యులు డిశ్చార్జ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా దామెర్ల రామారావు జయంతి

గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త



ప్రముఖ భారతీయ చిత్రకారులు దామెర్ల రామారావు జయంతి ఉత్సవాలు మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దామెర్ల రామారావు చిత్రపటానికి పూల మాలలు ప్రముఖ పాత్రికేయులు ఎస్. చలపతిరావు వేసి మాట్లాడుతూ రాజ మండ్రిలో జన్మించిన దామెర్ల చిన్నతనం నుండి చిత్రకళలో అద్భుత ప్రతిభను చూపించారని అన్నారు. దామెర్ల 28 ఏళ్లకే కన్ను మూశారని, అయితే ఆయన చిత్రాలు కళాభిమానుల ఆయన పేరు మీద రాజమండ్రిలో ఆర్ట్ గ్యాలరీ ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శ్రీనివాస మనోహర్, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై వేషంలో నిరుద్యోగులకు టోకరా

### రైల్వేలో ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.3కోట్లు వసూలు -ప్రియురాలితో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా టోపీ -పోలీసులను ఆశ్రయించిన బాధితులు -రంగంలోకి దిగిన పెందుర్తి, టాస్క్ ఫోర్స్ పోలీసులు -నెల రోజులుగా నిందితులకై వేట -పోలీసుల అదుపులో నిందితులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఖాకీ దుస్తుల్లో ఓ నకిలీ పోలీస్ ప్రియురాలితో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా సంచరించి నిరుద్యోగులకు రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మించి సుమారు రూ. 3 కోట్లకు టోకరా వేశాడు. నిజంగానే రైల్వే బోర్డు నిర్వహించినట్టుగా నిరుద్యోగులకు రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు చేయించాడు. నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ కూడా పోస్ట్ ద్వారా పంపించాడు. చివరకు మొత్తం వసూలు చేసుకొని చెక్కేశాడు. రోడ్డున పడ్డ బాధితులు నకిలీ పోలీస్‌ని కనిపెట్టి డబ్బులు ఇవ్వమని ప్రశ్నించగా తుపాకీతో బెదిరించడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. నెల రోజులుగా నకిలీ పోలీస్ కోసం వేట సాగించి చివరకు ప్రియురాలితో సహా నిందితుడిని అదుపులోకి తీసుకొన్నారు. పోలీసుల సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం శేఖరుపురానికి చెందిన హనుమంతు రమేష్ కుమార్ (37) తన కుటుంబంతో పెందుర్తి పీఎస్ పరిధిలో పులగనిపాలెం ప్రాంతంలో నివాసముంటున్నాడు. తాను విశాఖ టూటౌన్ ఎస్ఐనంటూ ఎస్సార్నగర్, దుర్గానగర్ ప్రాంత వాసుల్ని పరిచయం చేసుకునేవాడు. నిత్యం యూనిఫాంలోనే కార్లలో తిరుగుతుండడంతో జనం కూడా అతడ్ని పోలీసనే నమ్మేశారు. అదే ప్రాంతానికి చెందిన పెయింటర్ దుంపల కృష్ణారావు (36)ను కూడా రమేష్ పరిచయం చేసుకున్నాడు. భార్య మామ డీఆర్ఎం తన భార్య సరితకు మామ పరుసైన వ్యక్తి సికింద్రాబాద్లోని డీఆర్ఎంగా పని చేస్తున్నారని, ఆయన త్వరలో రిటైర్ అయిపోనున్నారని రమేష్ అందర్నీ నమ్మించాడు. రైల్వేలోని గ్రూప్-సీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటే ఆ డీఆర్ఎం పని చేసి పెడతారని నమ్మబలికాడు. దీంతో కృష్ణారావు తన కుమారుడు దుర్గాప్రసాద్కు ఉద్యోగం అడిగాడు. 18ఏళ్లు నిండకపోయినా తాను సిఫారుసు చేసి ఉద్యోగం ఇప్పిస్తానని రమేష్ చెప్పడంతో దఫదఫాలుగా డబ్బులివ్వడం మొదలెట్టాడు. కృష్ణారావు తన స్నేహితులు, బంధువులకు కూడా ఈ విషయం చెప్పడంతో వారు కూడా రమేష్ మాటల్ని నమ్మి మొత్తం 12 మంది వివిధ ధఫాల్లో రూ. 85 లక్షల వరకు వివిధ రూపాల్లో ఇచ్చారు. వీరందరికీ రైల్వే అంటూ ఫేక్ మెయిళ్లు వచ్చేవి. ఆ తర్వాత విజయవాడలోని ఐశ్వర్య లాడ్జీలో నిరుద్యోగ అభ్యర్థులతో పరీక్షలు రాయించాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు వాళ్లందరికీ ఫేక్ అప్పాయింట్మెంట్ లెటర్లు కూడా ఇప్పించాడు. శ్రీకాకుళం జిల్లా కు చెందిన లుకలాపు సాయిప్రవీణ అలియాస్ శ్రావణి (రమేష్ ప్రియురాలిగా అనుమానం)ని డీఆర్ఎం పీఏగా అందరికీ పరిచయం చేశాడు. ఆమె కూడా అచ్చం రైల్వే లేటర్ల మాదిరి అందరికీ కాయితాలివ్వడం, ఇంటర్వ్యూలు చేయించడం వంటివి చేసేది. అనంతరం అభ్యర్థుల్ని సికింద్రాబాద్ తీసుకు వెళ్లి అక్కడి సంతోష్ లాడ్జీలో కూర్చోబెట్టి డీఆర్ఎంతో మాట్లాడిస్తామంటూ 10రోజులు కాలయాపన చేశారు. అట్నుంచటే రమేష్ కుమార్ పరారైపోయాడు. బాధితులు తమ వద్ద ఉన్నఆధారాలతో అక్కడి డీఆర్ఎం కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా అవన్నీ నకిలీవని తేలింది. దీంతో తాము మోసపోయామనుకుంటూ బాధితులు విశాఖ పోలీసుల్ని ఆశ్రయించారు. ప్రియురాలితో పోలీస్ గెటప్ రమేష్ కుమార్ అందర్నీ నమ్మించేందుకు తన భార్య సోదరి, మరో మహిళ (ఇద్దరు పిల్లలున్నారమేష్ ప్రియురాలిగా చెప్పుకొంటున్న మహిళ)ను కూడా రంగంలోకి దించాడు. వారిలో ఒకరికి పోలీస్ యూనిఫాం వేయించి రమేష్ అందర్నీ నమ్మించేవాడు. ఇదిలా ఉంటే తమకు ఉద్యోగం వద్దని, ఇచ్చిన డబ్బు తిరిగిచ్చేయాలంటూ కృష్ణారావు సహా బాధితులు రమేష్ను డిమాండ్ చేయడం మొదలెట్టారు. రమేష్ స్వస్థలానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. దీంతో ఓ రోజు రమేష్, యూనిఫాంతో వచ్చి తన స్వస్థలంలో ఎందుకు హడావుడి చేశావంటూ కృష్ణారావు నుదుటిపై గన్ పెట్టి చంపేస్తానంటూ బెదిరించాడు. డబ్బులు వెనక్కు ఇచ్చేది లేదంటూ కృష్ణారావు వద్ద ఉన్న మరో రూ. 10వేలు కూడా లాక్కున్నాడు. దీంతో భయపడిపోయిన కృష్ణారావు మెల్లగా తేరుకుని పోలీసుల్ని ఆశ్రయించాడు. సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్, పెందుర్తి పోలీసులు హైదరాబాద్లో తలదాచుకున్న రమేష్‌తో పాటు ఆయన ప్రియురాల్ని కూడా అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. రమేష్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## మహిళా అభ్యున్నతికి సీఎం జగన్ కృషి : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

సీఎం జగన్ మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి కళావతి, ఎమ్మెల్యే గణేష్ నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఆహ్వానించి ప్రత్యేకంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళల పేరుతో ఇవ్వటం ద్వారా వారికి ఆర్థికంగా చేయూత లభిస్తున్నదని చెప్పారు.

## ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

అమెరికన్ తెలుగు ప్రొగ్రెసివ్ అసోసియేషన్(ఆప్తా) వారు 10న ఉదయం 9గం.కు ఎంవిపి కాలనీ, విశాఖపట్నంలోని ఆళ్వారుదాసు విద్యాసంస్థ ఐఐఎం కళాశాల వేదికగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ప్రతి ఏటా ఇచ్చే స్కాలరుషిప్పులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమమునకు అతిథులుగా జేడీ లక్ష్మీనారాయణ, నందూరి సాంబశివరావు, సుంకరి రాజేంద్ర, దిలీప్ చక్రవర్తి బైరా విచ్చేయుచున్నారని ఆప్తా సంస్థ ప్రెసిడెంట్ త్రినాధ్ ముద్రగడ, ఆప్తా జాబ్స్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ సుంకరి, ఎఎస్ఈపీ చైర్మన్ అనీల్ కుమార్ వీరిశెట్టి తెలిపారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలనుండి ఎంపికచేయబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందించబడును. ఈ కార్యక్రమమునకు సమన్వయకర్తలుగా సుహాస్ బలిరెడ్డి, నవీన్‌కుమార్ పాశంలు వ్యవహరిస్తారు.

## ఉచితంగా బాలికకు వైద్యం అందించిన డా.మల్లిఖార్జునరావు



నర్సీపట్నం, మార్చి 8,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మం డలం ఏబులం సమీపంలోని కుమ్మరవీధి గ్రామా నికి చెందిన గెమ్మల గంగరాజు, శైలు దంపతులకు చెందిన నాలుగేళ్ల చిన్నారి శ్రీనిధి బ్లడ్ ఇన్ఫెక్షన్తో చాలా సీరియస్ కండీషన్కు చేరుకొంది. ఈ విష యాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు టి.మల్లేష్ తెలియజేయగా వెంటనే నర్సీపట్నం ఉమానారాయణ చిన్న పిల్లల వైద్యులు డా.పుల్లేటికుర్తి మల్లిఖార్జున్కి వారి దీన పరిస్థితిని తెలిపారు. దానికి చలించిన డాక్టర్ తీసుకొని ఆవాలని సూచించారు. ఎటువంటి రూమ్ రెంట్ ఫీజులు, హాస్పటల్ సర్వీసింగ్ ఫీజు తీసుకోలేదు. మెడికల్ ఖర్చులకు మాత్రమే చూసుకోవాలని చెప్పారు. వెంటనే హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు మల్లేష్ కొంత మంది దాతలను సంప్రదించగా మెడిసెన్ కు అయ్యే ఖర్చును భరించారు. దయా హృదయంతో ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని ఐదు రోజులుగా మంచి చికిత్స అందించిన డాక్టర్ మల్లిఖార్జున్కి, అలాగే పాప పరిస్థితిని తెలపగానే మెడిసెన్ ఖర్చులకు రూ. 5వేలు సహాయం అందించిన దాతలకు నా రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మల్లేష్ అన్నారు. అలాగే రక్తపరీ క్షల విషయంలో తక్కువ అమోంట్ని తీసుకున్న సంపత్ వినాయక ల్యాబ్ ఇన్‌చార్జ్ చిన్నాకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాపకు డిచార్జ్ అయిన తర్వాత బట్టలు, పండ్లు ఇచ్చి ఇంటికి పంపించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రంజిత్, దావీద్, మత్యరాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు




గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త

గాజువాకలో బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఆర్గనైజర్ మనీ అక్కయ్య నేతృత్వంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు గాజువాక బీసీ రోడ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఆహ్వానితులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నీ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహ్వానితులు మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ శివరాత్రి మహోత్సవ సందర్భంగా లయకారుడైనటువంటి మహా శివునికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు మహా కుంభాభిషేకాలు నిర్వహించడం లోక కళ్యాణం కోసంపై సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని ఎంతో దైవభక్తితో ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా జరిపించడం చాలా ఆనందదాయకమని ఈ సంస్థ సుమారు 150 దేశాలలో విస్తరించి శివుని యొక్క విశిష్టతను తెలియజేయడం చాలా ఆనందదాయకంగా ఉందని వక్తలు సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సంస్థ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహా శివుని దర్శించుకుని ధన్యులయ్యారు.

## దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాలి

గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త



దేశాభివృద్ధిలో మహిళలు తమ వంతు పాత్ర పోషించాలని, దేశం త్వరితగతిని ప్రగతి సాధించడానికి మహిళలపై అన్ని రంగాలలో మరింత పెట్టుబడి పెట్టాలని ప్రముఖ చిత్రకారులు పాత్రికేయులు ఎస్. చలపతిరావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ స్త్రీ పురుషులు ఇద్దరూ సమానంగా హక్కులను అనుభవిస్తూ, బాధ్యతలను నిర్వహించాలని అన్నారు. సమావేశంలో గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, ప్రముఖ చిత్రకారులు శ్రీనివాస్ మనోహర్, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, అనసూయ దేవి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా భాగ్యలక్ష్మిని, అనసూయను అంతా సత్కరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మహిళా నిష్ణాతులకు సత్కారం



గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత గాజువాక పంతులు గారి మేడ వద్ద గల బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలువురు మహిళలను శుక్రవారం సత్కరించి గౌరవించారు. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ పై వంద రూపాయలు సబ్సిడీ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా శక్తిని మించింది మరేదీ లేదన్నారు. మహిళాభ్యున్నతే లక్ష్యంగా ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వివిధ రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారిని సత్కరించటం ఆనందంగా ఉందన్నారు. అవార్డులు అందుకున్న వారిలో లాబాల భవానీ (సంగీతం), జి రమ్య(ఆటో డ్రైవర్), రాయప్రోలు రాధ(నృత్యం, కోలాటం), పి లక్ష్మీ స్వాతి(క్లాసికల్ మ్యూజిక్), చుండూరి సత్యశ్రీ(విద్యా రంగం), పేర్ల దేవి(సోషల్ వర్కర్), శిరీష(పత్రిక రంగం), ఎస్ భారతి (చేతి వృత్తులు) ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, సిరసపల్లి నూకరాజు , యల్లాజీరావు, సోంబాబు, నాయకురాలు రోహిణి, పద్మ, భువనేశ్వరి, అమ్మాజీ, లలిత, జ్యోతి, మాధవి, తేజశ్వి, శశిధరన్ పిళ్లై,రవి,పేర్ల అప్పారావు, వెంకటరమణ, సత్యారావు, తాతారావు, అప్పలరాజు, సత్తిబాబు, రమణ, ఈశ్వరరావు, కృష్ణంరాజు, రంజిత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాజువాక నియోజకవర్గం టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, గాజువాక యువ నాయకులు తిప్పలదేవన్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మహిళలకు రాజకీయ పదవులు, వివిధ అభివృద్ధి పథకాలకుగాను ఎక్కువగా మహిళలను గుర్తించి గౌరవించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పలువురు మహిళలకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత బొడ్డు, నరసింహ పాత్రుడు, ఇమ్రాన్, నాయకులు రోజా రాణి, ధర్మాల శ్రీను, భోగాది సన్నీ, గౌస్,రాజాన వెంకటరావు, బొడ్డు గోవిందు, చిత్రాడ రమణ యువశ్రీ, గంగ భవాని, ప్రమీల, లలిత, శిరీష కనకలక్ష్మి, కరణం లక్ష్మి, దుర్గమ్మ, మంజుల,జిత్తు లక్ష్మి, సోనీ, రమాదేవి, అన్నపూర్ణ, సూర్య,బుజ్జి, ఆశ, ముస్లిం డైరెక్టర్ సురాని, అధిక సంఖ్యలో మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు



గాజువాక, మార్చి 8,ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా గాజువాక, పశ్చిమ నియోజకవర్గంలోని శైవక్షే త్రాలు భక్తులతో కిటకిటల్లాడాయి. శుక్రవారం ఆయా ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలతో శైవక్షేత్రా ల్లో భక్తులు ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణలతో భక్తులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. మహా శివరాత్రిని పురస్కరించుకొని తెల్లవారుజామున నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అప్పికొండ ఆలయంలో సోమశేఖర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింధియాలోని ఆలయంలో తొలి పూజలు నిర్వహించారు. గాజువాకలోని ఉమా రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణతో ఆలయాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. రథోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

## తానా బోర్డ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన డా.నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి



విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లో ప్రతిష్టాత్మకమైన బోర్డ్ చైర్మన్ పదవికి డా.నాగేంద్ర శ్రీనివాస్ కొడాలిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన బోర్డ్ సమావేశంలో బోర్డ్ చైర్మన్‌ను, కార్యదర్శిని, కోశాధికారిని సభ్యులు ఎన్నుకున్నారు. బోర్డ్ కార్యదర్శిగా లక్ష్మీదేవినేని, కోశాధికారిగా జనార్దన్ (జానీ) నిమ్మలపూడి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అవును... చిరకాల ప్రత్యర్థులు కలిశారు

### దాడి నివాసానికి వెళ్లిన కొణతాల -వైరల్‌గా మారిన అపురూప కలయిక

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

సుమారు నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రత్యర్థులు ఎట్టకేలకు కలిశారు. మాజీ మంత్రిలు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ మద్య రాజకీయ వైరం అందరికీ తెలిసిందే. వాస్తవానికి ముందు వీరిద్దరిదీ గురుశిష్యుల బంధం. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో దాడి లెక్చరర్‌గా పని చేసేటపుడు కొణతాల విద్యార్థి అనకాపల్లి శాసనసభ్యునిగా దాడి హయాంలో వర్తక సంఘం విషయంలో 1987లో విభేదాలు ఏర్పడ్డాయి. కొణతాల తెలుగు దేశంకు ప్రత్యర్థి పార్టీగా ఉన్న కాంగ్రెస్‌లో చేరడం, ఎంపీగా గెలుపు సాధించడం తెలిసిందే. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు నియోజకవర్గాన్ని శాసించేవారు. ఈ నేపథ్యంలో వీరి మధ్య రాజకీయ శత్రుత్వం పెరుగుతూ వచ్చిందే తప్ప తగ్గుముఖం పట్టలేదు. 2009 లో అనకాపల్లి నుంచి దాడి, కొణతాలతో పాటు గంటా శ్రీనివాసరావు కూడా బరిలోకి దిగారు. ముక్కోణపు పోటీ నెలకొనడంతో కొందరు నాయకులు వీరిద్దరినీ ఒకటి చేసి గంటాను ఓడించాలని తలపోసారు. కాని ఈ ప్రతిపాదనను దాడి, కొణతాల కూడా తోసిపుచ్చారు. అధికారం కంటే రాజకీయ వైరానికే ప్రాధాన్యత ఇచ్చిన వీరు ఇరువురు ఇపుడు కలవడం వైరల్‌గా మారింది. శుక్రవారం కొణతాల దాడి నివాసానికి వెళ్లారు. ఆయనను దాడి సాదరంగా ఆహ్వానించారు. ఇద్దరూ కొంతసేపు రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడుకున్నారు. తెలుగు దేశం, జనసేన పార్టీలకు ఉమ్మడి శత్రువైన వైసీపీ విషయంలో కలిసి పనిచేయాలని వీరు నిర్ణయం తీసుకోవడంతో వారి అనుచరవర్గాలు హర్షధ్వానాలు చేశారు.

## 19వ వార్డు నుండి 1200 మంది వైస్సార్సీపీలోకి భారీ చేరికలు..

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డ్ ఇన్‌చార్జ్ సూరడ వెంకటలక్ష్మి దాస్ సమక్షంలో శుక్రవారం స్థానిక జీవీఎంసీ19వవార్డ్ వాసవానిపాలెం, శివగణేష్ నగర్, జాలరి ఎండాడ ప్రాంతానికి చెందిన శివ గణేష్ నగర్ గ్రామ పెద్ద కొసరాజుతో పాటుగా 1200మందికి పైగా శుక్రవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి జాలరి ఎండాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయిన వారినీ ఎంవివి అభినందించారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి వార్డులో ఉన్న స్థానికులు వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు. వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సీనియర్ నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించారని, ఇప్పటికే 19 వార్డులో కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాలు అభివృద్ధి,సామాజిక భవనాల అభివృద్ధి, మత్స్యకారులకు నెట్ రిపేర్ సెంటర్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో గడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధిని గమనించి రానున్న ఎన్నికలలో ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైసిపి అధ్యక్షుడు వాడమోదుల గణేష్, గ్రామ పెద్దలు తెడ్డు రామారావు, తెడ్డు గురుమూర్తి, బొమ్మిడి దాసు పేర్ల రాజారావు, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహ్రా వసంత అధిక సంఖ్యలో మహిళలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు నూకతాత సంబరానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

మత్స్యకారులు కులదైవమైన నూకతాత సంబరానికి సంబంధించి కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సంబరానికి సంబంధించి ఇప్పటికే దేశం నలుమూలల నుంచి ఉన్న మత్స్యకారి కుటుంబాలు మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చేరుకుంటున్నారు. ఈ సంబరం ఘనంగా నిర్వహించేందుకు భక్తులు ఆకట్టుకునే విధంగా భారీ విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఈ ఉత్సవ నిర్వహించేందుకు మత్స్యకారులు శివరాత్రి మరుసటి రోజుకి సిద్ధం చేస్తారు. శనివారం రాత్రి భక్తులు జాగారం చేసి ఆదివారం ఉదయం గ్రామానికి శివారులో ఉన్న బోయపాటి తీరంలో నూకతాత కు శ్రావణమాచరించి అక్కడి నుంచి ప్రతిమలను తీసుకొని గుడికి బయలుదేరుతారు. ఆ సమయంలో నూకతాత కాళ్లపై నుండి దాటే సన్నివేశంలో భక్తులు రోడ్లపై పడుకుని స్వామివారికి ఎదుటి పడతారు వారిపై నుంచి నూకతాత ప్రతిమలు పట్టుకొని పూజారి నడిచి వెళ్తారు. ఇది ఈ నూకతాత పండుగ ఆచారం దీన్ని చూసేందుకు నూక తాత ఆశీస్సులు పొందేందుకు వేలాది మంది భక్తులు చేరుకుంటారు. ఈ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛినమైన సంఘటనలు జరగకుండా సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ అంబటి విజయకుమార్ శుక్రవారం సంబరం జరిగే నూకతాత గుడి ప్రాంగణాన్ని సముద్ర స్నానాలు ఆచరించే బోయపాటి తీరాన్ని పరిశీలించారు. కమిటీ నిర్వాహకులతో మాట్లాడారు ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేందుకు సహకరించాలని కోరారు. ఇదే కాకుండా శివరాత్రి సందర్భంగా ఆదివారం సముద్ర స్నానాలు ఆచరించే భక్తులు రాజయ్యపేట, బోయపాడు, డిఎల్ పురం, బంగారమ్మ పేట, పెద్ద తీనార్ల ప్రాంతాల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని లోతు ప్రాంతానికి వెళ్ళవద్దని సూచించారు.

# నమ్మకముంది...టిక్కెట్ నాకే వస్తుంది..!.

**కిమిడి నాగార్జున**

విజయనగరం, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలోని చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ టిక్కెట్ తనకే వస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున చెప్పారు. గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తొలి జాబితాలో తన పేరు లేకపోవడం వల్ల తనతో పాటు నియోజకవర్గంలో కూడా కొంత అలజడి చెలరేగిన మాట వాస్తవమన్నారు. అయితే తాను అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాననేది అసందర్భమని ఆయన స్పష్టం చేశారు. అప్పట్లో పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో ఈ విధంగా వచ్చిన వార్తల వలన తనకు మేలే జరిగిందని, నియోజకవర్గంలో తనపై సానుభూతి పెరిగిందని ఆయనన్నారు. తాను సిద్ధాంతపరమైన రాజకీయాలే చేస్తాను తప్పించి ఏదో ఒక ప్రయోజనం, ఫలితం ఆశించి పనిచేయన్నారు. తన పని తాను చేసుకుపోవడం, తనకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడమే తనకు తెలుసని, ఈ తరహాలోనే గత నాలుగేళ్ళ పది నెలల పాటు వ్యవహరించానని ఆయనన్నారు. ఇదే లక్ష్యంతో మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన, జెడ్పీ ఛైర్మన్ చిన్న శ్రీనుతో పోరాటం చేశానన్నారు. నాగార్జునకి టిక్కెట్ రాలేదా..అని ప్రజలు మనస్తాపానికి గురయ్యారంటే గత నాలుగేళ్ళకు పైగా తన పని విధానం నచ్చడం వల్లేనన్న అభిప్రాయాన్ని ఆయన ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పని చేసుకోవాల్సిందిగా అధిష్టానం తనకు చెప్పిందన్నారు. మలి దశ జాబితాను అధిష్టానం త్వరలోనే ప్రకటిస్తుందని చెబుతూ చీపురుపల్లి నియోజకవర్గ టిక్కెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో ఉన్నానని నాగార్జున పేర్కొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

శృంగవరపుకోట, మార్చి 8 ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం మండలంలో ఉన్న శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో కిక్కిరిసి పోయాయి. ఎస్.కోట, కొత్తూరు, వెంకటరమణపేట, గోపాలపల్లి, తాటిపూడి, రాజీపేట, శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అలాగే పలు శివాలయాలు వద్ద భక్తుల కోసం అన్నదాన సంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాజీపేట గాయత్రి మాత (శంభనగిరి) ఆలయంలో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కడ శివలింగానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. మొత్తం మీద మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తుల శివనామ స్మరణతో శివాలయాలు కిటకిటలాడాయి.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : వైస్ ఎంపిపి

శృంగవరపుకోట, మార్చి 8 ప్రభాతవార్త :



మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్.కోటలోని ఆదిలక్ష్మీ జ్యువలరీ షాప్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఇంకా ఆర్థికంగా ఎదగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్మమంలో భాగంగా ముందుగా సుధారాణి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జ్యువలరీ షాప్ యాజమాన్యం పలువురు మహిళలకు గిఫ్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్ సంతోష్‌కుమారి, ఎంపిటిసిలు మజ్జి దేవి, వాకాడ సింహాచలం, బొడ్డేటి ఆదిలక్ష్మి పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బహుళ పంటల విధానంతో భూసార పరిరక్షణకు దోహదపడుతుంది.

పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త



బహుల పంటల విదానంతో భూసార పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ సాంకేతిక అధికారి కె.ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలో శుక్రవారం పి.కోనవలస గ్రామంలో రైతులు వేసిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలను 365 రోజుల పాటు ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలని అలా చేసినప్పుడే భూమిలో జీవవైవిధ్యం పెరిగి భూసార పరిరక్షణ చేసుకోవచ్చునన్నారు. సరాయివలస, పనుకువలస గ్రామాలలో రైతులు కుమార్, సుందరమ్మ వేసిన ఏటీఎం పద్ధతి కూరగాయలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వేసవిలో సాగుభూమి ఏ పంట లేకుండా ఉన్నట్లయితే విపరీతమైన ఎండకు భూమిలో ఉన్న పోషకాలు నశించి సేంద్రీయ పదార్థం శాతం తగ్గి భూసారం క్షీణిస్తుందని కాబట్టి ఏదో ఒక పంటతో భూమిని సంవత్సరం పొడవునా కప్పి ఉంచాలని తెలిపారు. అంతేకాకుండా ఏక పంట విధానం కంటే బహుళ పంటలు పండించినట్లయితే భూమి లోపల, జీవావరణంలో జీవ వైవిధ్యం పెరుగుతుందని మిత్ర పురుగుల సంఖ్య అధికమవుతుందని భూమి లోపల ఉపయోగపడే సూక్ష్మజీవులు సంఖ్య కోటాను కోట్లుగా వృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులకు కూడా పలు పంటల విధానం వల్ల అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. రాబోయే ఖరీఫ్ కు నాటేటే విత్తన గుళికలు తయారు చేసుకుని ప్రస్తుతం ఉన్న పంట పూర్తి కాగానే డ్రై సోయింగ్ పద్ధతిలో భూమిలో తేమ లేక పోయినప్పటికీ విత్తనాలు చల్లుకునే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందని తెలియజేశారు. యశోదమ్మ, రైతులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

గజపతినగరం, మార్చి 8 ప్రభాతవార్త :



శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. గజపతినగరంలో శ్రీ రామలింగేశ్వర ఆలయం మరుపల్లిలోని ద్వాదశ జ్యోతిర్లింగాలతో కూడిన శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము మూడు గంటల నుంచే భక్తులు దర్శనం కోసం భారీగా క్యూ కట్టారు. ఆలయ నిర్వాహకులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో శివలింగ దర్శన, పూజలు చేసుకున్నారు. అలాగే గంగచోళ్లపెంట, కొత్త బగ్గాం, స్థానిక సంతతోట కాలనీలో గల శివాలయాలు కూడా భక్తులు తాకిడి ఎక్కువైంది. పలువురు ప్రజాప్రతినిధులు తెల్లవారుజాము దర్శనం చేసుకున్నారు. దీంతో పలు దేవాలయాలు శివనామస్మరణతో ఆలయాలు కికిటలాడాయి. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

సాలూరు, మార్చి 8 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ మెయిన్ రోడ్డులో ఉన్న కన్యకాపరమేశ్వరి శివాలయం శివరాత్రి పర్వదినాన భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు శివునికి అభిషేకాలు అలాగే దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలో ఉన్న మరో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ పంచముఖేశ్వర ఆలయం కూడా భక్తులతో రద్దీగా మారింది. పంచ ముఖేశ్వర శివలింగం దర్శించుకుని భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న దక్షప్రజాపతి దగ్గర మహిళలు పసుపు,కుంకుమతో పూజ చేసి దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారు.

# జాతరలో ఎస్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

నెల్లిమర్ల, మార్చి 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శుక్రవారం జరిగిన శివరాత్రి జాతరలో భాగంగా స్టేట్ బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావుతో పాటు స్టేట్ బ్యాంకు సిఎస్‌పి, సిఎఫ్‌ఎల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.అలాగే సుమారు 200 లీటర్ల మజ్జిగను యాత్రికులకు ఉచితంగా పంపిణీ చేశారు.

# రేగటి ఆగ్రహారంలో మేము సిద్దం మా బూత్ సిద్దం

గరివిడి, మార్చి 8 ప్రభాతవార్త



మండలంలో రేగటి ఆగ్రహారం గ్రామంలో వైకాపా నాయకులు శుక్రవారం మేము సిద్దం మా బూతు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. బూత్ కన్వీనర్, ఇతర వైకాపా ప్రతినిదులకు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మండల వైకాపా అద్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు, తాటిగూడ పిఎసిఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు తదితరులు సూచించారు. కార్యక్తులు సైనికుల్లా పని చేయాలని కోరారు. 40 రోజుల విశ్రమించిన యాదులుగా పని ఏసి పార్టీ అభ్యర్థులు గెలుపునకి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాదేశిక సభ్యుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యగిరిలో అపశృతి ; పూజరమ్మకు పాము కాటు ; తప్పిన ప్రాణపాయం

శృంగవరపుకోట, మార్చి 8 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర వ్రదినాన్ని పుణ్యగిరిలో శుక్రవారం అపశృతి చోటు చేసుకుంది. పూజారమ్మకు పాము కాటు వేసింది. అయితే ఆమె ప్రాణపాయం నుంచి గట్టెక్కడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. పుణ్యగిరి గ్రామానికి చెందిన గిరిజన కుటుంబీకులైన గేదెల సింహాద్రి భార్య రంగతల్లి గత కొన్నేళ్ళుగా పుణ్యగిరి ఆలయం సమీపంలో ఉన్న దారరంగమ్మ లోవలోని అమ్మవారి ఆలయంలో నిత్యం దీపాలు వెలిగించి పూజలు చేస్తూ ఉంటుంది. అయితే శుక్రవారం గంగతల్లి లోవలోకి వెళ్ళి అక్కడ ఉన్న అమ్మవారి విగ్రహం వద్ద దీపాలు వెలిగిస్తుండగా నీటిలో నుంచి వచ్చిన పాము హఠాత్తుగా ఆమెను కాటు వేసింది. అయితే శివరాత్రి సందర ్భగా పుణ్యగిరిలో సేవలు అందిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు స్పందించి వెంటనే గంగతల్లిని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి వైద్య సిబ్బంది సకాలంలో గంగతల్లికి వైద్య చికిత్సలు అందించడంతో ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడింది. దీంతో అందరూ ఊపిరిపీఉల్చకున్నారు. మొత్తం మీద అమ్మ కృపతో గంగతల్లి ప్రాణాపాయం నుంచి తప్పించుకుందని భక్తులు ఆమె కుటుంబీకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదైనా భక్తి ఉంటే దైవం కూడా ఎపుడూ మన వెంట ఉంటుంది.

# ఆదివారం పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

మక్కువ, మార్చి 8 ప్రభాతవార్త



మక్కువ మండల కేంద్రంలో గల సబ్‌స్టేషన్ 33/11 కె.వి సబ్‌స్టేషన్ మరమ్మతులు, కొత్తగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడానికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటలవరకు మక్కువ హెడ్ క్వార్టర్, వెంకట బైరిపురం, శంబర, దుగ్గేరు పీడర్లకు విద్యుత్ అంతరాయం కలుగునని పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.వి.కిశోర్ వెల్లడించారు. వేసవి కాలం కావడం వల్ల ముందుస్తు చర్యలుగా సమస్యలు తలెత్తకుండా సబ్‌స్టేషన్ మరమ్మతులు చేయాల్సి ఉందని ఆయన అన్నారు.

# పారమ్మ తల్లిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం

పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త :



మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలో ఈ ప్రాంత ఆరాధ్య దైవమైన పారమ్మకొండ వద్ద వెలసిన శ్రీ పారమ్మతల్లిని డిప్యూటీ సీఎం రాజన్నదొర దంపతులు దర్శించుకున్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురోగ్య కల్పించాలని అమ్మవారిని డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రార్థించారు. ఈ ఆలయం మండలంలోని పనుకువలస పంచాయతీలోగల చీపురువలస సమీంలో దశాబ్దాలు కాలం క్రితం కొండపై వెలసిన పారమ్మ తల్లికి అప్పటి నుంచి ఈ కొండకు పారమ్మ కొండ అని పేరు పెట్టి ప్రతి ఆట ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈ కొండ వద్ద జాతర నిర్వహిస్తారు. అమ్మవారిని దర్శించుకుననందుకు దేశంపార్టీ పొటిల్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి దర్శించుకున్నారు. ఈ ప్రాంత ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని ఆమె పూజించారు. ఈ జాతరకు ఉత్తరాంధ్రలో గల అనేక మంది భక్తులు పారమ్మ కొండకు మహాశివరాత్రి నాడు తెల్లవారుజాము నుంచి భక్తులు తోండోప తండోలుగా విచ్చేసి తల్లి ఆశీర్వాదం స్వీకరిస్తారు. ఆలయ ఆవరణలో పలు రకాలు అంగడలు ఏర్పాటు చేశారు. అలాగే మండలంలో పాచిఎంట కర్రివలస, విశ్వనాధపురం శివాలయాల్లో భక్తులు నియమనిష్టలతో తెల్లవారుజాము నుంచి శివనామస్మరణతో ఆలయాలు కిక్కిరిశాయి.

# మహాశివరాత్రి పూజలలో ఎమ్మెల్యే దంపతులు

కురుపాం, మార్చి 8 ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా కురుపాం మండలం గుమ్మ గ్రామంలో గల నీలకంఠేశ్వరస్వామి దేవాలయాన్ని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, జిల్లా వైఎస్సార్ పార్టీ అద్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్తురాజు సందర్శించి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అనంతరం గుమ్మగ్రామంలో జాతీయ మహిళా దినోత్సవం సందర ్భంఆ మహిళలతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మాజీ ఎంపిపిలు దమయంతి, ఇందిరా, వాణిజ్య విబాగం జిల్లా అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు పలువురు మహిళ ఎంపిటిసిలు సర్పంచ్‌లు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గజపతినగరం, మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని మరుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి, జనసేన కూటమి అబ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మహిళా నాయకురాళ్లకు, మహిళా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమంలో భాగంగా కొండపల్లి శ్రీనివాస్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కరపత్రంలో టిడిపి స్థాపించకముందు మహిళల పరిస్థితి కన్నా పార్టీ స్తాపించిన తర్వాత మహిళల్లో వచ్చిన మార్పు గురించి వివరించారు. టిడిపి వచ్చాక మహిళలు రాజకీయంగా ముందుకు రావడం జరిగిందని, ఆస్థిలో మహిళలకు సమాన వాటా వచ్చిందని, మహిళల కోసం విశ్వవిద్యాలయాలు ఏర్పాటయ్యాయని, మహిళలకు ప్రత్యేకంగా అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించిందని అన్నారు. నారా భువనేశ్వరి ప్రారంభించిన కలలకు రెక్కలు కార్యక్రమం గురించి కూడా శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో మరుపల్లి సర్పంచ్ లెంక రామలక్ష్మి, ఉప సర్పంచ్ గెద్ద అరుణ, గ్రామ పార్టీ అధ్యక్షురాలు రొంగలి సన్యాసమ్మ, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటికి పూర్తిస్థాయి చర్యలు లేవా

బొబ్బిలి, మార్చి 8 ప్రభాతవార్త :



బొబ్బిలి పురపాలక తాగునీరు వ్యవస్థ మారేదెన్నడో అంతుపట్టడంలేదు. గత ప్రభుత్వాలు, ప్రస్తుత వైఎస్ఆర్ ప్రభుత్వంలో కూడా వాటర్ వర్క్స్ కోసం ప్రతీ సంవత్సరం లక్షలలో ఖర్చు కనబడుతున్నా నీరు వచ్చేది రెండు రోజులకు ఒకసారే. సాక్షాత్తూ ఛైర్మన్ ఉన్న ప్రాంతంలో కూడా సంపులో నీరు తీసుకొని వాడుతున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈవ్యవస్థను సరిదిద్దే చర్యలు అసలు చేపడతారో లేక ఇదో తంతుతో పదవీకాలంలో ముగించుకుంటారా అని స్థానికులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బొబ్బిలి మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు,పాలక పక్ష సభ్యులు తాగునీటి సరఫరాలో అవినీతి జరుగుతోందని హోరెత్తిన్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు గుంబనంగా ఉండడం చూస్తే అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ప్రతి సంవత్సరం ఇన్‌ఫిల్టర్ క్లీనింగ్, క్లోరినేషన్,వాల్వ్‌లు మార్పుకు అదనపు సిబ్బంది జీతాలు ,పేనల్ బోర్డు మర్మత్తులు, రోజువారీ నీరు అందజేయడానికి వాటర్ టా ్యంకర్లుకు సంవత్సరానికి రూ లక్షలలో ఖర్చు చూపుతున్నా ఇక్కడే చేతివాటం కనబడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని మున్సిపాలిటీల్లో ప్రతిరోజు నీరు అందజేస్తున్నా బొబ్బిలి మున్సిపాలిటీలో రెండు రోజులకు నీరు అందించేందుకు కూడా పాలకులు, అధికారులు సతమతమవుతున్నారు. ఎమ్మెల్యే చోరవతో రూ. 98 కోట్లతో తాగునీటి కోసం నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పనులు కూడా చేట్టారు. అయితే బిల్లు సకాలంలో చెల్లించలేదని గుత్తేదారు అర్థాంతరంగా పనులు నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో తాగునీటి వ్యవస్థకు మోక్షమెప్పుడు కలుగుతుందోనని, తమ దాహార్తి తీరేదెన్నడోనని బొబ్బిలి పుర ప్రజలు కళ్ళల్లో వత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నారు. ఈవిషయంపై కమీషనర్ ఎస్.రామలక్ష్మి వివరణ ఇస్తూ పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తానని అన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

# రామతీర్థంలో ఘనంగా శివరాత్రి జాతర వేలాది మంది భక్తులు హాజరు

**భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం పరిసరాలు**

నెల్లిమర్ల,మార్చి 8 ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద శివరాత్రి జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలోని సీతారావ ంలక్ష్మణులను, ఆ ఆవరణలోనే ఉన్న క్షేత్ర పాలకుడు ఉమా సదా శివస్వామిలను శుక్రవారం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్‌లలో శుక్రవారం వేకువ జామునుంచే భక్తులు కిట కిటలాడారు. ప్రధానంగా దేవస్థానం పరిసరాల్లో భక్తులు శనివారం రాత్రి బస చేసి జాగరణ చేశారు.పూసపాటిరేగ, భోగాపురం, రణస్థలం మండలాలకు చెందిన మత్స్యకారులు ఒళ్లంతా నూనె పూసుకుని నృత్యం చేసే కోలాట ప్రదర్శనలు ఏర్పాటు చేసుకుని వీరంతా జాగరణ కాలక్షేపం చేశారు. ఈ జాతరకు వివిధ పల్లె గ్రామాలు, మత్స్యకార గ్రామాలకు చెందిన భకులు కుటుంబీకులు, పిల్లలతో పాటు రామతీర్థం చేరుకున్నారు. కోనేరు వద్ద ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగుకుండా ముందు జాగ్రత్త చర్యగా హెచ్చరిక బోర్డులు పెట్టారు. అలాగే కోనేరు లోతట్టు ప్రాంతాల వరకు భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.అందువల్ల కోనేరు ప్రాంతం కూడా భక్తులతో కిట కిట లాడింది.భక్తులు దర్శనంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు ఇటు విజయనగరం జిల్లాతో పాటు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు కూడా వచ్చారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌టిసి అధికారులు రెండు చోట్ల తాత్కాలిక బస్ స్టాండులను ఏర్పాటు చేశారు ఆలయానికి వెనుక భాగాన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన స్టాండుకు విజయనగరం, రాజాం ప్రాంతాలనుంచి, ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న ఆవరణలో ఏర్పాటు చేసిన బస్ స్టాండుకు శ్రీకాకుళం ప్రాంతం నుంచి భక్తుల రాకపోకలు చేశారు. దేవస్తానం వద్ద జాతర ఏర్పాట్లను ప్రత్యేక అధికారి డిప్యూటీ కమీషనర్ రామసురేష్ ఆలయ కార్యనిర్వహణాదికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటయింది. భోగాపురం సిఐ బివి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల ఎస్ఐ డి.రామగణేష్, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. బందోబస్తు ఏరా ్పట్లను విజయనగరం ఎస్‌పి దీపికా ఎం.పాటిల్, డిఎస్‌పి ఆర్.గోవిందరావు పరిశీలించారు. కింది స్థాయి అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. భక్తులకు దేవస్థానం అధికారులతో పాటు నెల్లిమర్ల జూట్ మిల్లు యాజమాన్యం ఉచితంగా మంచి నీటి సదుపాయం కల్పించింది. అలాగే విజయనగరం ,నెల్లిమర్ల ప్రాంతాలకు చెందిన కళాశాలల ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు, శ్రీ వారి సేవా బృందాల మహిళలు క్యూలైన్ లవద్ద ప్రసాద పంపిణీ కేంద్రాల వద్ద సేవా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులను తరలించే ఆటోలను సుమారు కిలో మీటర్ దూరంలో ఉన్న సీతారామునిపేట వద్ద పోలీసులు నిలువరించారు. ఫలితంగా ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు తెరపడింది. జాతరకు వచ్చిన భక్తులు సీతారాములను ఉమాసదా శివస్వామి ఆలయాల సందర్శన అనంతరం భక్తులపక్కనున్న గురుభక్త కొండ (బోడికొండ)పైకి ఎక్కడంతో కొండపై మరో జాతరలా కనిపించింది. బోడికొండపై ఉన్న స్థంభం వద్ద అఖండ జ్యోతిని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు శుక్రవారం సాయంత్రం వెలిగించారు.కాగా భక్తుల జాగరణ కాలక్షేపం కోసం సీతారామునిపేట జంక్షన్ వద్ద జనసేన నాయకురాలు లోకం నాగమాధవి తన స్వంత సొమ్ముతో రుద్రాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేశారు.







**సీతారాములను దర్శించుకున్న ప్రముఖులు :**

శివరాత్రిని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు సీతారాములను, ఉమాసదాశివ స్వామిని దర్శించుకున్నారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు.సీతారాములను దర్శించుకున్న వారిలో దేవాదాయ శాఖ రాష్ట్ర కమీషనర్ శ్రీరామ సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ కమీషనర్ డిఎల్‌వి రమేష్‌బాబు,ఎస్‌పి దీపికా ఎం.పాటిల్ ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు,పద్మావతి దంపతులతో పాటు డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ తదితరులు ఉన్నారు. అలాగే టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, తదితరులు ఉన్నారు. దేవస్థానంలో సీతారాములను దర్శించుకున్న అనంతరం అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు,పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు, శివాలయంలో అర్చకులు రేజేటి మల్లిఖార్జున శర్మ ప్రముఖులకు ఆశీర్వచనం చేశారు.

# వైసిపి వ్యవహారాల్లో ఎంఎల్ఎ,జెడ్‌పి ఛైర్మన్ జోక్యం చేసుకోవాలి

**పలువురు వైసిపి కౌన్సిలర్లు డిమాండ్**



నెల్లిమర్ల, మార్చి 8 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయతీలో తమ సమస్యలు పరిష్కరించేందుకు ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా వైసిపి అధ్యక్షుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జోక్యం చేసుకోకపోతే తాము తమ కౌన్సిలర్ పదవులుకు రాజీనామా చేస్తామని నగరపంచాయితీకి చెందిన పలువురు కౌన్సిలర్లు స్పష్టం చేశారు. స్థానిక మొయిద జంక్షన్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్‌తో పాటు 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్,3వ వార్డు కౌన్సిలర్ మొయిద శ్రీనివాసరావు,16వ వార్డు కౌన్సిలర్ పా ండ్రంకి సత్యవతి భర్త,పార్టీ నాయకుడు పాండ్రంకి సత్యనారాయణ, 2వ వార్డు కౌన్సిలర్ పైల భారతి కుమారుడు పార్టీ నాయకుడు పైల మురళీ, పార్టీ సీనియర్ నాయకుడు నక్కాన వెంకటరావు తదితరులు మాట్లాడారు. తాము కౌన్సిలర్లం అయినప్పటికి తమకు అధికారం గాని, గుర్తింపు గాని లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జెసిఎస్ కన్వీనర్ నియామకం విషయంలోనూ,తాజాగా వలంటీర్ పోస్టుల భర్తీ విషయంలోనూ తమ ప్రమేయం లేకుండా పార్టీ నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు. వలంటీర్ ల భర్తీకి సంబంధించి తమకు అధికారులు సైతం కనీస సమాచారం కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ ్యక్తం చేశారు.పార్టీ అధ్యక్షుడు సాంబశివరావు ఏకపక్షంగా వ్యవహరించడం, అధికారులు చేతులెత్తేసిన మూలంగా తాము కనీస గుర్తింపునకు కూడా నోచుకోలేదని, ఈ పరిస్థితుల్లో తాము కౌన్సిలర్లు గా కొనసాగడం అవసరమా అని వారు ప్రశ్నించారు. చిక్కాల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉన్న స్మశానాల అభివృద్ధి మానేసి కొత్త స్మశానాల కోసం ప్రయత్నాలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. తక్షణమే తమ సమస్యలపై ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కాళ్ల మహేష్, మీటకోటి పార్దసారధి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:10 AM Page 1



# ఎన్‌బికె 109 గ్లింప్స్ రిలీజ్

దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుల్లో నందమూరి బాలకృష్ణ ఒకరు. ఆయన సినిమాలు మాస్, స్టైలిష్, యాక్షన్ సన్నివేశాల కలబోతతో సంపూర్ణ వినోదాన్ని పంచేలా ఉంటాయి.. అద్భుతమైన మాస్ డైలాగ్ డెలివరీ , రాయల్ లుక్స్ కారణంగా ఆయన అభిమానులు ఆయన్ని నటసింహ అంటూ ప్రేమగా పిలుస్తారు. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకయ్య ఇపుడు బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు.. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగాచూపుతారు.. అభిమానులతోపాటు సాధారణ; ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది.. ఇపుడు బాలకృష్ణతో ఆయన కలిసి పనిచేస్తుండటం, సినీ ప్రియుల్లో , నందమూరి అభిమానుల్లో ఉత్సాహం నింపింది.. వీరి కాంబినేషన్‌లో కూల్ మాస్ యాక్షన్ ట్రాక్ బ్లాక్‌బస్టర్ రావటం ఖాయమనే అంచనాలు అందరిలో నెలకొన్నాయి..మార్చి 8న మహాశివరాత్రి పురస్కరించుకుని ఎన్‌బికె 109 '(వర్కింగ్ స్టిల్) నుంచి యూనిట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది... బాలకృష్ణ బాబీ కాంబినేషన్‌కారణంగా ఇప్పటికే ఏర్పడిన



భారీ అంచనాలను, ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది.. యాక్షన్ సీక్వెన్స్‌తో రూపొందిన గ్లింప్స్‌లో నందమూరి బాలకృష్ణ ను దర్శకుడు బాబీ నాచురల్ బోర్న్ కింగ్‌గా చూపించారు.. కూల్ గా, ప్రశాంతంగా కన్పిస్తూనే తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలయ్య అదరగొంట్టారు. ఈసినిమాలో నందమూరి బాలయ్య క్రూయలెస్ట్‌గా కూడ కన్పిస్తారని మేకర్స్ తెలిపారు.. తాజాగా విడుదలైన గ్లింప్స్ దానికి రుజువులా ఉంది.. బాలకృష్ణ తన టూల్ లుక్స్‌లో ఆయుధాలతోపాటు మద్యం బాటిల్‌ని తీసుకెళ్లటం కన్పించింది.. గూండాలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుంటే, బాలయ్య కూల్‌గా మద్యం తాగటం కన్పించింది.. ఈ గ్లింప్స్ అభిమానులను, సినీప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్‌మీడియాలో సంచలనాలు సృష్టిస్తోంది. ఈచిత్రంలో బాలీవుడ్ స్టార్ బాబీడియోల్ నటించబోతున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. దీంతో బాలకృష్ణ,బాబీ డియోల్ మధ్య అదిరిపోయే సన్నివేశాలను ప్రేక్షకులు ఆశించనున్నారు.థమన్ సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది. త్వరలో మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.

# 'శ్రీరంగనీతులు' చిత్రం విశేషాలు

సుహాస్, కార్తీక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారాగణంగా రూపొందుతున్న చినరతం 'శ్రీరంగ నీతులు'. ప్రవీణ్‌కుమార్ విఎస్‌ఎస్ దర్శకుడు.రాదావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించారు. ఏప్రిల్ 12న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, యువతంరం భావోద్వేగాలతో సినిమాలోని పాత్రలతో



తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథనాలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చేసినిమాలు చాలా అరుదుగా ఉంటాయన్నారు. మాసినిమా ఈ కోవలోకే వస్తుందన్నారు.. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందనవచ్చిందన్నారు. అజమ్ అరపాడ, హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన సంగీతం చిత్రానికి ప్రధాన ఆకర్షణ అని అన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు..

# కశ్మీర్‌లో రెండు పాటల కోసం 'ఉషాపరిణయం' టీం పయనం



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో కె.విజయభాస్కర్ ఒకరు.. మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టారు.. ఉషా పరిణయం రాబోతోంది.. ఈచిత్రానికి లవ్ ఈజ్ బ్యూటి ఫుల్ అనేది ఉప శీర్షికగా పెట్టారు. విజయ్ భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై కె.విజయ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో ఈచిత్రం రాబో తోంది.. ఇందులో విజయ భాస్కర్ తన యుడు శ్రీకమల్ హీరోగా నటిస్తున్నారు తాన్వీ అక్షింత అనే అచ్చతెలుగమ్మాయి హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. ఇటీవల ఈ చిత్రానికి సంబందించిన ఓ పాటను హీరో, హీరో యిన్లపై దుబాయ్‌లో చిత్రీకరించారు.. ప్రస్తుతం రెండు పాటల చిత్రీకరణ కోనం యూనిట్ కశ్మీర్‌కు పయనమైంది.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇప్పటి వకు జరిగిన చిత్రీకరణతోన టాకీ పార్ట్ పూర్తయిందని తెలిపారు.. ఇటీవల దుబాయ్‌లో ఓ పాటను చిత్రీకరించామని, ప్రస్తుతం మరో రెండు పాటల చిత్రీకరణ కోసం కశ్మీర్‌కు వెళ్తున్నామని తెలిపారు..యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం తప్పకుండా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు.



న్యూ ఫోటో లుక్: దిశా పటానీ

# 'అల్లరి' నరేష్‌చే 'తెప్ప సముద్రం' టీజర్ లాంచ్

శ్రీమణి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బిగ్‌బాస్ ఫేం అర్జున్ అంబటి, చైతన్యరావు హీరోలుగా కొరమీను ఫేమ్ కిశోర్ దాత్రక్ హీరోయిన్‌గా రవి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'.. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రానికి పిఆర్ మ్యూజిక్ అందించారు. శివరాత్రి పర్వదిన వేడుక సందర్భంగా తెప్ప సముద్రం టీజర్‌ను హీరో అల్లరి నరేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ, ఈచిత్రం టీజర్‌ను చూడగానే మంచి థ్రిల్‌ఫీల్ వచ్చిందన్నారు. కచ్చితంగా అందరికీ నచ్చుతుందని తెలపిఆరు.. ఈసినిమాను పెద్దహిట్ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.నిర్మాత నీరుకంటి మంజుల రాఘవేందర్ మాట్లాడుతూ, నేను ఎంతగానో అభిమానించే నటుడు అల్లరి నరేష్ అని, ఆయన చేతులమీదుగా టీజర్ రిలీజ్ చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు సంతోష్ రాపోలు మాట్లాడుతూ, మా సినిమా టీజర్ అల్లరి నరేష్ గారి చేతులమీదుగా రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏప్రిల్ 12న విడుదల అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో హీరో అర్జునప్ అంబటి తదితరులు మాట్లాడారు.

# 'ఓం భీమ్ బుష్' ఫస్ట్ సింగిల్

హీరో శ్రీవిష్ణు , ప్రియదర్శి , రాహుల్ రామకృష్ణ హుషారు ఫేమ్ శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఓం భీమ్ బుష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. తాజాగా ఓం భీమ్ బుష్ ఫస్ట్ సింగిల్‌ను విఉడదల చేశారు..దీంతో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను



ప్రారంభించారు. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఎనర్జిటిక్‌గా కన్పించారు. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్యామీనన్, రచ్చ రవి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# 'కన్నప్ప' ఫస్ట్‌లుక్ రిలీజ్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కన్నప్ప మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. కన్నప్పగా మంచు విష్ణు అందరినీ ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో కన్పించారు.. ఇన్ని రోజులుగా కన్నప్ప నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఒక ఎత్తయితే,.. ఈ ఫస్ట్‌లుక్ మరో ఎత్తు అన్నట్టుగా సినిమాపై హైప్ పెరిగింది.. కన్నప్ప ఓ దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఒక ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను తెరపైకి తీసుకొస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం, తరతరాలుగా అందరిలోనూ స్ఫూర్తిని నింపుతూ ఉంటుందనితెలిపారు.. విష్ణు మంచు



ఇంత గొప్ప పాత్రను అంతే గొప్పగా పోషిస్తున్నారని తెలిపారు.. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ కన్నప్ప కథను సంపూర్ణంగా చెప్పిస్తోంది.. ఈ పోస్టర్‌లో పాత్రలోని ధైర్యం, క్యారెక్టర్‌లోని డెప్త్, ఇంటెన్సిటీని చూపిస్తోంది.. ఈ ఫస్ట్‌లుక్ ప్రేక్షకులను ఆకట్టుకోవటమే కాకుండా ఎప్పటికీ చెదిరిపోని ముద్ర వేసేలా ఉంది.. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్పను తెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్‌లాల్, ప్రభాస్, శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# 'ఓదెల 2' లో శివశక్తిగా తమన్నా లుక్

సూపర్‌హిట్ ఓటిటి చిత్రం ఓదెల రైల్వేస్టేషన్ సీక్వెల్ అయిన ఓదెల 2 చిత్రం ఇటీవల కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైది.. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్నారు. సంపత్‌నంది క్రియేటర్‌గా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీం వర్క్స్ బ్యానర్లపై మధు



భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. మహాశివరాత్రి సందర్భంగా ఈచిత్రం నుంచి శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు.. నాగ సాధువులా వేషం ధరించి, ఒక దండము, మరో చేతిలో డమరుడు, సుదుటిపై పసుపుబొట్టు దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతంగా దర్శనమిచ్చారు. ఓదెల గ్రామం చుట్టూ కేంద్రీకృతమై సంస్కృతి, సంప్రదాయాలతోపాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయని మేకర్స్ తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎస్.సింహా నటిస్తున్నారు. ఈచిత్రం జాతీయ స్థాయిలో విడుదలకానుందని మేకర్స్ తెలిపారు.

# 'పాప' ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణదాస్, మోనిక చిన్నకొట్ల , ఐశ్వర్య , భాగ్యరాజ్ , విటివి గణేష్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'పాప'. గణేష్ కె.బాబు దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్. అంబేత్ కుమార్ సమర్పిస్తున్నారు. తమిళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన దా..దా.. మూవీ నీరజ సమర్పణలో పాన్ ఇండియా మూవీస్ , జెకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఎంఎస్‌రెడ్డి నిర్మాతగా తెలుగులో పాపగా రిలీజ్ చేయబోతున్నారు. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహిం



చారు.. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ సినిమా తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన దా..దా తెలుగులో పా..పాగా ప్రేక్షకుల మందుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ దా..దా సినిమాను తమిళంలో ప్రొడ్యూసర్ ఎంఎస్ రెడ్డి చూపించటం జరిగిందన్నారు. ఈచిత్రం అందరినీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో నిర్మాత ఎంఎస్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

## రమణయ్య కుటుంబానికి 50 లక్షల చెక్కు పంపిణీ

శ్రీకాకుళం, మార్చి 7 ప్రభాతవార్త ప్రతినిధి



విశాఖలో ఇటీవల హత్యకు గురైన తహశీల్దార్ రమణయ్య కుటుంబానికి మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ 50 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. పెదపాడులోని మంత్రి ధర్మాన ప్రసాదరావు క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో రమణయ్య భార్య అనూషకు ఈ చెక్కును అందచేశారు. విశాఖలో రమణయ్య హత్యోదంతం తెలిసిన తర్వాత ధర్మాన సోదరులు ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శిం చారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈమేరకు ధర్మాన సోదరులు స్వయంగా సీఎం జగన్‌తో మాట్లాడి రమణయ్య కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈమేరకు విడుదలైన యాభై లక్షల రూపాయల చెక్కును గురువారం రమణయ్య భార్య అనూషకు అందచేశారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సీఐ వేణుగోపాల్

కొత్తూరు మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని గూనభద్ర మైదానంలో కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ శుక్రవారం ప్రారంభించినట్లు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా టోర్నీకి హాజరైన టీమ్ సభ్యులతో కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని అన్నారు. అలాగే శరీర ధారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. టోర్నీలో పాల్గొన్న టీంలు ఆరోగ్యవంతమైన వాతావరణంలో క్రీడాస్ఫూర్తితో ఆడాలని సీఐ ఆర్.వేణుగోపాల్ క్రీడాకారులకు విలువైన సూచనలు అందించారు. టోర్నీలో గెలుపొందిన జట్లకు విన్నర్స్ రన్నర్స్‌గా ఎంపిక చేసి షీల్డ్‌లను బహుమతి ప్రధానం చేయనున్నట్లు కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తెలిపారు.

## సీతయ్య ఫౌండేషన్‌లో మహా శివరాత్రి మహోత్సవాలు

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త



మండలం మండపల్లి సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్ వానప్రస్తాశ్రమంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లోకకల్యాణార్థం ప్రతి ఏడాది నిర్వహించే మహా మృత్యుంజయ హోమం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మశ్రీ బంకుపల్లి సురేష్‌శర్మ, కొనుసుల కొత్తూరు బృందంచే 121 హోమ గుండములతో అగ్నిప్రతిష్టాపనతో మహా మృత్యుంజయ సంపుటిక రుద్రహోమం నిర్వహించబడింది. పరమ శివున్ని ప్రార్థిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు, హోమం జరుపుకున్నారు.

## తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లా సిద్దార్థ

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త



తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన మల్లా సిద్దార్థకు మరియు కార్యదర్శులుగా నియమితులైన పైల నారాయణరెడ్డి, బొడ్డ కిరణ్‌కుమార్, సనపల శివకృష్ణలకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సిద్దార్థ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్ఛాపురం నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే బెందాళం అశోక్, ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులకు, జోన్1 అధ్యక్షులు సతీష్‌కుమార్ అవాల, శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు సంతోష్‌కుమార్ పూనా, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్‌కు హృదయపూర్వక ధన్యవాలు తెలిపారు. మీరు నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పనిని తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తానని మనస్ఫూర్తిగా తెలుపుతున్నాను.

## మార్మోగిన శివనామ స్మరణ

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త



కంచిలి మండలంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణ మారుమోగింది. వేకువజాము మూడు గంటల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శివాలయం వద్ద బారులు తీరారు. ప్రస్తుత కాలంలో భక్తి చాలా పెరగడంతో దేవుళ్లను భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు. భక్తులు దేవాలయాలు కూడా సందర్శిస్తున్నారు. శివరాత్రి సందర్భంగా చాలా దేవాలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయం కమిటీ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## కరుణించిన వరుణుడు

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త



ఈ ఏడాది వర్షాకాలంలో కూడా సకాలంలో వర్షాలు కురవక పంటలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. వేసవికాలం ప్రారంభం అవ్వడమే కంచిలి మండలంలో నీటి ఎద్దడి పెరిగింది. నీరు కోసం ప్రజలు చాలా పాట్లు పడుతున్నారు. ఎట్టకేలకు శివరాత్రి రోజు శివుని అజ్ఞ వల్ల వర్షం ఓ మాదిరిగా కురిసింది. చాలా కాలం నుంచి వర్షాలు కురవకపోవడంతో శుక్రవారం కురిసిన వర్షానికి ప్రజలు తన్మయత్వం చెందారు. ఇప్పటికే కంచిలి మండలంలో నీళ్ల లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు కురిసిన వర్షానికి నూతులు, బోరుబావులు కొంత మేర నీరు చేరవచ్చని పలువురు పేర్కొంటున్నారు.

## ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్ షిప్ కోసం ఇండియన్ ఆయిల్, ఎఫ్ఐఎం భాగస్వామ్యం

గార, మార్చి 8 ప్రభాతవార్త

ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ (ఏఆర్ఆర్సీ) కోసం అధికారిక ఫ్యూయల్ భాగస్వామ్యానికి ఎఫ్ఐఎం (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మే), ఇండియన్ ఆయిల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం మూడేళ్లపాటు ఉంటుంది. ఏఆర్ఆర్సి ఈవెంట్‌లతో స్టార్మ్ అల్టిమేట్ రేసింగ్ ఫ్యూయల్ కేటగిరి 2 రేస్ ఇంధనాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఇండియన్ ఆయిల గుజరాత్ రిఫైనరీలో ఈ స్టార్మ్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇండియన్ ఆయిల్ విభిన్నమైన, ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తి శ్రేణిలో ఒక ముఖ్యాంశమన్నారు. ఇందులో ఏవీ గ్యాస్ 100 ఎల్ఎల్. రిఫరెన్స్ ఇంధనాలు కూడా ఉన్నాయన్నారు. స్వయం విశ్వాసం (ఆతమ నిర్బర్ భారత్), సాంకేతిక పురోగతికి భారతదేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ రంగంలో స్టార్మ్ రాక మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. ఈ రేసు ఇంధనం ఎఫ ఐఎం నుంచి ఆమోదం పొందిందన్నారు. కఠినమైన అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ప్రత్యేక ఇంధనాలను ఉత్పత్తి చేయడంలో ఇండియన్ ఆయిల్ నైపుణ్యం ఎనలేనిదన్నారు.

## కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో సిఎం చెప్పారంటే చేస్తారంతే

కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త



మండలానికి చెందిన ఒంద్రుజోల గ్రామ పంచాయతీ పరిధిలోని గులివిందలపేటలో కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పారంటే చేస్తారంతే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఐదేళ్ల పరిపాలనలో మీ కుటుంబానికి వైకాపా ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం పార్టీ రాజకీయం చూడకుండా ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన అబ్దిదారులకు పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వైకాపా నేతలు వలంటరీలతో కలిసి గడపగడపకు వెళ్లి సంక్షేమం పథకాలు నాయకులు ఆధ్వర్యంలో వివరించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టి ప్రజాస్వామ్య ఆలయంలో కూర్చోబెట్టాలని అలాగే పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యురాలిగా రెడ్డి శాంతమ్మకి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని లబ్దిదారులు, వైకాపా నేతలు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో కొత్తూరు మండలం పిఏసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, మండల వైఎస్సార్ కార్యదర్శి ఎస్.లింగం, బిట్టు 2, సర ్పంచ్ వై.ధర్మారావు, సచివాలయం కన్వీనర్ చింతాడ నారాయణరావు పేడాడ వెంకటరావు, పంచాయతీ సెక్రటరీ గవర ఢిల్లేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓలా ఎస్1 పోర్ట్‌పోలియోపై 25వేల వరకు తగ్గింపు

టెక్కలి, మార్చి 8 ప్రభాతవార్త

ఓలా ఎలక్ట్రికల్ తన ఎస్1 స్కూటర్ పోర్ట పోలియోపై మార్చి నెలలో రూ.25వేలు వరకు తగ్గింపును ప్రకటించింది. ఈ ప్రకటన భారతదేశం వాహనరంగ విద్యుద్దీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి ఈవీ స్వీకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించడం లక్ష్యంగా పెట్టుకుంది. అద్భుతమైన వెర్టికల్లి ఇంటిగ్రేటెడ్ అంతర్గత సాంకేతికత, తయారీ సామర్థ్యాలు, ఉత్పాదక ప్రోత్సాహకాలకు అర్హతతో పాటు కంపెనీ బలమైన వ్యయ నిర్మాణం కారణంగా ఓలా తమ వాహనాలను అత్యంత సరసమైన ధరలో అందించగలుగుతుంది. ఫేమ్ 2 (ఫాస్టర్ అడాప్షన్ మరియు ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ) పథకం 2024 మార్చి 31న ముగిసే అవకాశం ఉన్నందున ఈవీల ధరల్లో మార్పులు ఉండవచ్చు. కావున ఓలా ఎస్1ని కొనుగోలు చేయడానికి ఇదే ఉత్తమ సమయం.

## హరహర మహాదేవ శంభో శంకరా!

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

సంతబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త



శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హరహర మహాదేవ శంభోశంకరా అంటూ వేలాది మంది భక్తులు శివునికి పూజలు చేశారు. సంతబొమ్మాళి ఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో వేకువ జామున 2 గంటల నుంచి పూజలు ఆరంభం అయ్యాయి. అలాగే మూలపేట ముక్తేశ్వర ఆలయంలో తీర ప్రాంతం భక్తులు పూజలు చేశారు. నౌపడ, జగన్నాథపురం, దండుగోపాలపురం, బోరుభద్ర, కొల్లిపాడు, వెల్లేవలస గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. మండలం నలుమూలల ఉంచి వేలాది మంది భక్తులు రావివలస ఎండల మల్లిఖార్జునస్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ శివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## మహిళ చదువుతోనే సాధికారిత

### విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ కావాలి-జాతీయ మహిళా దినోత్సవంలో రవికుమార్

ఆముదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త



మహిళలు చదువుతోనే సాధికారిత సాధించవచ్చునని తద్వారానే విజ్ఞానవంతమైన ఆం ధ్రప్రదేశ్ నిర్మాణం జరుగుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియెట్ పాసైన బాలికలపై చదువులకు బ్యాంకుల ద్వారా లోను పొందాలంటే వారికి జనసేన-టీడీపీ ఉమ్మడి నిర్ణయం మేరకు ప్రభుత్వమే వారికి ష్యూరిటీ కల్పించి వడ్డీని కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి కలల కోర్కెల పథకాన్ని అమలు చేస్తామన్నారు. ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో పథకాలు రూపొందించడం హర్షనీయమని టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధి కణితి విజయలక్ష్మిభాయి అన్నారు. ప్రతిభాదారిత చదువుల కోసం ఉమ్మడి నిర్ణయం ద్వారా ప్రోత్సాహకం కల్పించడం మహిళలకు మేలు అయ్యిందన్నారు. చదివే సమర్థత ఉన్న చదివించలేని పేదరికంలో ఉన్న వారికి ఈ పథకం ఎంతో ఉపకరిస్తుందని మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కూన వెంకట రాజ్యలక్ష్మి అన్నారు. తలసరి ఆదాయం పెంపొందించుకునేందుకు మహిళలు చదువుకుని విజ్ఞానవంతులు కావాలని ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, సిమ్మ మాధవి, చింతాడ దమయంతిలు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం నుంచి ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరం రాస్తున్న బాలికలు, పాసైనవారు 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి వారి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


సంతబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆయుష్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ ఫణిమాధవి భక్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిది పిలక రవికుమార్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త సుగ్గు లతాదేవి, ఆసుపత్రి సిబ్బంది పద్మావతి, యోగా టీచర్ చంద్రశేఖర్, ఉషారాణి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సన్యాసమ్మ పేరంటాల వార్షికోత్సవం

నరసన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త





నరసన్నపేట మండలం ముసిడిగట్టులో వెలసియున్న సన్యాసమ్మ పేరంటాల 71వ వార్షికోత్సవాన్ని ఆధ్మాత్మిక కార్యక్ర మాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అరటి గెలలతో మొక్కుల కార్యక్రమాన్ని నిర్వహిం చడం ఇక్కడ ఆనవాయితీ. ప్రతి ఏట లాటేఈ ఏడాది వివిధ ప్రాంతాల భక్తులు ఈ ఆలయానికి విచ్చేసి అరటి గెలలతో మొక్కులను తల్లికి సమర్పించుకున్నారు. ఆలయ కమిటీ చక్కగా ఆలయాన్ని అలంకరించి వచ్చిన భక్తుల సౌకర్యార్థం పలు సేవలు నిర్వహించారు.

## బారులు తీరిన శివాలయాలు

బూర్జ, మార్చి 8 ప్రభాతవార్త




మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న ఆలయాలన్నీ శుక్రవారం కిటకిటలాడే భక్తులతో బారులు తీరాయి. కేకే రాజపురం ఉమాతరంబికేశ్వర స్వామి వారి ఆలయంలో సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు జ్యోతి స్వరూప దంపతులచే మహాలింగం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండిఉతులు అమ్ములు కేశవ శర్మ, ఆలయ పూజారి వారణాశి నందికేశ్వరరావు మంత్రోచ్చరణతో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు, వేలాది మంది భక్తులు వేకువజాము నుంచే ఆలయాల్లో బారులు తీరారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే బూర్జ, ఒప్పినవలస, ఓవిపేట తోటవాడ, పీలంపేట లాభం మదనాపురం, పాలవలస గ్రామాల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ఆధ్యాత్మికత నెలకొంది.

## జయకృష్ణకే టిక్కెట్ ఇవ్వాలంటూ దుర్గమ్మ తల్లికి పూజలు

### తరలి వచ్చిన టీడీపీ క్యాడర్

వీరఘట్టం, మార్చి 8 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గానికి టీడీపీ పార్టీ తరపున ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణకే పార్టీ టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా శుక్రవారం స్థానిక కోట దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమ్మక జయకృష్ణ పార్టీ కోసం అంకితభావంతో పని చేయడమే కాకుండా కార్యకర్తల్లో నేను మీకు అండగా ఉన్నానంటూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ చేదోడు, వాదోడుగా నిలిచిన నిమ్మక జయకృష్ణకే పాలకొండ నియోజకవర్గం టీడీపీ టిక్కెట్ కేటాయించాలని కోరుతూ వారంతా దుర్గమ్మ తల్లిని వేడుకున్నారు. పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉందని ఇటువంటి తరుణంలో ఊహాగానాలకు తావు లేకుండా, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయకుండా, ధైర్యాన్ని నింపే విధంగా జయకృష్ణకే టిక్కెట్ కేటాయించాలని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కోట దుర్గమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయభాస్కర్‌తో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, పొన్నాడ నాగేశ్వరరావు, పారిశర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, నివర్తి శశిభూషణరావు, చింత ఉమామహేశ్వరరావు, పప్పల మహేష్, తూముల రమేష్, లింగాల చంటి, యామక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## తప్పుడు నిర్ణయం తీసుకోవద్దు జయకృష్ణకే పాలకొండ అండ

### గెలిపించి బహుమతిగా ఇస్తామంటున్న పార్టీ క్యాడర్ అధిష్టానానికి విన్నవించిన టీడీపీ నాయకగణం



వీరఘట్టం, మార్చి 8 ప్రభాతవార్త

పాలకొండ వర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ అధిష్టానం తప్పుడు నిర్ణయం తీసుకోవద్దని, రాష్ట్రంలో పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గెలుపు గుర్రాల్లో ఒకటిగా ఉందని, అన్ని సర్వేలు కూడా స్పష్టం చేశాయని, నిమ్మక జయకృష్ణ వెంటే క్యాడర్, ప్రజలు మమేకమై ఉన్నారని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు గుర్తు చేశారు. శుక్రవారం స్థానిక జామి కాంప్లెక్స్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన టీడీపీ క్యాడర్‌తో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. తెలుగుదేశం, జనసేన పొత్తుల్లో భాగంగా పాలకొండ నియోజకవర్గం జనసేనకు కేటాయిస్తున్నట్లు వస్తున్న వదంతులపై తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా ఏకమై సమావేశాన్ని నిర్వహించి దీనిపై వారంతా ఖండించారు. ఈ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల మనోభావాలను, స్థితిగతులను అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలే తప్పా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని వారంతా విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలుగా తెలుగు దేశంపార్టీ అభివృద్ధి కోసం పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ అహర్నిశలు శ్రమించి పటిష్టమైన పార్టీ క్యాడర్‌ను తయారు చేశారని వారంతా గుర్తు చేశారు. జయకృష్ణకు ప్రజలంతా జేజేలు పలుకుతున్న తరుణంలో కొన్ని వేల మెజార్టీతో వైకాపా అభ్యర్థిపై విజయం సాధిస్తారన్న ధీమాతో ఉన్న తరుణంలో ఇటువంటి నిరాధారమైన పుకార వార్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై నీళ్లు జల్లినట్లుగా ఉందని వారంతా అభిప్రాయపడ్డారు. వీరఘట్టం, పాలకొండ, సీతంపేట, భామిని మండలాల్లో పటిష్టమైన క్యాడర్‌తో పాటు ఓటు బ్యాంకును కూడా పటిష్టం చేసుకున్న జయకృష్ణకు ఢీకొనడానికి వైకాపా పార్టీ క్యాడరే అష్టకష్టాలు పడుతుందని, ఇటువంటి శుభ సమయంలో చెడు వర్గా వినడం బాధాకరంగా ఉందని ఇదంతా కలగా భావిస్తున్నామని అన్నారు. ప్రజల మనిషిగా ప్రజలతో మమేకంగా ఉన్న నిమ్మక జయకృష్ణకే పాలకొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా ప్రకటించాలని కేడర్ అంతా ముక్తకంఠంతో విలేకరుల సమావేశంలో అధిష్టానాన్ని వేడుకున్నారు. ఈ నియోజకవర్గాన్ని అఖండ విజయంతో నారా చంద్రబాబునాయుడుకు బహుమతి ఇస్తామని ఇందులో ఎటువంటి సందేహం లేదని వారంతా నొక్కి వక్కాణించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వృద్ధులు, మహిళలు, యూత్, ఉద్యోగులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకే అండగా ఉన్నారని, అంతే కాకుండా జయకృష్ణకు పార్టీ టికెట్ కేటాయించిన అనంతరం వేలాది మంది వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని ఇటువంటి తరుణంలో ఇలాంటి అనాలోచిత వార్తపై రగడ కొనసాగుతుందని, దీనిపై అధిష్టానం ఫుల్‌స్టాఫ్ పెట్టి జయకృష్ణకు టికెట్ ఇచ్చి కార్యకర్తల మనోభావాలను గౌరవించే విధంగా ముందుకు వెళ్లాలని వారంతా తీర్మానించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో జయకృష్ణ 16వ స్థానంలో నిలిచారని వారంతా గుర్తు చేస్తూ, తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పూర్తిగా విజయవంతం చేశారని, అహర్నిశలు ప్రజలతోనే ఉండి ఇటు పార్టీని, అటు క్యాడర్‌ను ముందుకు తీసుకు వెళ్లారని వారన్నారు. పొత్తు ధర్మాన్ని తామంతా గౌరవిస్తామని,చ ఎక్కడైనా గెలుపు గుర్రానికే టికెట్ కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళా వెంకటరావులకు వారంతా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు బల్ల హరిబాబు, పొన్నాడ నాగేశ్వరరావు, నియోజకవర్గం మండల యూత్ అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, శశిభూషణరావు, చింత ఉమామహేశ్వరరావు, తూముల రమేష్, యమక అప్పలనాయుడు, లింగాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## లబ్బ జిటిడబ్ల్యుఏలో కొత్తూరు పోలీసుల ఉచిత మెగా వైద్యశిబిరం

### మెగా వైద్య శిబిరానికి హాజరుకానున్న జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక-సుమారు 1500మందికి ఉచిత ఆరోగ్య తనిఖీలు, మందులు, భోజనం ఏర్పాటు

కొత్తూరు మార్చి 8 ప్రభాతవార్త



కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ నెల 10 ఆదివారం కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లబ్బ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (జిటిడబ్ల్యుఎ)లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కొత్తూరు సీఐ, ఎస్సై ఆర్.వేణుగోపాల్, ఎం.ఎ.అహమ్మద్‌లు విలేకర్లకు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.రాధిక ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు సిఐ ఆర్.వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు సీఐ, ఎస్సైలు మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో నివశిస్తున్న ఆదివాసీలు పేదరికంతో పాటు అనేక అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆసుపత్రులకు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్న వైనం అందరికీ తెల్సిందే. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్యసేవలు, ఉచితంగా మందులు అందించడం, అలాగే ప్రజలు పోలీసుల మధ్య ఆరోగ్యవంతమైన వాతావరణం, స్నేహభావం కల్పించడమే శిబిర ముఖ్య ధ్యేయంగా పేర్కొన్నారు. నిష్ణాతులైన అనుభవజ్ఞులైన వైద్యాధికారులతో ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరానికి పెద్దఎత్తున ఆదివాసీ గ్రామాల ప్రజలు హాజరై ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకుని ఆరోగ్య సమస్యల నుంచి బయట పడాలని కోరుతూ ముఖ్యంగా గొట్టిపల్లి, లబ్బ, కారిగూడ, అడ్డంగి, ఇరుపాడుగూడ తదితర పంచాయతీలకుచెందిన గ్రామస్తులను కోరారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే రోగులకు ఉచిత వాహన సదుపాయం, ఉచిత మందుల పంపిణీ, అనుభవజ్ఞులైన వైద్యులచే ఆరోగ్య తనిఖీలు, బీపీ, షుగర్, ఇతర తనిఖీలు, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసి వైద్య సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వీటితో పాటు మెగా వైద్య శిబిరానికి వచ్చే రోగులకు క్యాంపు వద్దనే ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం

కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

ఇటీవల మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించడం స్వాగతించదగ్గ విషయమని టెక్కలి నియోజకవర్గంటీడీపీ నాయీబ్రాహ్మణులు సాధికార సమితి కన్వీనర్ పి.భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పోరేట్‌స్థాయిలో సెలూన్లు ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పునరుద్ధరణ, దేవాలయాల్లో పని చేస్తున్న వాయిద్యకారులు వృత్తిదారులకు ఉద్యోగభద్రత, దేవాలయాల్లో తలనీలాలు వేలంపాటలో నాయీబ్రాహ్మణులకు మాత్రమే అవకాశం అన్ని జిల్లా కేంద్రాల్లో బ్యూటిషియన్ కోర్సు లు, సంగీత కళాశాలలు, దేవాల యాల్లో సాంప్రదాయ మంగళ వాయిద్య కారుల నియామకం, పోలీసు బార్బర్స్, హాస్పిటల్ బార్బర్స్ కోసం ఇచ్చిన జీవో నెంబరు 26 అమలు తదితర కార్యక్రమాలు అమలుకు ప్రకటన చేయడం సంతోషకరమన్నారు. నాయీబ్రాహ్మణులు ఎల్లప్పుడు టీడీపీ వెంటే ఉంటున్నారని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు కృషి, అలాగే టెక్కలి శాసనసభ్యుడుగా అచ్చెన్నాయుడును, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడిగా రామ్మోహన్‌నాయుడు గెలుపుకు శక్తివంచన లేకుండా కష్టపడి పని చేస్తామని భాస్కరరావు పేర్కొన్నారు.




9-3pg10exM.qxd OK:9-3pg10exM.qxd 1/1/02 6:59 AM Page 1



# రెండోరోజు చెలరేగిన భారత్ బ్యాటర్లు



ధర్మశాల: ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 135/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ ఆట ముగిసే

## రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ సెంచరీలు

## 255 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

సమయానికి 8 వికెట్ల నష్టానికి 473 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 218 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ కంటే 255 పరుగులు ఆధిక్యంలో ఉంది. ఓవర్‌నైట్‌స్కోరు 52, 26తో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌లు ఇంగ్లండ్ బౌలర్లపై పట్టుసాధించారు. వికెట్‌కోసం ఎంతప్రయత్నించినా తొలి సెషన్‌లో అవకాశమే ఇవ్వలేదు. ఈక్రమంలోనే ఇద్దరూ సెంచరీలు పూర్తిచేసుకున్నారు. దీనితో జట్టుస్కోరును పరుగులుపెట్టించారు. అయితే సెంచరీలుపూర్తిచేసుకున్న తర్వాత రోహిత్‌శర్మ 103, శుభ్‌మన్‌గిల్‌లు 110 పరుగులు స్వల్ప వ్యవధిలో ఔట్ అయ్యారు. దీనితో భారత్ 279/3తో నిలిచింది.

సిరీస్‌లో అరంగేట్రంచేసిన సర్ఫరాజ్‌ఖాన్ ఇదే మ్యాచ్‌లో టెస్టు డెబ్యూ చేసిన దేవ్‌దత్ పడిక్కల్‌లు జాగ్రత్తగా ఆడారు. ఇంగ్లండ్‌బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ స్వేచ్ఛగా బ్యాటింగ్‌చేసారు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధసెంచరీలుపూర్తిచేసుకున్నారు. ఈ సిరీస్‌లో సర్ఫరాజ్‌కు ఇదే మూడో అర్ధసెంచరీకాగా పడిక్కల్ తన తొలి ఇన్నింగ్స్‌లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. సర్ఫరాజ్‌ఖాన్ 56, దేవ్‌దత్‌పడిక్కల్ 65 పరుగులుచేసి ఔట్ అయ్యారు. తర్వాత ధ్రువ్‌జురెల్ 15, రవీంద్రజడేజా 15, రవిచంద్రన్ అశ్విన్ పరుగులు లేకుండానే ఔట్ అయ్యారు. ఇంగ్లండ్ క్రమంగా వికెట్లు తీయడంతో భారత్ 428 పరుగులకే ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అప్పటికి ఇంకా సుమారు 18 ఓవర్ల ఆట మిగిలి ఉండటంతో భారత్ ఆలౌట్ అయ్యేలా కనిపించింది.

కానీ సిరీస్‌లో బ్యాట్‌లోకూడా రాణిస్తున్న కుల్‌దీప్ యాదవ్ 55 బంతుల్లో 27 పరుగులుచేసి సత్తాచూపాడు. బుమ్రా 55 బంతుల్లో 19 పరుగులు చేసి తొమ్మిదవ వికెట్‌కు 45పరుగులుజోడించాడు. దీనితో భారత్ రెండోరోజు ఆటను 473/8తో ముగించింది. భారత్‌ప్రస్తుతం 255 పరుగుల లీడ్‌లో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హార్ట్లీరెండు బెన్‌స్టోక్స్,జేమ్స్ ఆండర్సన్‌లు చెరొక వికెట్ తీసారు.



## క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్‌జోడీ

పారిస్: ఫ్రెంచ్ ఓపెనర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్స్‌లో ప్రపంచనంబర్‌వన్ భారత జోడీ 21-13, 21-12 తేడాతో మలేసియాకు చెందిన మ్యాన్‌వీ చోంగ్ కైవూటీలను ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. 32 నిమిషాల్లోనే ముగిసిన ఈపోరులో వరుసగా రెండు సెట్లు నెగ్గిన సాత్విక్ చిరాగ్‌లు క్వార్టర్స్ బెర్త్ ఖాయంచేసుకున్నారు. గత ఏడాదినుంచి నిలకడగా ప్రతి టోర్నీలోనూ అదరగొడుతున్న భారత డబుల్స్ పెయిర్, ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో థాయిలాండ్ ద్వయం జొమోక్ సుపక్, క్రెడెన్ కిట్టినుపొంగ్‌లను ఢీకొంటుంది. 2023చైనా ఓపెన్‌తోపాటు మలేసియా ఓపెన్ సూపర్ 1000లలో రన్నరప్‌గా నిలిచిన భారత ఆటగాళ్లు ఈ ఏడాది ప్రపంచనంబర్‌వన్ ర్యాంకును కూడా సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలా ఉంటే గాయం తర్వాత ఈ టోర్నీ ద్వారా బిఫ్‌డబ్ల్యులలో రీ ఎంట్రీ ఇచ్చిన తెలుగమ్మాయి పివి సింధు వరల్డ్‌నంబర్ పదవ ర్యాంకర్ జాంగ్‌ను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది.

## తొలిబంతికే కెప్టెన్‌ను ఔట్‌చేసిన ఇంగ్లండ్ కెప్టెన్

ధర్మశాల: క్రికెట్‌కెరీర్‌లో 251 రోజుల తర్వాత ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ బంతి అందుకున్నాడు. మోకాలి సర్జరీ తర్వాత మునపటి స్థాయిలో బౌలింగ్ వేయలేకపోతున్న స్టోక్స్ సుమారు 8 నెలలుగా బంతిని అందుకోలేదు. ఇంగ్లండ్ టెస్టుజట్టుకు కెప్టెన్‌గా ఉన్నా కేవలం బ్యాటర్‌గానే కొనసాగాడు. అయితే భారత్‌తో టెస్టు సిరీస్‌లో బ్యాట్‌తోనూ పెద్దగా రాణించలేని స్టోక్స్ ధర్మశాల టెస్టులోమాత్రం బౌలింగ్‌లో జోరుచూపించాడు. రెండోరోజు ఆటలో లంచ్ తర్వాత బౌలింగ్‌కు దిగిన బెన్‌స్టోక్స్ తొలి బంతికే వికెట్ తీసాడు. అప్పటికే సెంచరీపూర్తిచేసి జోరుమీదున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను 103 పరుగులవద్ద బౌల్డ్‌చేసాడు. దీనితో 171 పరుగుల భాగస్వామ్యానికి బెన్‌స్టోక్స్ బ్రేక్ వేసాడు. అనూహ్య పరిణామానికి రోహిత్‌శర్మ షాక్ అయ్యాడు. ఇంగ్లండ్ శిబిరంలో కూడా విస్తుపోయారు.

## గుజరాత్ బ్యాటర్ హార్లీన్ డియోల్ సీజన్‌కు దూరం!

ముంబయి: మహిళల ఐపిఎల్ 2024 సీజన్‌లో వరుసపరాజయాలతో పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో ఉన్న గుజరాత్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. మోకాలి గాయం కారణంగా ఆజట్టు బ్యాటర్ హార్లీన్ డియోల్ మిగిలిన డబ్ల్యుపిఎల్ సీజన్‌మొత్తానికి దూరం అయింది. హార్లీన్‌స్థానాన్ని మరో బ్యాటర్ భారతి పుల్మలితో భర్తీచేస్తున్నట్లు గుజరాత్ మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. గాయంతో బాధపడుతూనే తొలిమూడు మ్యాచ్‌లు ఆడిన హార్లీన్ వరుసగా 8, 22,18 స్కోర్లుచేసింది. టీమిండియా తరపున పది వన్డేలు, 24 టి20లు ఆడిన ఈ ఛండీఘడ్ అమ్మాయి రెండు ఫార్మాట్లలోను కలిపి మూడు అర్ధసెంచరీలసాయంతో 458 పరుగులు చేసింది. హార్లీన్‌స్థానంలో ఎంపికయిన భారతి టీమిండియా తరపున రెండు టి20లు ఆడి 23 పరుగులుచేసింది. దేశవాళీ టోర్నీల్లో విదర్భకు ఆడిన భారత మహిళల టి20లీగ్‌లో ట్రైల్‌బ్లేజర్స్‌కు ప్రాతినిధ్యం వహించింది. ప్రస్తుత సీజన్‌లో గుజరాత్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడినా ఒకే ఒక్క విజయం సాధించి ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా చేజార్చుకుంది. ముంబయి, ఆర్సీబీ, యూపీ, ఢిల్లీజ ట్ల చేతిలో ఓటమి చవిచూసింది.



## బిజెపిలోకి స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ!

న్యూఢిల్లీ: భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. కేంద్ర హోంమంత్రి బిజెపి కీలక నేత అమిత్‌షాను ఇటీవలే షమీ కలిసాడు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌నుంచి పోటీచేయాలని షమీని బిజెపి పెద్దలు కోరినట్లు తెలుస్తోంది. బెంగాల్‌లో ముస్లింలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఒకటైన బసీర్హాట్‌నుంచి షమీని బరిలోకి దించేయోచనలో బిజెపి ఉందని సమాచారం. అయితే షమీ తన నిర్ణయం ఇంకా ప్రకటించలేదు. షమీని బరిలోకి దించితే మైనార్టీలు ఎక్కువ ఉండే నియోజకవర్గాల్లో బిజెపికి మేలు జరుగుతుందన్న భావన హైకమాండ్‌లో ఉంది. ఇటీవలే సర్జరీ చేయించుకున్న 33 ఏళ్ల షమీ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు.

2023 ప్రపంచకప్‌లో షమీ అద్భుతప్రదర్శనతో సత్తాచాటాడు. ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసిన షమీ భారత విజయాల్లో కీలకపాత్ర పోషించాడబు. ఆసీస్‌తోజరిగిన ఫైనల్‌లో టీమిండియా ఓడిన తర్వాతప్రధానిమోడీ డ్రెస్సింగ్ రూమ్‌లో క్రికెటర్లనుకలిసి ఓదార్చారు. ఈ క్రమంలోనే షమీని హత్తుకున్న మోడీ ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేశావంటూ ప్రశంసలు కురిపించారు. షమీ ఇటీవలే రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డును అందుకున్నాడు. వ్యక్తిగత జీవితంలో అనేక ఒడుదొడుకులు ఎదుర్కొన్న షమీ క్రికెట్‌లో మాత్రం చెరలేగుతున్నాడు. షమీ తన భార్య హసీన్‌జహాన్‌కు విడాకులిచ్చాడు. షమీపై మాజీ భార్య కేసునమోదుచేయడంతోపాటు బెంగాల్ సీఎం మమతా బెనర్జీని కూడా కలిసి తనకు అండగా ఉండాలనికోరింది. ఎంత బురదజల్లినా షమీ ఎంతమాత్రం సంయమనంతో కొనసాగాడు. ఇక బెంగాల్‌లోని 42 స్థానాల్లో 13 స్థానాలకు ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. బహరంపూర్, జాంగిపూర్; ముర్షిదాబాద్; రాణిగంజ్, మాల్దాసౌత్, మాల్దా నార్త్, బసీర్హట్, జయదేవ్‌పూర్, బీర్‌భుం,కృష్ణానగర్, డైమండ్ హార్బర్, జైనగర్, మధురాపూర్ నియోజకవర్గాల్లో ముస్లింల ఓట్లు 32నుంచి 64శాతంవరకూ ఉన్నాయి.

## కృత్రిమమేధ ఇన్‌ఫ్రాకు రూ.10,372కోట్లు

### రానున్న కాలంలో గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్

ముంబయి, మార్చి 8: కృత్రిమ మేధమౌలికవనరుల రంగంలో భారత్ 10,372 కోట్లను పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. వచ్చే ఐదేళ్ల కాలానికిగాను శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంలో కృత్రిమ మేథ మౌలిక వనరులను పెంచాలనినిర్ణయించింది. ఈనిధులు కంప్యూటింగ్ ఇన్‌ఫ్రా, ఈరంగంలోని స్టార్టప్‌లకు ఆర్థికవనరులు సమకూర్చేందుకు వినియోగిస్తారు. ఇండియా ఎఐ ఇండిపెండెంట్ బిజినెస్ డివిజన్ ద్వారా ఈ మిషన్ అమలవుతుంది. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో ఐబిడి అనేది ఒక విభాగం. స్టార్టప్‌లు, విద్యార్థులు, విద్యాసంస్థల్లో కృత్రిమ మేథ మౌలిక వనరులను మరింతగాపెంచేందుకు వీలుగా ఎన్డీయే ప్రభుత్వం ఎఐ టెక్నాలజీకి ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. పదివేలకుపైగా జిపియులు అంటే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు సూపర్ కంప్యూటింగ్ సామర్థ్యం కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వివరించింది. జిపియు ఆధారిత సెర్వర్లను పెంచడంతోపాటు డేటా ప్రాసెసింగ్ అత్యంత వేగంగా కొనసాగించే సామర్థ్యం ఉంటుందని అన్నారు. సిపియుతో ఉన్న సర్వర్లకంటే జిపియు సర్వర్ల వేగం ఎక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా పరిశోధకులు, పారిశ్రామికరంగానికి కూడా ఎఐ సూపర్ కంప్యూటింగ్‌మౌలిక వనరులను అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్రం నిర్ణఇంచింది. ఇండియా ఎఐ మిషన్‌కింద ఈ భారీ పెట్టుబడుల ప్రణాళికను కేంద్రం ప్రకతించింది. ఇండియా ఎఐఇన్నొవేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఐఎఐసిగా పిలిచే ఈ కేంద్రం బోధనాసంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ మిషన్ కిందనే నేషనల్ డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్‌ను ఏర్పాటుచేస్తారు. వివిధ ప్రభుత్వశాఖలను సమన్వయం చేస్తూ డేటా క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు ఈ ఆఫీసుపనిచేస్తుంది.



మూడంచెల వ్యవస్థగా కంప్యూటర్ ఇన్‌ఫ్రాను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు మొత్తం 24,500 జిపియులను కూడా ఏర్పాటుచేసేవిధంగా మిషన్ పనిచేస్తుంది. భారత్‌లోని కృత్రిమమేధ మార్కెట్ 2027 నాటికి 17 బిలియన్ డాలర్లకు పెరుగుతుంది. స్థానిక ఐటి రంగ సంఘం నాస్కామ్ అంచనాలు మరింతగాపెరుగుతాయని చెపుతోంది. గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్ అవతరించనున్నదని అంచనావేసింది. అలాగే అమెరికా సర్వేసంస్థ గార్టనర్ 297 బిలియన్ డాలర్లకు ఎఐ సాఫ్ట్‌వేర్ రంగం పెరుగుతుందని అంచనా వేసింది. 500టాప్ వెబ్‌సైట్లు, అత్యంత ఉన్నతస్థాయిలో పనిచేసే సూపర్ కంప్యూటర్లు అమెరికా, యూరోప్, జపాన్,చైనా, దక్షిణకొరియా, సౌదీ అరేబియాల్లో మాత్రమే ఉంది. అందువల్లనే వీటికొనుగోలు శక్తికూడా అధికమే. టాప్ 500 జాబితాప్రకారంచూస్తే చైనాలో 162 సూపర్‌కంప్యూటర్లున్నాయి. ఆతర్వాత అమెరికా 127 సూపర్ కంప్యూటర్లుంటే భారత్‌లో కేవలం మూడు మాత్రమే ఉన్నాయి.

## జెజి కెమికల్స్ ఐపిఒకు స్పందన భేష్..

ముంబై, మార్చి 8: జింక్ ఆక్సైడ్ తయారీదారు జెజి కెమికల్స్ పబ్లిక్ ఇష్యూకు బలమైన డిమాండ్ కనిపించింది. పెట్టుబడిదారులు 22.69 కోట్ల ఈక్విటీ షేర్లను 81.68 లక్షల షేర్ల ఐపిఒ పరిమాణంతో బిడ్ వేశారు. దీని ఫలితంగా బిడ్డింగ్ చివరి రోజు 27.78 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కేటాయించిన కోటా కంటే 46.32 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూకి మద్దతు ఇవ్వడంతో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులు 32.09 రెట్లు తమ కోసం కేటాయించిన భాగాన్ని ఎంచుకున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగానికి 17.43 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జెజి కెమికల్స్ ఐపిఒ మార్చి 5న సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఒక్కో షేరు ధర బాండ్ ధర రూ.210-221గా నిర్ణయించారు. రూ.165 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయడం, ఆఫర్-ఫర-సేల్‌తో కూడిన దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా ఎగువ ధర వద్ద రూ.251.19 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. తాజా ఇష్యూ రాబడిలో రూ.91 కోట్లు దాని మెటీరియల్ అనుబంధ సంస్థ బిడిజె ఆక్సైడ్‌లో పెట్టుబడి పెట్టనుంది. కంపెనీ దీర్ఘకాలిక వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం రూ.30 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలినది సాధారణ కార్పొరేట్‌ప్రయోజనాల కోసం వినియోగించను న్నారు. టైర్ అండ్ ఇతర రబ్బరు ఉత్పత్తులు, సిరామిక్స్, పెయింట్స్ అండ్ కోటింగ్‌లు, ఫార్మాస్యూటికల్స్ అండ్ కాస్మెటిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ బ్యాటరీలు, ఆగ్రో-కెమికల్ అండ్ ఎరువులు, స్పెషాలిటీ కెమికల్స్, లూబ్రికెంట్స్‌వంటి అనేక పరిశ్రమలకు జెజి కెమికల్స్ జింక్ ఆక్సైజ్ సరఫరాచేస్తోంది. మార్చి 11నాటికి ఐపిఒ షేర్ల కేటాయింపు మార్చి 12 నాటికి విజయవంతమైన పెట్టుబడిదారుల డీమ్యాట్ ఖాతాల్లో షేర్లు క్రెడిట్ కానున్నాయి. జెజికెమికల్స్ ఐపిఒషేర్లు గ్రే మార్కెట్‌లో దాదాపు 10-15శాతం ప్రీమియంతో అందుబాటులోఉన్నాయని, లిస్టింగ్ వరకు ఐపిఒషేర్లలో ట్రేడింగ్ చేయడానికి అనధికారిక మార్కెట్ అని మార్కెట్ పరిశీలకులు తెలిపారు.




## విద్యుత్ రంగానికి రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు: ఇంధన శాఖ మంత్రి

ముంబై, మార్చి 8: భారత విద్యుత్ రంగం రాబోయే సంవత్సరాల్లో భారీ పెట్టుబడులను చూడనుందని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖమంత్రి ఆర్‌కె సింగ్ తెలిపారు. ఈ రంగంలో పెరుగుతున్న సామర్థ్యం కారణంగా ప్రభుత్వం వచ్చే 5 నుంచి 7 సంవత్సరాల్లో రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. ఇప్పటికే గడచిన తొమ్మిదేళ్లలో విద్యుత్ రంగం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం దాదాపు 85 గిగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని, మరో 14-15 గిగావాట్ల క్లియరెన్స్ దశలో, 14 గిగావాట్ల హైడ్రో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖ మేగజైన్ మెషినిస్ట్ నిర్వహించిన ఫెస్టివల్ ఆఫ్ మాన్యుఫక్చరింగ్-2024 నిర్మాణంలో ఉన్నాయని మంత్రి గత 10యేళ్లలో ప్రభుత్వం 190 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం పెంచి 436 గిగావాట్లకి పెంచింది. దీని కోసం చాలా థర్మల్, పునుత్పాదక పరికరాలు అవసరమయ్యాయి. భవిష్యత్తులో విద్యుత్ రంగం అన్నివిభాగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉందని ఆయన వెల్లడించారు. దీని కోసం స్థానికంగా తయారయ్యేఉత్పత్తులు, పరికరాలకు ఉన్నడిమాండ్‌ను తీర్చే చర్యలుకావాలని చెప్పారు.



## ఫండ్స్‌లోకి భారీగా పెరుగుతోన్న పెట్టుబడులు..

# వాణిజ్యం

న్యూఢిల్లీ, మార్చి 8: అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం ఈక్విటీ కేటగిరీలో ఇన్‌ఫ్లోలు గణనీయంగా పెరిగాయి. ఎఎంఎఫ్ఐ డేటా వెల్లడించిన ప్రకారం ఫిబ్రవరిలో రూ.26,866 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. స్మాల్-క్యాప్ ఫండ్‌లు రూ.2,922.4 కోట్ల నికర ఇన్‌ఫ్లోతో ముందంజలో ఉన్నాయి. తర్వాత రూ.1,808.2 కోట్లతో మిడ్-క్యాప్ ఫండ్‌లు ఉన్నాయి. రూ.921.14 కోట్ల నికర ఇన్‌ఫ్లోలతో లార్జ్‌క్యాప్ ఫండ్‌లు వెనుకబడి ఉన్నాయి. మార్చి 2021 నుంచి వరుసగా 36వ నెలలో ఈక్విటీ ఫండ్‌లలోకి ఇన్‌ఫ్లోలను భారీగా ఉన్నాయి. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ద్వారా పెట్టుబడులు జనవరిలో రూ.18,838 కోట్ల నుంచి రూ.19,186 కోట్ల కొత్త ఆల్-టైమ్ గరిష్టస్థాయికి చేరుకోవడం విశేషం. ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు జనవరిలో రూ.52.74 లక్షల కోట్లతో పోలిస్తే రూ.54.54 లక్షల కోట్లకు పెరిగాయి. 3.42 శాతం పెరిగాయి. నెలలో సుమారుగా 20 ఓపెన్-ఎండ్ కొత్త ఫండ్ ఆఫర్‌లు ప్రారంభించారు. మొత్తం రూ.11,469 కోట్లు సేకరించారు. అదనంగా రెండు క్లోజ్-ఎండ్ ఎన్‌ఎఫ్‌ఒలు ఫిబ్రవరిలో వచ్చాయి. వీటి ద్వారా రూ.251 కోట్ల నిధులను సేకరించారు. సిక్టోరల్/థీమాటిక్ ఫండ్‌లు ట్రాక్షన్‌ను కొనసాగుతోంది. నిర్వహణలో ఉన్న ఆస్తులలో 134శాతం పెరుగుదల నమోదు అయింది. మరోవైపు ఓవర్‌నైట్ ఫండ్‌లు అత్యధికంగా రూ.17,375.61 కోట్ల అవుట్‌ఫ్లోను చవిచూశాయి. జనవరిలో 995.07 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లో రివర్స్




అయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఫిబ్రవరిలో ఇన్‌ఫ్లోను చూసింది. నెలలో మొత్తం 808.82 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లోస్ వచ్చాయి.

## బులియన్ మార్కెట్ కళకళ

ముంబై, మార్చి 8: గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతోన్నాయి. డాలర్ బలహీన పడడంతో పుత్తడి ధర పెరుగుతున్నట్లు చెబుతున్నారు. తాజాగా బంగారం ధర రూ.430 పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,570కి చేరింది. వెండి కిలో రూ.10 పెరిగి రూ.75,100కి చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,560గా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.400 పెరిగి రూ.60,100గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.65,570గా ఉండగా, బెంగళూరులో బంగారం ధర రూ.65,570గా ఉండగా, చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.66,450గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.66,550గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.74,900గా ఉండగా, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలలో కిలో వెండి ధర రూ.78,400 లుగా ఉండగా, బెంగళూరులో మాత్రం రూ.74,600 లుగా ఉంది. ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ యొక్క వ్యాఖ్యలు జూన్‌లో మొదటి యుఎస్ రేటు తగ్గింపుపై పెట్టుబడిదారుల ఆశలను బలపరిచినందున శుక్రవారం యుఎస్ బంగారం ధరలు ఐదు నెలల్లో వారి అతిపెద్ద వారపు జంప్‌కు దారితీశాయి. డాలర్ ఇండెక్స్ ఐదు వారాల కనిష్టస్థాయికి చేరడంతో పాటు అమెరికాల్లో వడ్డీరేట్లు తగ్గించే అంచనాల నేపథ్యంతో బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. కాగా బంగారం నాణ్యతను బట్టి ధర ఉంటుంది.



## ఫిన్‌టెక్, ఎన్‌బిఎఫ్‌సిపై కఠినంగా వ్యవహరిస్తున్న ఆర్‌బిఐ

ముంబై, మార్చి 8: ఎన్‌బిఎఫ్‌సి, ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ కఠినంగా వ్యవహరిస్తుంది. నిబంధనలను పాటించని కంపెనీలపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పేటిఎంపై ఆర్‌బిఐ చర్యలు తీసుకుంది. ఆ తర్వాత ఐఐఎఫ్‌ఎల్ పై కూడా చర్యలు తీసుకుంది. తాజాగా జెఎం ఫైనాన్షియల్‌పై చర్యలు తీసుకుంది. రెగ్యులేటర్లు జెఎం ఫైనాన్షియల్‌ను అగ్రగామి రుణ విక్రయాల నుంచి నిరోధించారు. అంతకుముందు షేర్లు, బాండ్‌లకు వ్యతిరేకంగా గ్రూప్ రుణాలు ఇవ్వడాన్ని నిషేధించారు. ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం అనుబంధ సంస్థను తాజా డిపాజిటర్లను అంగీకరించకుండా బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిషేధించిన తర్వాత ఈ చర్యలు తీసుకుంది. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌లను మంజూరు చేయడం లేదా పంపిణీ చేయడం నిలిపివేయాలని స్పష్టం చేసింది. దీంతో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్‌లో ఒత్తిడి కనిపించింది. జెఎం ఫైనాన్షియల్ షేర్లు క్షీణిస్తున్నాయి. ఎక్స్ఛేంజ్ విధించిన పరిమితి నాలుగు సంవత్సరాలలో అతిపెద్ద ఇంట్రాడే స్లయిడ్ అని చెబుతున్నారు. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని షేర్లు గత రెండు సెషన్‌లలో ప్రతి ఒక్కదానిలో 20శాతం పరిమితాతో పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నాయి. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఫిన్‌టెక్ రంగానికి సంబంధించి సెంట్రల్ బ్యాంకు వైఖరిని పునరుద్ఘాటించారు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవలి చర్య ఫిన్‌టెక్ కంపెనీలకు వ్యతిరేకంగా విస్తృత వైఖరికి బదులుగా స్థిరంగా పాటించకపోవడం వల్లనే జరిగిందని తేల్చి చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.